# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**గురువారం, మార్చి 21, 2013**

**13 వ శా. స. XII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 6**

**శక సంవత్సరం – 1934, ఫాల్గుణం –30**

## THURSDAY, THE 21st MARCH, 2013

**13 L.A. XII SESSION, VOL— I No. - 6**

**30 - Phalgun, 1934 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశం : ఆరవ రోజు)**

**గురువారం, మార్చి 21, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

# విషయ సూచిక

**1. సభా కార్యక్రమం**
**వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి**

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

3. ప్రకటన
వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక ముద్రణలో జరిగిన పొరపాట్లపై విచారణకు ఆదేశించుట గురించి

4. సభా కార్యక్రమం

5. జీరో అవర్

6. సభా కార్యక్రమము
గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

-----

ఉ.9.00

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**గురువారం, మార్చి 21, 2013**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

*****

(వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలి, పరిశ్రమలలో విద్యుత్ కోతను ఎత్తి వేయాలి, కరెంటు లేక మంచినీరు రావడం లేదు, విద్యుత్ కోతలపై ఉపాధి కోల్పోతున్న పరిశ్రమలు, గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడిని నివారించండి అనే ప్లకార్డులను టిడిపి సభ్యులు సభలో ప్రదర్శిస్తూ తమ తమ సీట్లలో నిలబడి నిరసన వ్యక్తం చేయసాగారు.)

MR.SPEAKER: I request the Members to please cooperate with the Chair. Now, I will take-up the Adjournment Motions given notice of by various Floor Leaders. I am in receipt of certain Adjournment Motions from the Floor Leaders of various Political Parties. I will read out the contents of each Adjournment Motion which are as follows:

1. Adjournment Motion given notice of by Sri M. Narsimhulu garu and others regarding the need to discuss power cut and its impact on industries and drinking water is disallowed.

2. Adjournment Motion given notice of by Smt. Y.S. Vijayamma garu and others regarding the need to discuss steep hike in prices of essential commodities is disallowed.

3. Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to accord permission for "Sadak Bandh" on 21$^{st}$ March organized in support of formation of separate Telangana State is disallowed.

4. Adjournment Motion given notice of by Sri E. Laxmi Narayana garu regarding the need to adopt a resolution for formation of separate Telangana state is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to discuss on the revival of Welfare Board for Hamali Workers is disallowed.

Further, I would like to remind the Members that the subject matters mentioned in the said Adjournment Motions have already been listed under the Rule 344. Now I will take-up the Question Hour. Please cooperate with the Chair.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): త్రాగునీటి సమస్యలపై, విద్యుత్ కోతలపై చర్చ చేద్దాము.

మిస్టర్ స్పీకర్: అదే చెబుతున్నాను. పెరిగిన ధరలపై ఈ రోజు లిస్ట్అవుట్ చేశాము. విద్యుత్ సమస్యలపై కూడా ఆల్‌రెడీ లిస్టవుట్ చేశాము. I have already communicated to your members. దీని తరువాత వస్తుంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు ( శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, బిఎసిలో మీరు నిర్ణయించిన మేరకు అన్ని పార్టీలకు సంబంధించిన వారు వివిధ రకాలైన సబ్జక్టులను ఎంపిక చేసుకున్నారు. గతంలో ఒకసారి బిఎసిలో మనందరం నిర్ణయం చేయడం, నిత్యావసర వస్తువులపైన చర్చ తీసుకువద్దామని అందరూ అంటే ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి రూల్-344 క్రింద చర్చకు సిద్ధముగా ఉంది. వైసిపి మిత్రులు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది ఎజెండాలో ఉన్న అంశంపై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. వారిని కూడా కోరుతున్నాను. దయచేసి అందరూ సహకరించండి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

వారు లేవనెత్తిన అంశాన్ని 344 క్రింద మీరు అనుమతి ఇచ్చారు. We are ready to discuss the issues which are accepted by the Hon'ble Speaker and listed out in the agenda of the august House. ఈ రోజు అయినా క్వశ్చన్ అవర్ తీసుకోండి. వారు లేవనెత్తిన అంశాలన్నీ చాలా వరకు దీనిలో ఉన్నాయి, చర్చించవచ్చు. దానిలో వారికి సమాధానాలు వస్తాయి. క్వశ్చన్ అవర్ చర్చిద్దాము. దాని తరువాత గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై చర్చిద్దాము. దాని తరువాత ఎస్సెన్షియల్ కమోడిటీస్‌పైన చర్చకు అనుమతించడం జరుగుతుంది. మీరు నిర్ణయించిన మేరకు సభా కార్యక్రమం చేయడం జరుగుతుంది. వారందరినీ కోపరేట్ చేయమనండి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి, నేను చెబుతాను. పెరిగిన ధరలపై, నిత్యావసర సరుకులపై ఆల్‌రెడీ చర్చ పెట్టుకున్నాము. నిన్న మనం లిస్ట్ చేశాము. దయచేసి మీరు కూర్చోండి. I request all the Floor Leaders including the Members to kindly cooperate with the Chair. I will take-up the Question Hour. As suggested by the Floor Leaders in the meeting of the Business Advisory Committee, some of the public important issues have been identified. అందులో భాగంగా లిస్ట్ అవుట్ చేసిన అంశాలలో విద్యుత్ సమస్యపైన చర్చ కూడా అనుమతించడం జరిగింది.

శ్రీ దూళిపాళ్ల నరేంద్రకుమార్ః ఎక్కడ సర్?

MR.SPEAKER: I have already communicated to your members.

శ్రీ డి. నరేంద్రకుమార్ః మొదట విద్యుత్ పైన అడిగాము.

MR.SPEAKER: I have already listed out the agenda as per your suggestions. విద్యుత్ సమస్యలపైన మనం ఐడెంటిఫై చేశాము. బిఎసిలో మీరు చెప్పారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః బిఎసిలో మేము చెప్పాము. మేము 18 అంశాలు చర్చించమని లిస్ట్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ః ముద్దు కృష్ణమనాయుడుగారూ, మీరు ఇచ్చిన వాటితోపాటు ఇతర పార్టీల వారు ఇచ్చిన వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని ఐదు ప్రధాన అంశాలు గుర్తించాము. బిఎసిలో మీరు మాట్లాడుతూ స్పీకర్‌గారూ, మీరు ఐడెంటిఫై చేసి అంశాలను ఎంపిక చేయమని అన్నారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః బడ్జెట్ అయిన తరువాత బిఎసి మీట్ కావాలి కాని మీటింగ్ ఏర్పాటు చేయలేదు. నో కాన్ఫిడెన్స్ మోషన్ అయిన తరువాత సభను ఎక్స్‌టెండ్ చేస్తామన్నారు. ఎన్ని రోజులు ఎక్స్‌టెండ్ చేశారు? మాట్లాడడానికి మైకు ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు మీరు సహకరించండి. Five items have been identified among them are the drinking water, rise in prices of essential commodities etc.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః వ్యవసాయ బడ్జెట్ మీద రూలింగ్ ఇస్తామన్నారు. ఎప్పుడు ఇస్తారు?

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు ఇస్తాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అన్ని టివిలలో ప్రజాస్వామ్యంలో అది తప్పు అని అన్నారు. అయినా మీరు రూలింగ్ ఇవ్వకపోతే ఎలా? మైకు ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం వినండి. As discussed during the course of the meeting of the Business Advisory Meeting, we have identified some of the public important issues and I have circulated the file to the Government to get prepared over those issues and the same has already been communicated to your members. Please bear with me. We will take-up the agenda.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః మాకు మైకు ఇవ్వకపోతే మేము అసెంబ్లీలో ఎందుకు ఉండాలి? మంత్రులకు మైకు ఇస్తారు, కాని మాకు మాత్రం మైకు ఇవ్వరు. ప్రతిపక్షాలకు మైకు ఇవ్వరా? వన్ సైడ్ అయితే మేము వెళ్లిపోతాము. ప్రతిపక్షాలకు మైకు ఇవ్వకపోతే మేము ఎందుకు రావాలి సర్ ఇక్కడికి?

ఈ విధంగా చేస్తే మేము ఎవరికి చెప్పుకోవాలి? సభ నడపడానికి మేము వ్యతిరేకం కాదు. ప్రజల తరఫున పోరాడడానికి మాకు మైకు కూడా ఇవ్వడం లేదు. మేము కూడా చెప్పుకోవాలి కదా.

మిస్టర్ స్పీకర్ః మీరు చర్చలో పాల్గొనండి. మీకు అవకాశం ఇస్తాను. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిపైన మాట్లాడతామంటే ఎలా పర్మిట్ చేస్తాము? Your Adjournment Motion has already been disallowed. I request the Members to please cooperate with the Chair.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాము.

ఉ.9.10

మిస్టర్ స్పీకర్ : మీరు సహకరిస్తే మనం సభను సజావుగా నడుపుకుందాం.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : మేము చెవిటి వాళ్లమా, తెలివి తక్కువ వాళ్లమా? సహకరిచండి సభ జరుపుకుందాము అంటారే? ఇంకేమైనా ఉంటే చెప్పండి. మేము అడిగిన ఒక్క పాయింట్‌కి కూడా ఆన్సర్ చెప్పరు.

మిస్టర్ స్పీకర్ : దేని గురించి మాట్లాడతారు మీరు?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి రూల్స్, ప్రొసీజర్‌ని అతిక్రమించారు. మేము ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఆ హక్కు మాకు లేదా? మేము పోడియం వద్దకు రాలేదు. తాగునీటి సమస్య, దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల అంశం ఇలా ఇంకా చాలా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : అన్ని అంశాలను ఒకే రోజులో లిస్ట్ అవుట్ చేయలేము కదా!

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : మాకు చెప్పాలి కదా! మా ప్రమేయం లేకుండా ..........

మిస్టర్ స్పీకర్ : మీరిచ్చిన లిస్ట్ ప్రకారమే తయారుచేశామండీ.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : నిత్యావసర వస్తువుల ధరల పైన .....

MR. SPEAKER: I have already communicated …..

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : 26 వ తేదీ తరువాత సమావేశాలను పొడిగిద్దామని మీరు అన్నారు. ప్రామిస్ చేశారు.

మిస్టర్ స్పీకర్ : ఆరోజు నేను ఏమి చెప్పానంటే, after the adjournment of the House బిఏసి మీటింగ్‌కి పిలుస్తాను అని అన్నాను.

(INTERRUPTIONS)

Yes, I told that.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీరు అంత ఆవేదన చెందకండి. విద్యుత్ సమస్య పైన మీరు లేవనెత్తిన అంశాన్ని ...

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : నేను ఈ సభలో తొమ్మిదేళ్లుగా ఉన్నాను.

MR. SPEAKER: There are several issues which your party is focusing on …..

(INTERRUPTIONS)

ఒక్క నిమిషం వినండి. ప్రధానమైన అంశాల గురించి మనం బిఏసిలో చర్చించుకున్న తరువాత, పార్టీల పరంగా మీరిచ్చిన లిస్ట్‌లను బేస్ చేసుకొని ..........

శ్రీ జి. ముద్దకృష్ణమ నాయుడు : అధ్యక్షా .........

MR. SPEAKER: Please listen to me. అయిదు అంశాలను మనం గుర్తించి, శాసన సభ నుండి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. పెరిగిన ధరల పైన ........

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు : సార్ .........

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం వినండి. Why don't you have some patience? పెరిగిన ధరలు, విద్యుత్ సమస్య, దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్స్, తాగునీటి సమస్య, Problems of Handloom weavers along with VAT కి సంబంధించి ప్రభుత్వానికి పంపించాము. ఇవి బిఏసిలో మనం గుర్తించిన ప్రధాన అంశాలు. ప్రభుత్వం నుండి మనకు నోట్ వచ్చిన తరువాత అజెండాలో లిస్ట్ అవుట్ అవుతుంది. You know the procedure ముద్దుకృష్ణమ నాయుడు గారూ.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : మాకు చెప్పాలి కదా.

MR. SPEAKER: I have already informally communicated to your Members when they have met me. ఈ అయిదు అంశాల పైన మనం టేకప్ చేద్దామని మీకు చెప్పాను, నన్ను కలిసినప్పుడు ఇతర నాయకులకు కూడా చెప్పాను.

(INTERRUPTIONS)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : సార్, మొదటి బిఏసి సమావేశంలోనే, తెలుగుదేశం పార్టీ తరపున మొదటి ప్రాధాన్యత కలిగిన అంశంగా మేము విద్యుత్ సమస్య గురించి చెప్పాము. పంటలు ఎండిపోతున్నాయి, ఎప్పుడు కరెంట్ వస్తుంతో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. ముఖ్యమంత్రి గారు ఏడు గంటలు కరెంట్ ఇస్తున్నామంటున్నారు. కనీసం రెండు గంటలు కూడా ఇవ్వడం లేదు. భార్యాభర్తలు రాత్రిపగలూ పొలంలోనే ఉండవలసి వస్తుంది. తాగునీటికి కరెంట్ ఉండడం లేదు. విద్యార్థులు చదువుకోడానికి కరెంట్ లేదు, పరిశ్రమలకు కరెంట్ లేదు, పవర్‌లూమ్స్‌కి కరెంట్ లేదు. రాష్ట్రం చీకట్లో ఉంది. కేంద్రం నుండి బొగ్గు, గ్యాస్ తెచ్చుకోలేదు. ఇది ప్రధానమైన సమస్య అని చెప్పాము. రెండవది, దిల్‌సుఖనగర్ బాంబ్ పేలుళ్ల గురించి చెప్పాము. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి చెప్పాము. బాబ్లీ ప్రాజెక్ట్ ఇష్యూ కూడా చెప్పాము. ఈ రాష్ట్రానికి పట్టదా?

మిస్టర్ స్పీకర్ : మీ సభ్యుల కోరిన మేరకు అఖిల పక్షం ..........

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : తాగునీటి సమస్య, కరవు, చేనేత కార్మికుల సమస్యలు, విద్యార్థుల సమస్యలు, హౌసింగ్ ప్రాబ్లమ్స్ మొత్తం 18 అంశాల గురించి చెప్పాము. ఆ రోజు ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, స్పీకర్ గారు ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి నిర్ణయిస్తారు, దేనికైనా మేము రెడీ అన్నారు. ఒకే రోజు రెండు, మూడు అంశాలపై చర్చించొచ్చు కదా! అవిశ్వాస తీర్మానం పై చర్చ జరిగింది. ఆ రోజు బిఏసిలో మీరు , I am assuring you, don’t worry, సమావేశ పనిదినాలను పెంచుకుందామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టారు. అందులో గందరగోళం. ఆ రోజు ఆటోమ్యాటిక్‌గా హౌస్ అడ్జర్న్ అవ్వాలి. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను తరువాత పెట్టుకోవాలి. ల్యాప్స్ ఉంది. మీరు రూలింగ్ ఇస్తామన్నారు. ఇప్పటి దాకా రూలింగ్ ఇవ్వలేదు. ప్రొసీజర్‌ని అతిక్రమించారని మనకు చెడ్డ పేరు వస్తుంది. 294 మంది మేధావులుండి, స్పీకర్ ఉండి, ముఖ్యమంత్రి ఉండి, ఈ అసెంబ్లీలో ప్రొసీజర్‌ని పాటించలేదంటే మనకెంత అగౌరవం సార్. ఈ సభకు ఎంత అగౌరవమో మీరు చెప్పండి. రెక్టిఫై చేయాలి కదా.

శ్రీ డి. శ్రీధర్ బాబు : సార్, డెమోక్రటిక్ స్పిరిట్‌తో, వాయిదా తీర్మానాలను తిరస్కరించిన తరువాత ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యునికి అవకాశమిచ్చారు. ఆయన మాట్లాడుతూ విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులతో, మా పార్టీకి సంబంధించిన సభ్యులతో బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. నీటిపారుదల శాఖా మంత్రి గారు లెటర్స్ కూడా పంపించడం జరిగింది. I just want to bring it to the kind notice of the House. ఈ విషయమై ఆల్‌రెడీ డిస్కస్ చేయడం జరిగింది. విద్యుత్ సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల విషయంలో you have already directed the Government to get prepared over those five important issues and accordingly, the Government is prepared to discuss the same and to give reply.

(Interruptions)

Everything that has been accepted and listed in the agenda of the House, we are ready to discuss.

MR. SPEAKER: We will leave it at that. Now I will take up Question Hour.

Question Nos. 11(5855) and 12(5831) have been postponed at the requests of the Members concerned.

Question No. 5883 – Minister for Endowments:

SRI P. RAMACHANDRAIAH: Mr. Speaker, Sir, answer to a)…………

(Interruptions)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : మంత్రి గారు, బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రెండు టి.యం.సిల నీళ్లు పోతే ఏమయ్యిందని నిన్న ముఖ్యమంత్రి గారన్నారు. 13 ప్రాజెక్టులను అక్రమంగా కడుతున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎండిపోతుంది. తెలంగాణా ప్రాంతంలోని అయిదు జిల్లాలు బీడు భూములుగా తయారయ్యాయి. తాగడానికి నీళ్లు లేవు. అఖిలపక్ష సమావేశాన్ని ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఏర్పాటు చేయాలని అన్నాము. మంత్రి గారి సమక్షంలో పెడతామంటున్నారు. బాబ్లీ ప్రాజెక్టు ముఖ్యమైన అంశం.

ఉ.9.20

అది కూడా అసెంబ్లీలో చర్చకు చేపట్టాలి. విద్యుత్ సమస్యపై కూడా చర్చ జరగాలి కాబట్టి ప్రశ్నోత్తరాలను వాయిదా వేసి చేపట్టండి.

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Please assure your Members. Discussion on 'Drinking water', we will take it up as priority after you give priority. Please assure your Members. Second subject will be discussion on power situation. మీరు మాట్లాడుకొని చెప్పండి. After that, discussion on drinking water will be taken up.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

Minister for Endowments on Question No.5883.

Question No. 13 (5883)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే పోడియం వద్ద అంతరాయం )

(విద్యుత్ సమస్యపై చర్చ చేపట్టాలని, బాబ్లీ పైన చర్చించాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(విద్యుత్ సమస్య పైన స్పష్టమైన హామీ వెంటనే ఇవ్వాలని, మంచినీటికి నిధులు విడుదల చేయాలని, విద్యుత్‌పై చర్చ జరగాలని, పరిశ్రమలకు విద్యుత్ కోతను ఎత్తివేయాలని ప్లకార్డు చేబూని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(తాగునీటికి, కరెంట్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని, గ్రామాల్లో ఉన్న 12 గంటల విద్యుత్ కోతను ఎత్తివేయాలని, రాష్ట్రంలో విద్యుత్ కోతలను వెంటనే ఎత్తివేయాలని, అసమర్థ ప్రభుత్వం నశించాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Deliberately, if you want to stall the House, there is nothing that I can do. I am coming to your rescue. I am assisting you. You have to encourage your Members to participate.

(Interruptions)

I request you not to waste the precious time of the House. Please participate in the discussion. You have to co-operate with the Chair.

(Interruptions continued)

The House is adjourned for half-an-hour.

(Then the House adjourned at 9.25 a.m.)

ఉ.10.30

(స్వల్ప విరామానంతరం సభ ఉదయం గం.10.30 ని.లకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR.SPEAKER : All the Questions are postponed. The paper included in the Agenda is deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

"A Copy of the Notification issued in G.O.Ms.No.539, Revenue (Acts& Rules) Department, dated 25.08.2012, as required under Section 16(2) of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Act, 1982."

## ప్రకటన

## వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక ముద్రణలో జరిగిన పొరపాట్లపై విచారణకు ఆదేశించుట గురించి

I am to announce to the House that Cut Motions on the Demands for Grants for Budget 2013-2014 will be received up to 5.00 PM of 23rd March, 2013.

On 18th March, when the Minister for Agriculture was making the Policy Statement, some Hon'ble Members raised Points of Order and requested me to give my Ruling.

Preparation and Presentation of the Annual Financial Statement is a Constitutional obligation. Article 202 of the Constitution of India enjoins on the Government to cause to lie before the Legislature, a Statement of estimated receipts and expenditure of the State in respect of every Financial year and no money shall be withdrawn from the Consolidated Fund without the approval of this august House.

Thus, the Budget is a Policy document and allocation of funds will be done in accordance with the Policy of the Government. The Government had expressed its intention to focus upon the Agriculture Sector as a priority and the same was shared at an informal meeting of the Floor Leaders on 18th at 8.30 pm. Subsequently, supplementary agenda for the Policy Statement on Agriculture by the Minister for Agriculture to supplement the speech of the Hon'ble Finance Minister was circulated. The Minister for Finance had also indicated in his Finance Speech that Policy Statement on Agriculture will be made by the Minister for Agriculture.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మరియు శ్రీ యం.లింగా రెడ్డి తదితరులు వారి స్థానాల్లో నిల్చొని గౌరవ సభాపతి ప్రసంగానికి అంతరాయం కల్గించారు)

Before the announcement of his Speech, the Minister for Agriculture brought to the notice of this august House the error contained in the Statement and requested the Hon'ble Members to read them as corrected.

However, there was no much time to make necessary corrections in the document as printed. After the speech of the Minister for Agriculture, some Hon'ble Members were permitted to make their point on the objections raised by them which was followed by the Finance Minister's clarification. I have also received several notices in this matter from various political parties. I have received a communication……..

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

I will give you an opportunity again. దయచేసి కూర్చోండి ముద్దుకృష్ణమ నాయుడు గారు. I will give you an opportunity again. Please sit down.

I have received a communication from the Government, detailing the sequence of events and also expressing their regrets. Executive accountability of the Legislature is the basic premise on which the Parliamentary system of democracy rests. Adequate care is required to be taken by one and all in presenting the required documents to the Legislature. The Legislature represents the sovereign will of the people. It has to reflect their hopes and aspirations and work for the betterment of the people. We shall all remain firm in upholding the dignity of this august House.

Copies of the Policy Statement as corrected will be circulated to the Hon'ble Members and to ensure that such lapses do not occur again, the Government must inquire into this matter thoroughly and come up with the report at the earliest.

I request all the Hon'ble Members to put an end to this issue magnanimously and go on with the business of the House.

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి చప్పట్లు)

నరేంద్ర కుమార్ గారు మీరు మాట్లాడండి.

## సభా కార్యక్రమము

శ్రీ డి. నరేంద్ర కుమార్: స్పీకర్ సార్, సభలో చెప్పేటప్పుడు ఫ్లోర్ లీడర్స్‌తో చెప్పినట్టుగా తమరు చెప్పారు సార్. అంటే ఇన్‌ఫార్మల్‌గా మాట్లాడినట్టుగా చెప్పారు. గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులైన శ్రీ డి.శ్రీధర్ బాబు గారు మా పార్టీ డిప్యూటీ లీడర్ అయినటువంటి శ్రీ పి.అశోక్ గజపతి రాజు గారికి ఫోన్ చేసినప్పుడు, శ్రీ అశోక్ గజపతి రాజు గారు స్పష్టంగా చెప్పారు. మీరు బి.ఏ.సి. మీటింగ్‌కు పిలవండి. మీరేదో క్రొత్త ప్రక్రియ ప్రవేశపెడతామన్నారు కాబట్టి ప్రవేశపెట్టేముందు అందరు పార్టీ లీడర్స్‌తో సమావేశమై ప్రక్రియకు సంబంధించి అందరినీ సంప్రదించి క్రొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టమనే విషయాన్ని శ్రీ డి.శ్రీధర్ బాబు గారి దృష్టికి కూడా తీసుకువచ్చారు. అలా వారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ప్రభుత్వం అందుకు స్వాగతించాల్సిన అవసరముంది. ఎందుకంటే ఇక్కడ మేం కోరేదొక్కటే. సభకు సంబంధించి బడ్జెట్ అనే పదానికి ఒక ప్రామినెన్స్ ఉంది, ప్రాముఖ్యత ఉంది. ఉన్న నేపథ్యంలో, బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ ఏదైతే ఉందో, అది గవర్నర్ గారు నిర్ణయించిన తేదీ మేరకు రాష్ట్ర బడ్జెట్‌ను సభలో మనం ప్రవేశపెట్టడమనేది ఆనవాయితి. అసెంబ్లీ చరిత్రలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత ఏ పాలసీ డాక్యుమెంట్ మీద గానీ, ప్రభుత్వానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక మీద గానీ సభలో చర్చ జరిగిన సందర్భాలు లేవు. ఒక వేళ ఆర్థిక శాఖామాత్యులు గారు చెప్పినా, మేం కోరేదేమిటంటే, సభ గౌరవానికి సంబంధించిన అంశం ఇది. ఆ విషయమై మేం కూడా మీకు సభా హక్కుల ఉల్లంఘన క్రింద నోటీస్ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, ఏ డిపార్ట్‌మెంట్‌కు ఆ డిపార్ట్‌మెంట్ మొత్తం 18 డిమాండ్స్‌ను మనం సభలో ప్రవేశపెడతాం. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత తమరు బి.ఏ.సి. సమావేశానికి అన్ని పార్టీల వారిని పిలవడం, బి.ఏ.సి. సమావేశానికి పిలిచిన తరువాత, ఆ సమావేశంలో చర్చించిన తరువాత, ఈ

డిమాండ్స్‌కు సంబంధించి గానీ, లేదా గవర్నమెంట్ పాలసీస్ స్టేట్‌మెంట్స్‌కు సంబంధించి గానీ చర్చిస్తాం. లేదూ ఎప్పుడైనా సభ జరిగేటప్పుడు ప్రభుత్వం ఒక పాలసీ స్టేట్‌మెంట్ చేయాలనుకుంటే, ప్రభుత్వానికి ఆ హక్కు ఉంది. కానీ, బడ్జెట్ రోజు పాలసీ స్టేట్‌మెంట్ ప్రవేశపెట్టే హక్కు గానీ, సాంప్రదాయం గానీ ఈ సభలో లేదు. పాలసీ స్టేట్‌మెంట్ గానీ, ఇంకోటేమైనా గానీ, ఏదైనా అనండి. కానీ, బడ్జెట్‌కు ఉన్న ప్రాముఖ్యతను, ఈ సభకు ఉన్న గౌరవాన్ని తగ్గించే విధంగా ఉంది. మీరు కూడా దాన్ని సభలో ఎందుకు ఆమోదించారనేది మాకైతే తెలియనటువంటి అంశం అధ్యక్షా. అది మీ పరిధిలో ఉన్న అంశం. ఎందుకంటే బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టినప్పుడు దానికొక గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయి. మనం పార్లమెంట్‌లో కూడా చూశాం. ఏమిటంటే రైల్వే బడ్జెట్‌ను ఒకరోజు పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు, మామూలుగా రెగ్యులర్ బడ్జెట్ మరొకరోజు వస్తుంది. బడ్జెట్ వచ్చిన రోజు ప్రభుత్వానికి సంబంధించిన ఏ ఇతర అంశాలు గానీ, పాలసీ స్టేట్‌మెంట్స్ గానీ సభ ముందుకు వచ్చినటువంటి సందర్భాలు గానీ, దాఖలాలు గానీ పార్లమెంట్‌లో గానీ, శాసనసభలో గానీ ఇంతవరకు లేవు. కాబట్టి శాంక్టిటీగా (sanctity) సభ నడవడం అనేది చాలా ముఖ్యం. నేనదేమిటంటే, ప్రభుత్వం సభకు క్షమాపణ చెప్పాలి. ఎందుకంటే, ఇదేదో అచ్చుతప్పులో, పొరపాట్లో కాదు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బి.ఏ.సి.లో వాళ్లయొక్క ప్రచారం కోసమో, దీని కోసమో ప్రభుత్వం సభను వేదికగా చేసుకోవడమనేది కరెక్టు కాదు. కాబట్టి సభకు, సభా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరించింది. కాబట్టి సభకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. అదే విధంగా మేం ఇక్కడ కూడా కోరేదొక్కటే. బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టినప్పుడు, ప్రభుత్వానికి ఏదైనా ఒక పాలసీ స్టేట్‌మెంట్ చేయడానికి అసలు ఆస్కారం మన ప్రొవిజెన్స్‌లో ఉందా? ఎందుకంటే, మేం చూసిన నేపథ్యంలో ఎక్కడ కూడా బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత పాలసీ స్టేట్‌మెంట్ గానీ, వేరేదేది కూడా సభలో ప్రభుత్వం చేయడానికి వీలు లేదు. కాబట్టి అది సభా సాంప్రదాయాలకు విరుద్ధమైంది.

MR.SPEAKER: I have gone through the Rules.

శ్రీ డి. నరేంద్ర కుమార్: కాబట్టి ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించలేదనేదే మా ఉద్దేశం. మేం కోరేదొక్కటే, ప్రభుత్వం బేషరతుగా సభకు క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పి ప్రభుత్వం హుందాతనంగా ఉండాలి గానీ మేం చెప్పని అంశాలు, మంత్రి గారు మీకు చెప్పారు అధ్యక్షా. మేం ఎక్కడ చెప్పాం, మమ్మల్ని మీరు ఎక్కడ సంప్రదించారు. మమ్మల్ని సంప్రదించిన సందర్భంగా మా పార్టీ డిప్యూటీ లీడర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. మీరు క్రొత్త ప్రక్రియకు నాంది పలుకుతున్నారు కాబట్టి అందరు ఫ్లోర్ లీడర్స్‌ను సంప్రదించి ఆ యా పార్టీల అభిప్రాయం తీసుకున్న తరువాతనే సభ ముందుకు రండి అని చెప్పడం జరిగింది. ఆ మాట చెబితే మేం అందరితో సంప్రదించామనే మాటను సభను తప్పుదోవపట్టించే విధంగా ప్రభుత్వం చెప్పడం మంచిది కాదు. ఇది సభా హుందాతనానికి, గౌరవానికి సంబంధించిన అంశం కాబట్టి మీరు మరింత కఠినంగా వ్యవహరించాలని మేం మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

ఉ.10.40

మిస్టర్ స్పీకర్: లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారూ...

శ్రీ డి.శ్రీధర్ బాబు: అధ్యక్షా, ఆరోజు ఈ fiasco తరువాత కూడా గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారు మీరు అడిగిన దానికి, అలాగే ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలపై సమాధానం చెప్పడం జరిగింది. ఈ రోజు మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్ మేరకు తప్పకుండా మీరు చెప్పిన ప్రతి ఒక్క అంశం విషయంలో తిరిగి ఎంక్వైరీ చేసి రిపోర్టు సబ్మిట్ చేయడం జరుగుతుంది. ఆ రోజు కూడా ఒక ఆతృత వుంది. పెద్దలు కన్నా

లక్ష్మీనారాయణ గారు చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి, రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఆ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేయాలని భావించి ముందుకు నడుస్తున్నామని చెప్పాము. In continuation of this Annual Financial Statement, this has been read out. "With the permission of the Chair" Sir, ఈ విషయంలో టైపింగ్ మిస్టేక్ జరిగింది. దానివల్ల కొన్ని ఇబ్బందులు జరిగిన మాట వాస్తవం. దాని విషయంలో కూడా ఈ రోజు సభాధ్యక్షుల వారికి .....

SRI.P. KESHAV: Speaker Sir, gracefully they have accepted it.

SRI.D.SRIDHAR BABU: We have already expressed the regrets.

MR. SPEAKER: They (The Government) have expressed their regrets...You just came into the House.

SRI.D.SRIDHAR BABU: Whatever it is, when there is a procedural lapse…We also would like to maintain the dignity of the House. Sometimes or other it happens Sir. We had already expressed our regrets for the Typing mistake which had occurred.

శ్రీ ఎం. లింగారెడ్డి (ప్రొద్దుటూరు)ః టైపింగ్ మిస్టేక్ ఎట్లా అవుతుంది సార్?

SRI.D.SRIDHAR BABU: Let me say. Yesterday also... సార్, మీరు గాని, పెద్దలు గాని ఇప్పుడు కూడా చెప్పారు. బ్రాడ్ మైండెడ్‌గా సభా మర్యాదను మనం కాపాడుకునే కార్యక్రమం మీరు చేయాలని రూలింగ్ ఇచ్చారు. In future, we will see that nothing of that sort will happen. This is our explanation. Whatever the Hon'ble Members were speaking, we will take them into confidence, and try to do that.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః సార్, ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక్క నిమిషం మైకివ్వండి.

MR.SPEAKER: I request the Members to be magnanimous on that. The Government had expressed its regrets. We will leave it at that. Let us move into Zero Hour.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ఒక్క నిమిషం మైకివ్వండి సార్...

మిస్టర్ స్పీకర్ః లేదండీ. I had given a ruling. I had given an opportunity. Please resume your seat.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు కొందరు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతి గారిని పదే పదే అభ్యర్థించసాగారు)

Please leave it at that. We will move into a short Zero Hour.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడుః సార్, ఒక్క నిమిషం మైకివ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఏమిటండీ?... ఇదేం పద్దతి?.... I have called him.

ఉ.10.50

## జీరో అవర్

శ్రీ ఇ. దయాకర్‌రావు (పాలకుర్తి)ః అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ఎంత ఘోరంగా పరిపాలన చేస్తోందో మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఈ రోజు సడక్ బంద్‌కు జెఎసి వాళ్లు పిలుపునిచ్చారు. కాబట్టి, చాలా రాజకీయ పార్టీలు, కొన్ని సంస్థలు కూడా ఈ బంద్‌కు సపోర్ట్ చేయడం జరుగుతోంది. గతంలో కూడా సకల జనుల సమ్మెకు పిలుపునిచ్చినప్పుడు కూడా ప్రభుత్వం అనుమతిచ్చింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. ప్రభుత్వం ఎందుకు మొండిగా వ్యవహరిస్తున్నది? నిరసన తెలిపేందుకు మద్దతిస్తే తప్పేముంది? అనుమతిస్తే తప్పేముందని మేము అడుగుతున్నాము. పర్మిషన్ ఇవ్వకుండా ఒక పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో బంద్ చేస్తుంటే, రాత్రికి రాత్రి ఎంతోమంది తెలంగాణావాదులను అరెస్ట్ చేయడం, హింసించడం, పోలీసులు బెదిరించడం జరుగుతున్నది. ఈ సడక్ బంద్‌ని విఫలం చేసేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తోంది? నేను మీ ద్వారా ఒక్కటే విషయాన్ని ఈ ప్రభుత్వాన్ని అడగదలుచుకున్నాను.

9 సంవత్సరాల నుండి మీరే రాష్ట్ర పతి ప్రసంగంలో తెలంగాణా ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు. చాలా సందర్భాల్లో తెలంగాణా ప్రజలను ఫూల్ చేస్తున్నారు. ఈ రోజు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కాకపోవడానికి కారణం మీరే. తెలంగాణా ప్రజలను రెచ్చగొట్టేది మీరే. తెలంగాణా ప్రజలు రెచ్చిపోతున్నారూ... రెచ్చిపోతున్నారూ... అని కేసులు పెట్టి హింసించేది కూడా ఈ ప్రభుత్వమే. ఇప్పటివరకు సుమారు వెయ్యి మంది విద్యార్థులు చనిపోయిన దానికి కారణమయ్యింది కూడా మీ ప్రభుత్వమే, మీ కాంగ్రెస్ పార్టీనే. దయచేసి, ఇన్ని రోజులూ వేరే పార్టీ మీద మీ అభిప్రాయాలను రుద్దే ప్రయత్నం చేశారు, ముఖ్యంగా మా తెలుగుదేశం పార్టీ మీద. మా నాయకుడే స్పష్టంగా మీరు అఖిల పక్షం మీటింగ్ పెట్టండని, మేం క్లారిటీతో వున్నామంటే ఢిల్లీలో అఖిలపక్షం పెట్టారు. మేం స్పష్టంగా మా పార్టీ నిర్ణయం చెప్పాం. నెల రోజుల్లోపు నిర్ణయం ప్రకటిస్తామన్నారు. మీకు తెలుసు. నెల రోజులు ఎటో పోయింది. నెల రోజుల తరువాత ఇదేమన్నా సమస్యా! ఏదో గడిచిపోతుందిలే అని పోస్ట్‌పోన్ చేయడం జరుగుతోంది. ఇంకొక పెద్ద మనిషి అంటాడు. ఇదేమన్నా దోశా, పెసరట్టా అని మాట్లాడతాడు. అంటే తెలంగాణా ప్రజలను, తెలంగాణా అంశాన్ని విమర్శ చేసేది ఇన్‌సల్ట్ చేసి తెలంగాణా ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందేందుకు ప్రయత్నం చేస్తున్నదీ మీరే. మీరు ఎన్ని కమిటీలు వేశారు! శ్రీ కృష్ణ కమిటీ అని, ఆజాద్ కమిటీ అని, లొట్టం కమిటీ అని, గొట్టం కమిటీ అని ఎన్నెన్నో కమిటీల్ని వేశారు. నేను కోరేది ఒక్కటే. తెలంగాణా పేరు మీద మోసం చేసి...

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం మైకివ్వండి....

శ్రీ ఇ. దయాకర్‌రావుః దయచేసి మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేది ఒక్కటే.. మా ఆవేదన తెలుసుకోండి. నాది మిమ్మల్ని రెచ్చగొట్టాలనే ఆలోచన కాదు. దయచేసి, ఇవాళున్న పరిస్థితిని అర్థం చేసుకోండి. మొన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. తెలంగాణా ప్రజలను ఎంత ఇన్‌సల్ట్ చేశారండీ ఆయన? మీకేం డబ్బులు ఒక్క రూపాయి కూడా ఇవ్వను పో అని ఏం మాట్లాడారండీ మీరు? మీ అయ్య జాగీరా? ఎందుకు ఇన్‌సల్ట్

చేస్తున్నారు? మా పార్టీ నిర్ణయం కూడా క్లియర్‌గా చెప్పాము. ఇవాళ సడక్ బంద్‌లో మీరు ఎందుకు అరెస్ట్‌లు చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్ః దయాకర్ రావు గారూ....ముగించండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఇ. దయాకర్‌రావుః దయచేసి, నేను ఒక్కటే అడుగుతున్నాను. తెలంగాణాకు ఎవరు అడ్డుపడుతున్నారో చెప్పండి? మేం క్లియర్‌గా మా పార్టీ నిర్ణయం చెప్పాం. ఇవాళ విద్యార్థులు చనిపోయిన దానికి కారణమెవ్వరు? రెచ్చగొట్టేది ఎవరు? తెలంగాణా అంశాన్ని ఇన్‌సల్ట్ చేసేది ఎవరు? ఇవాళ క్లియర్‌గా చెబుతున్నాను. స్పీకర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సడక్ బంద్‌లో అరెస్ట్ చేసిన వాళ్లందర్నీ విడుదల చేయాలి. తెలంగాణా విషయంలో మీరు నిర్ణయం తీసుకోండి. ఇంకా ఎందుకు తాత్సారం చేస్తారు? ఇంకా పార్టీల మీద, నాయకుల మీద అపవాదుల్ని రుద్దే ప్రయత్నం ఎందుకు చేస్తారు?

మిస్టర్ స్పీకర్ః కాపు రాంచంద్రారెడ్డి గారూ...

శ్రీ కాపు రాంచంద్రారెడ్డి (రాయదుర్గం)ః అధ్యక్షా, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని చెబుతున్నారు. కానీ, ఆసుపత్రుల్లో ఎక్కడా కూడా డాక్టర్లు లేని పరిస్థితి వుంది. మా రాయదుర్గం నియోజకవర్గంలో మెడికల్ ఆఫీసర్లు 18 పోస్టులు ఖాళీగా వున్నాయి. అదే విధంగా స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు 21 ఖాళీగా వుంటే, హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) 59 ఖాళీలుంటే, హెల్త్ అసిస్టెంట్ (మేల్) 38 ఖాళీగా వున్నాయి. ఏ ఆసుపత్రిలో చూసినా డాక్టర్లు గానీ, స్టాఫ్ నర్సులు గానీ, హెల్త్ అసిస్టెంట్లు గానీ లేరు. పరిస్థితి ఈ విధంగా వుంది. ప్రజలకు అవసరమైన హెల్త్ డిపార్టుమెంటు నీరుగారిపోతోంది. మా నియోజకవర్గంలో మైనారిటీ ప్రజలు చాలా ఎక్కువగా వున్నారు. మైనారిటీ మహిళలు మగ డాక్టర్లను సంప్రదించడానికి వెనుకాడుతున్నారు. ఈ సందర్భంలో దాదాపు ముప్ఫై, నలభై వేల మంది మైనారిటీలుంటే ఒక్క లేడీ డాక్టరు కూడా మా నియోజకవర్గంలో లేరు.

(ఈ సందర్భంలో తె.దే.పా. సభ్యులు శ్రీ పి. కేశవ్ మరియు మోత్కుపల్లి నర్సింహులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

MR.SPEAKER: This is not fair. Let that Member speak. మీరు ఒక్క నిమిషం వుండండి. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ కాపు రాంచంద్రారెడ్డిః మా నియోజకవర్గంలో వుండే ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గాని, సబ్ సెంటర్‌లో గాని ఎక్కడా డాక్టర్లు లేరు. పోస్టులన్నీ వేకెంట్‌గా వున్నాయి. డాక్టర్లు, నర్సులు, హెల్త్ సూపర్‌వైజరు పోస్టులు వేకెంట్‌గా వున్నాయి. కాబట్టి, తక్షణమే డాక్టర్ల ఖాళీలను భర్తీ చేయకపోతే ప్రజలకు అతి ముఖ్యమైన ఆరోగ్యం అందుబాటులోకి రాదు. మహిళలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవిస్తే, వాళ్లకి ప్రోత్సాహకాలిస్తామని చెబుతున్నారు. గర్భిణీ మహిళలు ఆసుపత్రులకు వెళితే, కాన్పు చేయడానికి అవసరమైన ఎటువంటి ఏర్పాట్లు

అక్కడ లేవు. ఒకవేళ కాన్పు కష్టమయ్యి సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి వస్తే, మొత్తం నియోజకవర్గంలోని ఏ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో కూడా కాన్పుకు కావాల్సిన ఏర్పాట్లు లేవు. ఏ ఆసుపత్రిలోనూ అనెస్థెటిస్ట్ లేడు, లేడీ డాక్టర్ లేరు, ఆపరేషన్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు లేవు. అధ్యక్షా... ఒక్క నిమిషం...

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (వైద్య విద్యా శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని సంబంధిత మంత్రి గారికి పంపించి తగు సమాధానాన్ని పంపించడం జరుగుతుంది. అలాగే సభ్యులు శ్రీ కాపు రాంచంద్రారెడ్డి గారు ఆసుపత్రుల అంశాన్ని గురించి చెప్పడం జరిగింది. వాటిని కూడా నోట్ చేసుకోవడం జరిగింది. వారికి తగిన జవాబివ్వడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః సాంబశివరావు గారూ...

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః సార్, రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పిన తరువాత మిగతా వారికి అవకాశం ఇవ్వండి సార్.

MR.SPEAKER: He has already given.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి)ః తెలంగాణా ఉద్యమాన్ని నిలువరించే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, ఈ రోజు తెలంగాణా సాధన డిమాండ్‌తో సడక్ బంద్ కొరకు టిఆర్ఎస్, సిపిఐ, అలాగే ఇతర పార్టీలన్నీ కూడా...

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః సార్, తెలంగాణా ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం నుండి ఎవర్నైనా సమాధానం చెప్పమనండి. ప్రజాస్వామ్యమన్నాక ఎవరైనా బంద్ చేస్తే, అరెస్ట్ చేసే హక్కు మీకెక్కడిది?

శ్రీ పి. రాములు (అచ్చంపేట)ః మహబూబ్‌నగర్ జిల్లాలో సడక్ బంద్ చాలా ఉధృతంగా వుంది. పోలీసులు లాఠీ చార్జ్ చేస్తున్నారు. అక్రమ అరెస్టులు అవుతున్నాయి సార్.

శ్రీ కె. సాంబశివరావుః అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్న ఈ బంద్‌లో యావత్ తెలంగాణా ప్రజలు కూడా....

శ్రీ ఇ. దయాకర్‌రావుః అక్రమ అరెస్టులు అవుతున్నాయి సార్. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః హోం మంత్రి గారిని పిలిపించండి సార్.

(అప్పటికే స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యులు " అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీ సమయాన్ని మీరు ఉపయోగించుకుని, ఇతర సభ్యులకి సమయాన్ని ఇవ్వకపోవడం సబబు కాదండీ. మీరు లేవనెత్తిన అంశాన్ని ప్రభుత్వం నోట్ చేసుకోవడం జరిగిందని మంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. This is not proper.

(స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు " అక్రమ అరెస్టులను ఖండించాలి. పోలీసుల దౌర్జన్యం నశించాలి, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి, అరెస్ట్ చేసిన తెలంగాణా వాదులను వెంటనే విడుదల చేయాలి, అక్రమ అరెస్టులను ఆపాలి " అంటూ పదే పదే నినాదాలు చేయసాగారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, మాకు ఒక్క సెకండ్ అవకాశం ఇవ్వండి.

(పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇది తప్పండీ. మీకు అవకాశమిచ్చినప్పుడేమో మీరు మాట్లాడారు. అలాగే, ఇతర సభ్యులకు అవకాశమిచ్చినప్పుడు, వారిని కూడా మాట్లాడనివ్వాలి కదా? జీరో అవర్‌లో ఇతర సభ్యులకు కూడా మాట్లాడేందుకు అవకాశమివ్వాలి కదా?

(తిరిగి నినాదాలు కొనసాగడంతో అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జూలకంటి రంగారెడ్డి గారూ...

(నినాదాలు కొనసాగింపు)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః ఒక్క నిమిషం ఉండండి. అధ్యక్షా, ఈ రోజు సడక్ బంద్ సందర్భంగా అరెస్టులు జరుగుతున్నాయి. శాసన సభలో ప్రస్తావించడానికి అవకాశం కల్పించమంటే తమరు జీరో అవర్‌లో మాట్లాడుకోండని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నుండి గౌరవ సభ్యులు మాట్లాడారు. అదే అంశంపైన ఇంకా చాలా పార్టీల నుండి, చాలా మంది మాట్లాడాల్సి వుంది. కాబట్టి, దయచేసి టిడిపిలోని గౌరవ సభ్యులకు మా విజ్ఞప్తి ఏమంటే మేం కూడా అదే అంశంపైన మాట్లాడతాము. దయచేసి, మీరు మాట్లాడినాక మాక్కూడా కొంచెం అవకాశమివ్వండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః మీరు మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః మీరు కూర్చుంటే మాకు మాట్లాడేందుకు అవకాశమొస్తుంది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః మైకుంది కదా? మీరు చెప్పొచ్చు కదా?

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సభాపతి గారు మీరు కూర్చుంటే మాకు మైకిస్తామంటున్నారు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః మీకు మైకుంది మాట్లాడండి.

MR.SPEAKER: That is enough. Please go back to your seats. సభ్యులందరూ మాట్లాడాలండీ. చాలా మంది సభ్యులు మాట్లాడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మీరు (పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః మీరు ఏం ఆర్డర్స్ ఇచ్చారో వినాలి కదా సార్?

MR.SPEAKER: Please go back to your seats.

SRI. AKBARUDDIN OWAISI: Sir, please give me mike.

MR.SPEAKER: I will give you the mike. సాంబశివరావు గారూ... మీరు మాట్లాడండి.

శ్రీ కె. సాంబశివరావుః అధ్యక్షా, యావత్ తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణా రాష్ట్రం కొరకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు తక్షణమే శ్రీకారం చుట్టాలనే డిమాండ్‌తో సడక్ బంద్‌కు తెలంగాణా ఉద్యమకారులందరూ పిలుపివ్వడం జరిగింది. ఆ బంద్‌కు ప్రభుత్వం సహకరించకపోయినా, దాన్ని ఏదో ఒక పేరుతో విచ్ఛిన్నం చేయాలన్న పద్ధతిలో, ముందస్తు వ్యూహంతో ఆందోళన కారుల్ని రోడ్డుపైకి వెళ్లకుండానే ఇళ్లలోనే అరెస్ట్ చేయడమన్నది మాత్రం Anti Democratic Method or Autocratic method. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా మేం భావిస్తున్నాం.

అధ్యక్షా, మీక్కూడా తెలుసు. 1952 నుండి నలుగుతున్న సమస్య ఇది. అనాటి నుండి రావణ కాష్టంలాగా వున్న సమస్య ఇది. 1969 ఉద్యమంలో వందలాది మంది అసువులు బాసారు. ఇప్పుడు ఈ ఉద్యమంలో దాదాపు వెయ్యి మంది యువకులు బలిదానాలు చేశారు. ప్రతి సందర్భంలో కూడా ఈ సమస్యను పరిష్కరించవలసిన కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రజలను మభ్యపెట్టేటటువంటి పరిస్థితుల్లో, ఆందోళన బాగా ఉవ్వెత్తున లేచిన ప్రతి సందర్భంలో ఏదో ఒక కమిటీని వేయడం, ఆ కమిటీ ద్వారా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్న విషయాలన్నీ మనకు తెలుసు. ఆ క్రమంలోనే ప్రణబ్ ముఖర్జీ గారి కమిటీని వేశారు. రోశయ్య గారి కమిటీని వేశారు, చిదంబరం గారితో ప్రకటన చేయించారు. ఆ తరువాత శ్రీకృష్ణ కమిటీని వేశారు. నిన్నగాక మొన్న నెల రోజుల్లో తెలంగాణా సమస్యను పరిష్కరిస్తామని చెప్పి షిండే గారితో చెప్పించడం జరిగింది. కానీ, ప్రతి సందర్భంలోనూ వారు మోసం చేయడం వల్ల, తెలంగాణా వస్తుందన్న ఆకాంక్షతో, ఆశతో వారి ప్రకటనను చూసి మభ్యపోయిన యువకులు, విద్యార్థులు అనేకమంది బలిదానాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యకు ఎటువంటి ప్రాధాన్యత లేని పద్దతుల్లో, అపహాస్యం చేసే విధంగా అనేకమంది బాధ్యత కలిగిన నాయకులు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు.

ఇవాళ ఇది కేవలం ఆంధ్రా, తెలంగాణా ప్రాంత ప్రజల మధ్య తగువు కాదు. ఎందువల్లనంటే ఆంధ్రా ప్రాంత ప్రజలకు ఇక్కడ బంధువులున్నారు. తెలంగాణా ప్రాంత ప్రజలకు అక్కడ బంధువులున్నారు. ఇద్దరూ

అన్నదమ్ముల్లా కలిసుండాలని కోరుకుంటున్నారు. ఇది కేవలం పరిపాలనా పరమైన వైరుధ్యం మాత్రమే. అందువల్ల కలిసుండి రోజూ తగువులు పెట్టుకునే బదులు, విడిపోయి అన్నదమ్ముల్లా వుండాలి. కనుక, తక్షణం ప్రభుత్వం ఆ వైపుగా శ్రద్ధ పెట్టకపోతే కాంగ్రెస్ పార్టీ అవశేషాలు కూడా ఈ రాష్ట్రంలో ఇటు తెలంగాణాలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వుండని పరిస్థితులు వస్తాయని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకోవడం జరిగింది. వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ.11.00

Dr. Jayasudha Kapoor:

Hon'ble Speaker, Sir, Each year around the world, International Women's Day is celebrated on March 8. Thousands of events occur not just on this day but throughout the month of March to mark the economic, political and social achievements of women.

Inspite of these achievements, today, many women are still denied the basic human rights. Too often, their liberty and dignity are compromised. And too many of them are subjected to violence. Violence against women is perhaps the most shameful human rights violation.

The exigent need for updated laws to protect women was driven home grimly by the fatal gang rape of a para medical student on a moving bus in Delhi on 16th December, 2012. The monstrous attack triggered nation wide protests and a demand for better safety for women and finally on 19th March, 2013, a law was passed at mandates tougher jail terms for crimes against women, including the death penalty for extreme cases of sexual assault.

Despite several laws enacted decades ago, unfortunately the atrocities on women are increasing day by day and this amendment/latest bill passed by the Parliament is giving little hope to women. But unfortunately no where it is mentioned in the bill that the cases are to be dealt with in fixed time frames.

It is very sad to say that some of the top National News Papers did not cover the news in the front page, is very disappointing.

What I feel is though the law was enacted to implement the law uniformly in rural and urban India, officials need to be updated on the amendments and also in order to have a complete awareness on the strict law, people should be educated on the law and also be given access to the legal guidance for clarifying their doubts.

Many times, in the past, youth were either knowingly or unknowingly indulged in violence against women without knowing the implications and now, as the consequences of the new law is very stringent and I feel that there should be a separate legal cell at every district/mandal level be constituted for making the women, youth and general public to be aware of these laws and more particularly on anti rape law which is a part of criminal law amendment 2013 bill. The legal cell can guide the people in accessing quality legal guidance and help youth in understanding the law and can also educate the people on the repercussions on the misuse of the bill.

For the women victims to feel encouraged, to come forward and fight for their rights, pursue their cases legally, it will be nice to have an all women's complaint cell and women's court, where they can freely testify and feel safe without having to be under the guise of men who are threatening them.

I request our Hon'ble Chief Minister, Sri Kiran Kumar Reddy garu and our Hon'ble Home Minister Smt. Sabitha Indira Reddy garu to give top priority for effective implementation of the law in our State and also hope that our State will become a role model for other states in implementing the bill.

Ultimately, it is up to all of us – in our homes, our communities, our nation, the global community – to create a world that is safe for both men and women.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి (మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, పొలిటికల్ జేఏసి పిలుపు మేరకు ఈ రోజు జరుగుతున్న సడక్‌బంద్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ విధానాన్ని అవలంభిస్తుంది. శాంతియుతంగా నిరసనను తెలిపే అధికారాన్ని భారత రాజ్యాంగంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు కల్పించారు. నిన్నటి రోజున ఇళ్లలో ఉన్న అడ్వొకేట్లను, మా జిల్లా ప్రెసిడెంట్ రత్తన్న పాత్రెడ్డిని, మా ఉద్యమ కమిటీ ఛైర్మన్‌ని తీసుకువెళ్లి ఆర్‌డిఓ దగ్గర ప్రవేశ పెట్టి ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా జైల్లో పెట్టారు. కోర్టులో హాజరు పరచకుండా జైల్లో పెట్టే అధికారం ఈ ప్రభుత్వానికి ఎక్కడ ఉంది? జేఏసీ ఛైర్మన్ కోదండరామ్ గారిని, శ్రీనివాస్ గౌడ్ గారిని అదే విధంగా మనతోటి గౌరవ శాసన సభ్యులు రాజేందర్ గారిని, హరీష్‌రావు గారిని, లక్ష్మీ నారాయణ గారిని, ఎన్నం శ్రీనివాసరెడ్డి గారిని, మల్లేశం గారిని ఈ విధంగా అనేక మంది ఎమ్మెల్యేలను కూడా అక్రమంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గర రోడ్డు మీద వెళుతుంటే అరెస్ట్ చేసి వాళ్లందరినీ నిర్బంధంలో పెట్టారు. శాసనసభ్యులకు, ప్రజలకు శాంతియుతమైన పద్ధతిలో కనీసం నిరసన తెలిపే అధికారం కూడా లేదా? ఈరోజు మేము అడుగుతున్నది ఏమిటి అధ్యక్షా? అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో తెలంగాణానిస్తామని ప్రకటించిన తర్వాత ఎన్నికలు పూర్తయిన తర్వాత తెలంగాణా ప్రజలకు ఆ హామీని అమలు చేయాల్సిందిగా అడుగుతున్నారు తప్ప, మరేదో అడగటం లేదు.

తెలంగాణానిస్తే భూమి బద్ధలు కాదు ఆకాశం ఊడి పడదు. ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందో నాకు అర్థం కావడంలేదు. ముఖ్యమంత్రి గారి కంటెన్షన్ ఏమంటే, తెలంగాణా మీద తీర్మానం పెడితే వీగిపోతుందని. ఎక్కడ వీగిపోతుంది అధ్యక్షా? తీర్మానాన్ని పెట్టడానికి ప్రభుత్వం పరిగెత్తి పోతోంది తప్ప తెలంగాణా ఓడిపోదు. ఎందుకంటే మన రాష్ట్ర పార్టీల ఎన్నికల ప్రణాళికలో, బిసిసికి సంబంధించిన స్టేట్ ఎన్నికల ప్రణాళికలో తెలంగాణాకు అనుకూలంగా తీర్మానాన్ని పెట్టారు. టిడిపికి సంబంధించిన తీర్మానంలో పెట్టాము, మేం పెట్టాము, టిఆర్‌ఎస్ వారు పెట్టారు, సిపిఐ వారు పెట్టారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా తెలంగాణాకు అనుకూలంగా తీర్మానం చేసిన నేపథ్యంలో ఈ రోజు ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ఈ శాసన సభలో తీర్మానం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ మీద ఉన్నది. అన్ని రాజకీయ పార్టీలు తీర్మానానికి అనుకూలంగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఎందుకు ప్రవేశ పెట్టడం లేదు. ఈ రోజు జరుగుతున్న సడక్‌బంద్‌లో ఏదో రకంగా హింసను రెచ్చగొట్టి ఉద్యమాన్ని అణచివేసే విధంగా, అక్రమ కేసులను బనాయించే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మేము తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే సడక్ బంద్‌లో ఎవరినైతే అరెస్ట్ చేశారో, ఏ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేశారో, ఏ జేఏసీ నాయకులను అరెస్ట్ చేశారో, ఏ రాజకీయ పార్టీ

కార్యకర్తలను అరెస్ట్ చేశారో భేషరతుగా అరెస్ట్ చేసినవారినందరినీ విడుదల చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ కె.ఇ.క్రిష్ణమూర్తి (ధోన్)ః అధ్యక్షా, గత నెల 23వ తేదీన కృష్ణగిరి ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగి సోమన్న అనే అతన్ని బ్రహ్మానందరెడ్డి అనే అతను పంచాయితీ ఉంది రమ్మని చెప్పి జీప్‌లో ఎక్కించుకొని సరిగులపాడు నారాయణ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లాడు. తీసుకువెళ్లేటప్పుడు అతని భార్యకు కూతురికి ఫోన్ చేశాడు. నన్ను పలానా వాళ్లు ఫలానా దగ్గరకు తీసుకువెళ్లుతున్నారు మూడు రోజుల తర్వాత వచ్చి కలుస్తానని చెప్పాడు. మూడు రోజులు వెయిట్ చేసి భార్యా పిల్లలు కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇట్లా నా భర్తను అతను తీసుకువెళ్లాడు ఇంత వరకు ఇంటికి రాలేదు. మాకు ఫోన్లు వచ్చాయి, వస్తానని చెప్పాడు కానీ రాలేదని చెబితే, ఆ సబ్ ఇన్స్‌పెక్టర్, ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అది కిడ్నాప్ కేసు క్రింద నమోదు చేయకుండా డైవర్ట్ చేసి కేవలం మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. మిస్సింగ్ కేసు క్రింద నమోదు చేసిన తర్వాత, దాదాపు నెల రోజులు పూర్తయినా అతని జాడ ఇంత వరకు తెలియలేదు. దీనికి కారణం ఏమంటే నేను ఒకసారి విజిలెన్స్ వారికి ఒక రిపోర్ట్ రాశాను. ఈ బ్రహ్మానందరెడ్డి అనే అతను కృష్ణగిరి ప్రాథమిక సహకార సంఘానికి సెక్రటరిగా ఉన్నాడు. దాదాపు రూ.30,00,000 ఫ్రాడ్ చేశాడు. అది కూడా కె.ఇ.కృష్ణమూర్తి సర్వే నంబర్‌లో బినామీ లోన్స్ ఇప్పించాడు. మా కుటుంబ సభ్యుల అందరి పేర్ల మీద ఉన్న సర్వే నంబర్లతో బినామీ లోన్స్‌ను ఇప్పించాడు. దీని మీద పూర్తిగా ఎంక్వైరీ చేయండని అక్కడ ఉన్న రీజనల్ విజిలెన్స్ వారికి రిపోర్ట్ ఇస్తే, ఆ రిపోర్ట్‌కి భయపడి అతను రికార్డులన్నీ సోమన్నను తీసుకొని రమ్మని చెప్పు అని క్లర్క్‌కి చెప్పడం, సోమన్న తీసుకొని వెళ్లడం జరిగింది.

ఉ.11.10

రికార్డులను తీసుకొని వెళ్లిన తర్వాత అతని భార్య, పిల్లలు హోం మినిస్టర్ గారిని కలవడంతోబాటు మానవ హక్కుల కమీషన్‌కు కూడా రిపోర్ట్ చేసినప్పటికీ ఇప్పటివరకూ అతని జాడ తెలియలేదు. నా భయం ఏమిటంటే బహుశా అతన్ని మర్డర్ చేసి ఉంటారు లేదంటే దాచిపెట్టి ఉంటారు లేదంటే నేను విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినందున అతన్ని మళ్లీ హాజరు పర్చాల్సిఉంటుందని అనుకుంటున్నారేమో నాకైతే తెలియదు కానీ వాళ్లు మళ్లీ ఎస్పీని కూడా కలిస్తే వారు కూడా సంబంధింత ఇష్యూ గురించి మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఇచ్చిన ప్రెస్ స్టేట్‌మెంట్ ఏమిటంటే అతని సెల్‌ఫోన్ హైదరాబాదులో దొరికిందని, అతని ఏటిఎం కార్డును ఉపయోగించి కర్నూల్‌లో రూ.40,000/- డ్రా చేశారని అన్నారు. ఇది వాస్తవానికి చాలా విరుద్ధంగా ఉన్నది. అతని భార్యనే స్వయంగా చెప్పిందేమిటంటే ఆమె మరిది ఏటిఎం కార్డును ఉపయోగించి రూ.40,000/- డ్రా చేశాడు, నా భర్త డ్రా చెయ్యలేదని చెప్పింది. అంతే కాకుండా ఒకవేళ అతని సెల్‌ఫోన్ మిస్ అయితే ఏదైనా పబ్లిక్ బూత్ నుంచి అతని భార్యతో కాని బంధువులతో కాని మాట్లాడేవాడు కదా? ఇది కేవలం మిస్సింగ్ కేసుగా డీల్ చేయడానికే సంబంధిత పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. ఇది మిస్‌చీఫ్ ఆఫ్ సి.ఐ ఆఫ్ కోడుమూరు అని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. కాబట్టి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీమోహన్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి.కరుణాకర్ రెడ్డి (తిరుపతి)ః అధ్యక్షా, నూరు కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవం సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువే స్వయంభువుగా వెలసినటువంటి పుణ్యక్షేత్రమైన తిరుపతిలో మంచినీటి సమస్య విపరీతంగా ఉన్నది. డ్రైనేజీలను సరిగా నిర్వహించకపోవడం వల్ల తిరుపతిలో దాదాపు 42 కాలనీలు మురికివాడలతో అల్లాడుతున్నాయి. ముఖ్యంగా తిరుపతి నగర శివారు ప్రాంతాలైన ముత్యాలరెడ్డిపల్లి, రాజీవ్‌నగర్ పంచాయతీలలో దాదాపు ఇరవై రోజులకొకసారి కూడా త్రాగునీరు సరఫరా చెయ్యడం లేదు. అప్పటి ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు దాదాపు రూ.450 కోట్లు తిరుపతి అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకూ తిరుపతి అభివృద్ధి గురించి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. తిరుపతిలో డ్రైనేజీల సమస్య కారణంగా, దోమల మందు కొట్టకపోవడం కారణంగా పదివేల మంది పైచిలుకు పేద ప్రజలు అనేక రకాలైన వ్యాధులతో రోగగ్రస్థులై ఆసుపత్రులకు వెళ్లలేక వైద్యం చేయించుకోలేక అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక మనిషికి సగటున రోజుకు 175 లీటర్ల నీటి అవసరం ఉంటే తిరుపతిలో ఒక మనిషికి నలభై, యాభై లీటర్ల నీటిని కూడా అందించడం లేదు. రోజుకు లక్ష మంది యాత్రీకులు తిరుపతి వస్తున్నందున తిరుపతి పట్టణం మీద అదనపు భారం పడుతున్నది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత నుంచి ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ఎన్నికల ముందు దాదాపు రూ.450 కోట్లు తిరుపతి అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు కాబట్టి ఆ నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. మంచినీటిని ప్రతిరోజూ సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. శివారు ప్రాంతాలైన రాజీవ్‌నగర్ పంచాయతీకి, ముత్యాలరెడ్డిపల్లికి వెంటనే తెలుగుగంగ నీటిని ఇవ్వాల్సిన కనీస బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తున్నది.

శ్రీ కె.పార్థసారథి (ప్రాథమిక విద్యా శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ.సురేశ్ (ఎర్రగొండపాలెం)ః అధ్యక్షా, ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి వెలుగొండ ప్రాజెక్టు నుంచి తీగలేరు కెనాల్ ద్వారా 62,000 ఎకరాలకు త్రాగునీరు అందించే పనులు చేపట్టడం జరిగింది. ఇందులో టి-5 అలైన్‌మెంట్ కింద పుల్లలచెరువు మండలంలో 1100 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామని ఉన్నప్పటికీ అగ్రిమెంటులో కాంట్రాక్టులు మాత్రం గుత్తేదార్లకు అనుకూలంగా పనులు తక్కువవుతాయని హై క్వాలిటీలను వదిలేసి లో క్వాలిటీలను తీసుకుపోతూ కనీసం 3,000 ఎకరాల ఆయకట్టుకు కూడా నీటిని అందించలేకపోతున్నది. కాబట్టి టి-5 అలైన్‌మెంటు సుమారు అయిదు గ్రామాలకు 3,000 ఎకరాలకు అదనపు ఆయకట్టు రావడానికి అవకాశమున్నది కాబట్టి రీ-అలైన్‌మెంటు చేయాలని భారీ నీటిపారుదలశాఖ మంత్రి గారు చెప్పడం జరిగింది. ఎస్టిమేట్లు ఇంకా తయారు చెయ్యలేదు. సర్వే జరిగిన తర్వాత ప్రకాశం జిల్లా ఎస్.ఇ గారు గానీ, వెలుగొండ ప్రాజెక్టు సి.ఇ గారు గానీ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా ఇప్పటివరకూ ఆదేశాలివ్వలేదు కాబట్టి వెంటనే ఆదేశాలివ్వాల్సిందిగా కోరుతున్నాను. గుత్తేదార్లు కూడా పనులు టేకప్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ కె.పార్థసారథిఃఅధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI (Chandryanagutta): Hon'ble Speaker Sir, the issue which I am raising is the harassment of the Muslim youth in the State of Andhra Pradesh by the police. If you remember, in this House when the demand was made by the major political parties for the withdrawal of all the cases booked against the Telangana agitators and the united Andhra agitators, at that time, my party MIM had raised in this House to withdraw all the cases put against the Telangana and the united Andhra agitators. On the same line, the cases booked against the Muslim youth and the students in particular when the communal riots had taken place should be studied and also be withdrawn.

If you remember, the Hon'ble Chief Minister has given an assurance that the cases on the first time offenders would be withdrawn. We have made a request that the cases on the first time offenders should be withdrawn and also the rowdy sheets and history sheets opened against them should also be withdrawn. If they are regular offenders, action can be taken against them. The Chief Minister had given an assurance that in the Mecca Masjid blast case, many youth were arrested and later on, they were released. The cases filed against them, were not withdrawn till now.

صاحب! وہ لوگ کورٹ سے باعزت بری ہوئے، لیکن آج تک بھی ان کے کیسوں کو withdraw نہیں کیا گیا ہے۔

I will give you an example. 10 were arrested. Because of the MIM intervention, they were given character certificate also. They were also given compensation in view of the court judgment declaring them that they were innocent. Cases were booked against 15, 10 were arrested and 5 were not arrested and the police shown them as absconders. They are being harassed. The youth found to be innocent, are called by the Hyderabad Police and they are being harassed using 3rd degree methods. They were shown in the Dilsukhnagar blast case also.

صاحب! میں آپ کے ذریعہ حکومت کو یاد دلانا چاہوں گا کہ ہوم منسٹر صاحبہ کی جانب سے جو میٹنگ بلائی گئی تھی، اس میں وعدہ کیا گیا تھا کہ فرقہ وارانہ فسادات کے سلسلہ کے ہسٹری شیٹس اور روڈی شیٹس واپس لیں گے، اور مکہ مسجد بم دھماکوں کے سلسلہ میں بےقصور مسلمان بچوں کے کیسوں کو withdraw کریں گے، لیکن یہ آج تک بھی نہیں ہوا۔ میں حکومت سے کہنا چاہتا ہوں کہ آپ نے مسلمانوں کے ساتھ جو وعدہ کیا تھا، اس کو پورا کیجئے۔ آپ کو جتنے بھی کیسس کرنا ہو، میرے خلاف کیجئے، کوئی فرق پڑنے والا نہیں ہے، لیکن بےقصور مسلمان بچوں پر زیادتی مت کیجئے، ان پر دلسکھ نگر اور مکہ مسجد بم دھماکوں کے نام پر روزانہ زیادتی ہو رہی ہے۔ میری درخواست ہے کہ آپ ان کے کیسوں کو واپس لیجئے اور ان کے ہسٹری شیٹس اور روڈی شیٹس بند کیجئے۔ شکریہ۔

శ్రీ కె.పార్థసారథిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.20

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈరోజు సడక్ బంద్ గురించి ముందే టిజెఏసి వాళ్లు ప్రభుత్వానికి అనుమతి ఇవ్వమని లెటర్ పెట్టుకున్నారు. మీరు అనుమతి ఇవ్వలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా కూడా అనేక తరహాల్లో ఉద్యమాలు చేయవచ్చు. కానీ ఈ రకంగా అరెస్టు చేయడం సరైంది కాదు. రెండవది తొమ్మిది సంవత్సరాల నుంచి ఈ తెలంగాణా సమస్య మన రాష్ట్రంలో నలుగుతున్న సమస్య. రాజకీయ అనిశ్చిత పరిస్థితి అనేది ఏర్పడి ప్రభుత్వ పాలనా వ్యవహారాలు నడవకుండా ఆటంకం జరగడం కానీ, మన శాసన సభా కార్యక్రమాలు నడవకుండా ఆటంకం ఏర్పడటం కానివ్వండి వీటన్నింటికీ ఇదే సమస్య మన ముందుకు వస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ. ఈ అంశంపై ఎందుకు ఒక స్పష్టమైన వైఖరి తీసుకోలేకపోతున్నారు. సిగ్గు పడాలి. ఈ తెలంగాణా సమస్యపై తేల్చి చెప్పడానికి ఎందుకు భయపడుతున్నారు? ఇది అవకాశవాద రాజకీయం తప్ప ఇంకొకటి కాదు. మీరు అవకాశవాదంగా వ్యవహరిస్తూ, ఎప్పటికప్పుడు కాలయాపన చేస్తూ, కమిటీల మీద కమిటీలు వేసి, రిపోర్టుల మీద రిపోర్టులు తెప్పించుకుని చివరకు కేంద్రం హోం మంత్రి గారు "నెల రోజుల్లో ఈ సమస్యను తేలుస్తాము మళ్లీ ఈ సమస్య ఉండదు" అని అఖిలపక్ష సమావేశంలో హామీ ఇచ్చారు. కానీ తరువాత నేను అలా అనలేదని దాటవేయడం జరిగింది. సార్, తెలంగాణా సమస్యపైన స్పష్టమైన వైఖరి అవలంబించకుండా, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ తేల్చకపోతే ఈ రాష్ట్రంలో ఏదీ ముందుకు పోయే పరిస్థితి ఉండదు. శాసన సభను నడపలేకపోతున్నారు. ప్రభుత్వాన్ని నడపలేకపోతున్నారు. మంత్రులూ, ఎంఎల్ఏలు ప్రాంతాల వారీగా విడిపోయి వాదించుకునే పరిస్థితి వస్తున్నది. కాబట్టి ఇప్పటికైనా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. సార్, యునానిమస్‌గా అందరం కలిసి ఈ సమస్య పైన ఒక నిర్ణయం ప్రకటించండి అని తీర్మానం చేసి ఢిల్లీకి పంపిద్దాం. దానికన్నా ముందుకు రండి. మీ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియజేయండి. అరెస్టులు చేసిన వాళ్లను కూడా విడుదల చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.పార్థ సారధిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

(ఈ సందర్భంలో తెలంగాణాకు చెందిన టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "అక్రమ అరెస్టులను వెంటనే నిలిపి వేయాలి", "అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో మీరు ఈ విధంగా ప్రవర్తించకూడదు. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. This is not proper. మీరు మీ అవకాశాన్ని ఉపయోగించుకుని మిగతా సభ్యులకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా? Please go back. సభ్యులు వాళ్ల నియోజక వర్గాల్లో ఉన్న సమస్యలను వాళ్లు చెప్పుకుంటారు.

(నినాదాలు కొనసాగింపు)

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల)ః అధ్యక్షా, జీరో అవర్ అంటే ఏమిటో, దాని నిబంధనలు ఏమిటో ఈ సమస్యను ప్రస్తావించాల్సిన అవసరం ఉందా, లేదా అనే విషయాల గురించి, రూల్సు గురించి సభ్యులకు చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జీరో అవర్ పేరుతో ఈనాడు ఏదైతే చట్టానికి వ్యతిరేకంగా, నిబంధనలకు వ్యతిరేకంగా చేస్తున్న సడక్ బంద్, ప్రజలకు అసౌకర్యాన్ని కలుగు చేస్తున్న ఈ బంద్ కార్యక్రమాన్ని ఈ సభలో ప్రస్తావించడం ఎంత వరకు సబబు అనే విషయాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ, రోజూ బంద్ చేస్తుంటే ప్రజలను హింస పెడుతుంటే చూస్తూ ఊరుకుంటే ఇది ప్రభుత్వ అసమర్థత క్రిందకు వస్తుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం చేసే చర్యలన్నీ

సక్రమమైనవి. చట్టబద్ధమైనవనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ప్రతీ వాళ్లు తెలంగాణా సమస్య గురించి మాట్లాడుతున్నారు. అనేక రకమైన అసత్యమైన వార్తల గురించి శాసన సభలో చెబుతున్నప్పటికీ దీన్ని గురించి

(పోడియం వద్దనున్న తెలంగాణా టిడిపి సభ్యులు "జై తెలంగాణా" అని నినాదాలు చేయసాగారు)

పట్టించుకోవలసిన అవసరం లేదు అనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. తీర్మానం చేయాలంటున్నారు. చట్ట ప్రకారం, లా ప్రకారం, కానిస్టిట్యూషన్ ప్రకారం తీర్మానం ఎప్పుడు చేయాలి? కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి. ఈ సభలో రోజూ తెలంగాణా తీర్మానం పెట్టండి లేదా తెలంగాణా ప్రకటించండి అనే మాటలు చెప్పడం సబబు కాదు. గతంలో ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ఈ అంశం కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్నది, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం అయిన తరువాత అప్పుడు శాసన సభ అభిప్రాయం తెలియజేస్తుంది. అప్పుడు తీర్మానం పెట్టాలి గానీ రోజూ అసెంబ్లీ కార్యక్రమాలను స్తంభింప చేస్తూ తీర్మానం పెట్టండి అని చెప్పడం పద్ధతి కాదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగా శాసన సభా సమయాన్ని వృధా చేయడం కరెక్ట్ కాదని అందరికీ మనవి చేస్తున్నాను.

(నినాదాల కొనసాగింపు)

సడక్ బంద్ అంటే ఇతర ప్రాంతాల వాళ్లను గానీ, ఇతరులను గానీ మూవ్‌మెంటు లేకుండా అడ్డుకోవడం సబబా అని అడుగుతున్నాను. బంద్‌లు చేయడం తప్పు చట్టానికి విరుద్ధం, న్యాయానికి విరుద్ధం దీన్ని మానుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిన విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడతారో, చట్టానికి వ్యతిరేకంగా నడచుకుంటారో వాళ్ల మీద చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఏదేమైనప్పటికీ శాంతియుతంగా అంటున్నారు గానీ శాంతియుత వాతావరణం కనబడటం లేదు కాబట్టి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతీ రోజూ ఈ విధంగా సభా కార్యక్రమాలు జరగనీయకుండా చేయడం పద్ధతి కాదనే మాటను మనవి చేస్తున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా, విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

(''అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి'' – నినాదాల కొనసాగింపు)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లి): అధ్యక్షా, ఈరోజు తెలంగాణా ప్రాంతములో ఉన్న ప్రజలు తెలంగాణా రాష్ట్రాన్ని కోరుకుంటున్నారని అనేక సందర్భాల్లో చెప్పాం. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే సడక్ బంద్ పైన కొన్ని కోర్టుల ఆంక్షలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం సడక్ బంద్‌కు అనుమతి ఇవ్వకపోయినా ఈరోజు శాంతియుతంగా జరుపుకునే కార్యక్రమాలు జరుపుకోవాలి. ఈరోజు తెలంగాణా ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే తేల్చాల్సిన అవసరం ఉంది. తెలంగాణాలో ప్రజలందరూ అనేక సందర్భాల్లో తెలంగాణాను కోరుకుంటున్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా, ఈ సభ ద్వారా కోరుతున్నాను. ఇంతకు ముందు పెద్దలు దయాకరరావు గారు మాట్లాడుతూ పెద్దలు ముఖ్యమంత్రి గారు తెలంగాణాకు వ్యతిరేకంగా నిధులివ్వను అనే మాటన్నారని చెప్పారు. వారు ఆ రకంగా అనలేదు. ఒక శాసన సభ్యుడు ***  అనే పదజాలం వాడారు కాబట్టి "ఆ రకంగా మాట్లాడకూడదు, మీరు

*** Expunged as ordered by the Chair

ఆ రకంగా మాట్లాడితే ఇవ్వను" అన్నారు. ఈ మాటను ఒక వ్యక్తికి సంబంధించిన మాట అని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. రాజకీయం అనేది ప్రతీ సందర్భంలో చేయకూడదు. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు అప్పీల్ చేసిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే భావనతో ఉన్నది. ఈ విషయాలన్నీ జీరో అవర్‌లో కేవలం అబ్‌జెక్షన్ కొరకే చెప్పాయి తప్ప ఈ విషయాలకు సమాధానం రాదనే విషయాన్ని గౌరవ సభ్యులు అర్థం చేసుకుని సభను సజావుగా నడిపేందుకు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. విజయ ప్రసాద్ (విశాఖపట్టణం-వెస్ట్): అధ్యక్షా, విశాఖపట్టణంలో అతి ప్రాముఖ్యం కలిగిన హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ కర్మాగారం 1976 వ సంవత్సరంలో ప్రారంభం చేయడం జరిగింది. అయితే అది లాభాలతో ఉన్నటు వంటి పరిశ్రమ. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో 2002వ సంవత్సరంలో డిజిన్వెస్ట్‌మెంటుకి "వేగంతా గ్రూపు"కి 61 శాతం ఇన్వెస్ట్‌మెంటు షేర్లను ఇవ్వడం జరిగింది. అయితే ఆరోజు 950 మంది కార్మికులు పని చేస్తున్న పరిస్థితుల్లో.....

(పోడియం వద్ద టిడిపి సభ్యుల నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: Raju garu, Please call back your Members.

శ్రీ ఎం. విజయ ప్రసాద్: అధ్యక్షా, 950 మంది కార్మికులు పనిచేస్తున్న వారికి విఆర్‌ఎస్‌లు ఇచ్చి నేటికి 318 మందిని దించడం జరిగింది. అప్పట్లో సంవత్సరానికి 26,000 మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ జరిగితే ఇప్పుడు 58,000 మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ జరుగుతోంది. అయినా నేటికి 13 నెలలుగా ఆ కర్మాగారాన్ని బంద్ చేసి కార్మికులను ఇబ్బంది పెట్టి మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కేంద్ర మంత్రి పురందరేశ్వరి గారితో, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వారికి మూడు నెలల జీతాలు ఇప్పించేటట్లు చేసాం. ఇప్పుడు 266 మందిని ఇల్లీగల్‌గా జార్ఖండ్, జోధ్‌పూర్, ఉత్తరాంచల్ లాంటి ప్రాంతాలకు పంపి వాళ్లను డెప్యుటేషన్ పేరు మీద వేధిస్తున్నారు. దీని మీద తక్షణమే ముఖ్యమంత్రి గారు చొరవ చూపించి కార్మికులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ వట్టి వసంత కుమార్ (పర్యాటక మరియు సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. తగు సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ. 11.30

( స్పీకర్ పోడియం వద్దనున్న తెలంగాణా తెలుగుదేశం పార్టీ సభ్యులు " అక్రమ అరెస్టులను ఆపాలి" "అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి" అంటు నినాదాలు చేయ సాగారు.)

మిస్టర్ స్పీకర్ : ఇతర సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి. మీరు ఇట్లా చేస్తే ఎట్లా ? What is this? Raju garu, please inform the Members.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ : మీ సమయాన్ని మీరు ఉపయోగించుకున్నారు. ఇతర సభ్యులకు సమయం ఇవ్వాలి కదా?

(నినాదాల కొనసాగింపు – సభకు అంతరాయం)

MR. SPEAKER: Raju garu, please call back your Members. It is unfair. It is very unfortunate. It is very unfortunate.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ సమయాన్ని మీరు ఉపయోగించుకున్నారు. జీరో అవర్‌లో ఇతర సభ్యులకు అవకాశం ఇవ్వవద్దా? దయచేసి కూర్చోండి.

(స్పీకర్ పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం సభ్యులు " అక్రమ అరెస్ట్‌లను వెంటనే ఆపాలి. "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి" ''స్పీకర్ గారు సహకరించాలి.'' అంటూ నినాదాలు కొనసాగించారు.)

MR. SPEAKER: The House is adjourned for half an hour.

(The House then adjourned at 11.31 A.M.)

మ.12.20

(విరామనంతరం సభ మ.12.26 గంటలకు సమావేశమైనది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

## సభా కార్యక్రమము
## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

MR. DEPUTY SPEAKER : Let us take up discussion on the Motion of Thanks to the Governor's Address.

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ-రూరల్)ః అధ్యక్షా, గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి, గతంలో ఎప్పుడూలేని విధంగా సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు, పెద్దఎత్తున కృషి చేస్తోంది. ఈ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్య తరగతి వర్గాలకు, ఇతర అన్ని వర్గాలకు కూడా పెద్ద ఎత్తున మేలు జరిగే విధంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని నిరాటంకంగా అమలు చేస్తున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ఒక్క నిముషం కన్నబాబు గారు, ఛీఫ్ విప్ గారూ, బయట ఉన్న మంత్రులను సభలోపలికి వచ్చేటట్లుగా చూడండి.

శ్రీ కె. కన్నబాబు ః ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, స్వప్రయోజనాల కోసమో, స్వలాభాపేక్ష కోసమో కాకుండా కేవలం పేద ప్రజల కోసం, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ఇది. కొన్ని రోజుల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి సభా విశ్వాసం పొందిన సంగతి తమకు తెలిసిన విషయమే. ఎంతమంది ప్రయత్నం చేసినప్పటికీ చరిత్రలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఎప్పుడూ కూలిపోలేదు. మేము కాంగ్రెస్ సభ్యులం. వారికేమైనా అనుమానాలుంటే మేము మరొక సారి నివృత్తి చేస్తున్నాం. ఈ పార్టీలో ఉంటూనే, ఈ పార్టీని కొంత మంది దగా చేసి వెళ్లిపోయారు, మేము ప్రజారాజ్యం పార్టీనుంచి వచ్చి, మా పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచాము.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ కె. కన్నబాబు ః అధ్యక్షా వీళ్లని కంట్రోల్ చేయండి.

MR. DEPUTY SPEAKER: You please go on.

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, వాళ్లని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోమనండి. ప్రభుత్వం గురించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సభ్యులకు గుర్తు చేసే ప్రయత్నం చేస్తున్నాను.

(చాలా సార్లు చెప్పారు కదా అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి వినపడింది)

ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నది. అందులో నుంచి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ని అమలుపరచి దేశానికే ఆదర్శంగా నిలిచినందుకు ఈ ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్ కుమార్రెడ్డి గారిని, వారి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నరసింహ గారి నాయకత్వంలో చేసిన ఈ చట్టానికి సంబంధించి వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. సదరు చట్టం భవిష్యత్లో ఈ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి రూపురేఖలనే మార్చేయబోతోందని చెప్పడానికి నేనేమాత్రం సందేహించడం లేదు. అలాంటి ఒక చారిత్రాత్మకమైనటువంటి చట్టం రూపుదిద్దుకోవడంపై సభ్యులందరూ పదే పదే చెప్పుకోవాలి అధ్యక్షా. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. ప్రతిపక్ష సభ్యులు కూడా ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ చట్టం వలన ప్రజలకు కలిగే మేలును వివరించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ కొత్త చట్టం అమల్లోకి వచ్చాక, సదరు చట్టానికి కేటాయించిన నిధులను దారి మళ్లించడానికి గాను, ఖర్చు చేయకుండా, మురిగిపోనీయకుండా చేయడానికి పూర్తి అవకాశం వచ్చింది అధ్యక్షా. ఇలాంటి సబ్ప్లాన్ను అమలుచేయడం ద్వారా భవిష్యత్లో ఇంకా ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో, ఎక్కడైతే నిజంగా నిరాదరణకు గురైన ప్రాంతాలు ఉన్నాయో గుర్తించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఒక అవకాశం వచ్చింది.

అధ్యక్షా, అంతే కాకుండా రైతాంగం గురించి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇన్పుట్ సబ్సిడి విషయానికి వస్తే నిజంగా రాష్ట్రంలోని రైతాంగం ముఖ్యమంత్రి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారికి రుణపడి ఉంది. గతంలో వారికి ఏదైనా ఒక కష్టం వచ్చినప్పుడు ఏదో కంటి తుడుపుగా కొన్ని నిధులు విదిల్చే అవకాశం

ఉండేది. ఇన్‌పుట్ సబ్సిడి విషయానికొస్తే గతంలో తెలుగుదేశం పార్టీ హయాం నుంచి ఇప్పటి వరకు ఏమేమి చర్యలు తీసుకున్నారనే విషయాలను చెప్పాల్సి వస్తుంది.

అధ్యక్షా, 1999వ సంవత్సరంలో ఒక హెక్టారుకు కేవలం రూ.1250 లను మాత్రమే ఇచ్చేవారు. 2004వ సంవత్సరంలో రూ.1500 లకు, 2005వ సంత్సరంలో రూ.1875 లకు, 2007వ సంవత్సరానికి రూ.2250 లకు చేరితే, ఈ రోజున 2013వ సంవత్సరానికి, చారిత్రాత్మకంగా శ్రీ ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండుసార్లు పెంచి హెక్టారుకు రూ.10,000 లకు చేశారు. ఆ విధంగా చేయడమనేది ముఖ్యంగా ఈ రైతాంగం నష్టపోయిన సమయంలో వారికి ఊరట కలిగించే ఒక గొప్ప నిర్ణయమని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ మధ్య ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు బహుశా సభ్యులకు కూడా తెలియడం లేదు. ఈ ప్రభుత్వ వైఫల్యం ఏదైయినా ఉందంటే అది "చేసిన పనిని చెప్పుకోలేకపోవడమే వైఫల్యం" అని నేను చెబుతాను అధ్యక్షా. ఎంత గొప్ప కార్యక్రమాలు చేసినా సరైన ప్రచారం చేసుకోకపోవడమనేది దురదృష్టం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఆక్వాకల్చర్‌కి నాలా మినహాయింపు ఇచ్చారు. దీని వల్ల ఆక్వా రైతులకు ప్రతి యేటా రూ.120 కోట్లు పన్నుల రూపేణా రాయితీ లభిస్తుంది. అంతే కాదు అధ్యక్షా, నాలాకు సంబంధించిన బకాయిలు రూ. 458 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో రద్దు చేసింది. చాలా మందికి ఈ విషయం తెలియకపోవచ్చని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, దీంతోబాటు పౌల్ట్రీ రైతాంగానికి మేలు చేసే విధంగా కోడి గుడ్లు, చికెన్ పైన ప్రతి సంవత్సరం విధించే మార్కెట్ సెస్‌ను పూర్తిగా తొలగించి వారికి ప్రతి సంవత్సరం రూ.50 కోట్లు రాయితీ వచ్చే విధంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది.

అధ్యక్షా, అదే విధంగా ఆయిల్ పామ్ గురించి చెప్పాలంటే మెట్ట ప్రాంతంలో పెద్ద ఎత్తున ఈ రోజున రైతాంగం సాగు చేస్తుంది. సదరు ఆయిల్ పామ్ సాగు వలన చివరకు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆదా చేసే పరిస్థితి ఉంది. దానికి సంబంధించి ఈ మధ్య కాలంలో ఆయిల్ పామ్ మీద వ్యాట్‌ని కూడా మన ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు రద్దు చేశారు. దీని వలన ప్రతి సంవత్సరం సుమారు రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్లు రైతాంగానికి మేలు చేసే పరిస్థితి వచ్చిందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతాంగానికి ఏ విధమైనటువంటి సహాయం చేయలేకపోయిందని అన్నారు. అధ్యక్షా, రైతాంగం ఎవరి పక్షాన నిలబడి ఉందనే దానికి, ఇటీవల జరిగిన సహకార ఎన్నికలే నిదర్శనం. 2012-13లో పంట రుణాల క్రింద రూ.42000 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.52000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.

అధ్యక్షా, సీడ్ సబ్సిడీ క్రింద 15 లక్షల క్వింటాళ్ల సీడ్ మంజూరు చేస్తే రూ.350 కోట్ల సబ్సిడీ ఇచ్చారు. వ్యవసాయానికి గతంలో ఏనాడు లేని విధంగా ఈ రోజు రైతాంగానికి మేలు జరిగే విధంగా ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి ముందుకు వెళుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యానికి రూ.1500 ల మద్ధతు ధరను ప్రకటించింది. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర కన్నా ఎక్కువ. రైతాంగానికి మార్కెటింగ్‌కు సంబంధించి ఎలాంటి సపోర్టు అందచేస్తుందనే విషయాన్ని మనమిక్కడ అర్థం చేసుకోవాలి అధ్యక్షా. అంతేకాదు

అధ్యక్షా, గత ఎనిమిది సంవత్సరాల నుంచి చూస్తే కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్ధతు ధర కన్నా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మద్ధతు ధర ప్రకటించే విషయంలో రైతాంగానికి అండగా నిలుస్తూ వచ్చిందని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, 1999వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు రూ.520 ల నుంచి రూ.590 లు ఇచ్చేవారు. అంటే అయిదేళ్ల కాలంలో కేవలం రూ.70 లు మాత్రమే పెంచితే, కేంద్ర ప్రభుత్వం 2004 వ సంవత్సరం నుంచి దానిని రూ.1280 ల వరకు తీసుకువచ్చిందనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఒపెన్ జనరల్ లైసెన్స్ విధానం ద్వారా దేశం మొత్తం మీద 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిస్తే ఈ ఒక్క రాష్ట్రానికి సంబంధించే 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి మన గౌరవ ముఖ్య మంత్రి గారు అనుమతి వచ్చేలా కృషి చేశారు. అధ్యక్షా, ఇవన్నీ ఈ రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాలని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతు కోసం, రైతు పక్షపాతంగా పనిచేస్తున్న ప్రభుత్వం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇంకా మరిన్ని రాయితీలిచ్చి రైతాంగానికి అండగా నిలబడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.

(ఈ సందర్భంలో రైతాంగానికి పక్షవాతం వచ్చేలా చేసింది కాంగ్రెస్ పార్టీయేనని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ అన్నారు)

రైతులకే పక్షవాతం వచ్చేలా చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. రైతు పక్షపాతిగా ప్రవర్తిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని మరొక్కసారి తమరి ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యులకు గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, చాలా కాలం తర్వాత చంద్రబాబునాయుడి గారికి ఇప్పుడిప్పుడే రైతుల బాధలు తెలుసుకోవడానికి బయలుదేరి వెళ్లారు. వారు తిరిగి వచ్చిన తర్వాత గాని, ఆయన ఏమి తెలుసుకున్నారనేది మనకు అర్థం కాదు అధ్యక్షా. ఏమయినా అంటే బాధ పడతారు. అన్ని సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో ఏ రోజైనా రైతుల గురించి ఆలోచించారా అధ్యక్షా?

అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం 2008వ సంవత్సరంలో ప్రారంభించినప్పటికీ బకాయిలు పేరుకుపోవడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే పరిస్థితి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో శ్రీ ఎన్. కిరణ్ కుమారెడ్డి గారు రూ.4000 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇదే కాదు అధ్యక్షా, మీకు తెలుసు స్కాలర్‌షిప్‌లను, మెస్ చార్జీలను అడగక ముందే పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారిదని తెలియచేస్తున్నాను.

మ.12.40

ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టి వాటిని సఫలీకృతం చేస్తున్నది. వాటి గురించి చెప్పాలంటే గంట సమయం చాలదు. 97 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, వడ్డీల రూపేణా ఈ ప్రభుత్వం మేలు చేసింది. ఆరు లక్షల మంది రైతులకు పది లక్షల ఎకరాల భూమిని ఆ సెక్టార్‌లోకి

తీసుకువచ్చింది. అదేకాదు. శాశ్వతంగా మౌలిక వసతులకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపట్టింది.

వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కి 748 ఎకరాల భూమి ఉంటే 448 ఎకరాలను అదనంగా ఇవ్వడం కోసం ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే కలెక్టర్ ద్వారా దీనికి సంబంధించిన నిధులు చెల్లించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖపట్టణం ఎయిర్‌పోర్ట్‌ని విస్తరించడం కోసం 491 ఎకరాలు ఇవ్వడానికి అంగీకరించారు. రాజమండ్రి, కడప ఎయిర్‌పోర్ట్‌లను అభివృద్ధి చేశారు. మొన్ననే గౌరవ సభ్యులు ఒక ప్రాంతంలో వివక్షత చూపుతున్నారని మాట్లాడారు. అన్ని ప్రాంతాలను శాశ్వతంగా, సమానంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

( తెలుగు దేశం సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడుగారు సభలో లేకపోవడం వల్ల ఆ సభ్యులకి క్రమశిక్షణ తప్పినట్లుంది. వారి నాయకులు సభలో లేనందువల్ల సభ్యులంతా వినడం లేదు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఐ.టి సెక్టార్‌కి సంబంధించి మేమే రూపశిల్పులమని, మేమే సర్వమని తెలుగుదేశం పార్టీ చెబుతూ వస్తోంది. 1997-98లో ఈ రాష్ట్రంలో 8,700 మంది ఈ ఐ.టి రంగంలో ఉద్యోగస్తులుంటే 2011-12 నాటికి 3,18,624 మంది ఈ రాష్ట్రంలో ఉన్నారు. 2004 నాటికి ఉన్న వారి సంఖ్య 1,26,000. 2004-2011 నాటికి 3,18,000 మందికి సంఖ్య పెరిగిందంటే దానిని గమనించాలి. అంతేకాకుండా ఐ.టి రంగంలోని ఎగుమతులను చూసినట్లయితే రూ.45,000 కోట్లకు పైగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. కేవలం హైదరాబాదులో మాత్రమే కాకుండా టూటైర్ పట్టణాలైన తిరుపతి, విశాఖపట్టణం, కాకినాడ, విజయవాడ, వరంగల్ మొదలైన పట్టణాల్లో ఐ.టి రంగం ద్వారా అభివృద్ధి చేసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలను అమలుచేస్తున్నారు.

( అంతరాయం )

ఎకనామిక్ సర్వే నుండే చెబుతున్నాను. అందులోని సంఖ్యలే చెబుతున్నాను. అబద్ధాలు చెప్పడం లేదు. వారినే పరిశీలించమనండి. బాగుంటుంది. ఒక సామెత ఉంది. ఇష్టంలేని భార్యని అమ్మాఅన్నా, ఓసేఅన్నా తప్పే. వారంతా నన్ను చెప్పనివ్వకుండా అడ్డుపడుతుంటే ఎలా?

తలసరి ఆదాయం గురించి చెప్పదలచాను. సభలో చాలా మంది మాట్లాడాలి. కాబట్టి క్లుప్తంగా మాట్లాడతాను. అన్ని విషయాల్లోకి వెళ్లడం లేదు. 2004-05 నుండి తలసరి ఆదాయం చెప్పదలచాను. అంతకు ముందు 9 సంవత్సరాలు రాష్ట్రంలో జరిగిన పరిపాలన అందరికి తెలిసినదే. 2004-05లో హైదరాబాదులో తలసరి ఆదాయం రూ.36,560 ఉంటే 2011 నాటికి రూ.99,706కి చేరింది. ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. కేవలం హైదరాబాదు అనే కాదు. ఆదిలాబాద్ నుండి తీసుకున్నా తెలుస్తుంది. అక్కడ 2004-05లో రూ.22,294 తలసరి ఆదాయం రూ.53,172కి చేరింది. మన రాష్ట్రంలో ఉత్తరాంధ్రలో వెనకబడిన జిల్లాల్లో శ్రీకాకుళం ముందుగా ఉంటుంది. అక్కడ 2004-05లో రూ.17,686 తలసరి ఆదాయం ఉండగా, ఈనాడు రూ.39,293కి చేరుకుంది. ప్రతి చోట అన్ని మానవ అభివృద్ధి సూచికలు పెరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎన్నో పథకాలు ఈ అభివృద్ధికి దోహదపడ్డాయి. రాష్ట్రాభివృద్ధికి దారి తీసాయి.

2009 నుండి ప్రభుత్వంలో ఎన్నో ఒడిదుడుకులు, ఇబ్బందులు, కష్టాలు, బంద్‌లూ, హర్‌తాళ్లు ప్రతి రోజూ ఏదో ఒక ఇబ్బంది ఉన్నా ప్రభుత్వం తాను అనుకున్నది సాధించే విధంగా ముందుకు వెళుతోంది. అభివృద్ధిని శాశ్వత పద్ధతిలో ముందుకు తీసుకువెళుతోంది. నేను చాలా క్లుప్తంగా మాట్లాడుతున్నాను. చాలా మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుండి మాట్లాడవలసి ఉంది. ముఖ్య విషయాలు మాత్రమే ప్రస్తావించదలచాను.

( అంతరాయం )

తెలుగుదేశం పార్టీని, చంద్రబాబునాయుడు గారిని విమర్శిస్తూ ఉంటేనే ఆ పార్టీ వారికి ఆనందం. ఆ దిశగా నేను మాట్లాడడం లేదు. కాబట్టి వారికి నచ్చడం లేదు.

( అంతరాయం )

చంద్రబాబునాయుడుగారిని ఏమీ అనలేకపోతున్నాము. వారు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు....

( అంతరాయం )

వారిని నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రనే పోషించమనండి. ఆ పార్టీ సభ్యులు సభలో ఇబ్బందులు సృష్టించాలనే ఆలోచనతోనే వచ్చారు. నేను ఎక్కువగా మాట్లాడడం లేదు. మొన్ననే అవిశ్వాస తీర్మానం రోజు చాలా విషయాలు చెప్పాను. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు నేను చెప్పాను. వాటి గురించి ఇప్పుడు చెప్పడం లేదు.

( అంతరాయం )

చివరగా ఒక విషయం చెప్పదలచాను. తెలుగుదేశం వారు ఇదే విధంగా కొంచెం ఇంకా అనుభవం సంపాదించి 2014వ సంవత్సరానికి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషించాలని ఆకాంక్షిస్తూ, 2014 తరువాత ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషించాలని కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. అనిల్‌కుమార్ (బాల్కొండ): అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. అందుకుగాను ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ముందుగా మాట్లాడిన కన్నబాబుగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకుగాను తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

( అంతరాయం )

ముందుగా రాష్ట్ర ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగం మరుసటి రోజే గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఉండాలి. ఆ రోజు ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ఎదుర్కోవడం జరిగింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) : అధ్యక్షా, కన్నబాబు గారు మాట్లాడుతూ పదే పదే చంద్రబాబునాయుడు గారి గురించి మాట్లాడడం జరిగింది. ఆయన వ్యవసాయదారులకు ఏమీ చేయలేదు,

ఆదాయం పెరగలేదని చెప్పారు.  2004వ సంవత్సరంలో ఉన్న ఆదాయం ఎంత?  2011 నుండి 2013 వరకూ ఆదాయం ఎంత?  ఆ రోజు భారత దేశం ఏ స్థానంలో ఉంది పరిశీలించాలి.  అప్పుడు మన ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది.  ఈ రోజు 23వ స్థానంలో ఉంది.  ఏదో గొప్పగా చేసామని అంటున్నారు.  మేము ప్రధాన ప్రతిపక్షంగా ఉండాలని వారు కోరుతున్నారు.  వారికి డిపాజిట్ కూడా రాదని నేను అంటున్నాను.

శ్రీ ఇ.  అనిల్‌కుమార్ :   అధ్యక్షా, ఈ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్న తరువాతనే మాట్లాడడం జరుగుతోంది.  అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టారు.

మ.12.50

ఈ సభలోఉన్న ఒకటి, రెండు విపక్ష పార్టీలు ప్రజా సమస్యలను మరచి, ఒక పార్టీనేమో తెలంగాణా అంటూ తిరిగే పార్టీ. మరో పార్టీనేమో 'తెలంగాణా కావాలా, తెలంగాణా వద్దా అని అటూ, ఇటూ తేల్చుకోలేని పార్టీ'. సిద్ధాంతాల పరంగా విరుద్ధంగా ఉన్న ఆ రెండు పార్టీలు కలిసి స్వలాభం కోసం, స్వార్థ రాజకీయాల కోసం, అధికార దాహం కోసం, చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని కూల్చడానికి విశ్వ ప్రయత్నాలు చేశాయి. ఈ నిండు సభలో వారు పెట్టిన అవిశ్వాస తీర్మానం విశ్వాసం కోల్పోయిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.  అర్థం లేని అవిశ్వాస తీర్మానం పెట్టి వారు అభాసుపాలయ్యారు.  అసలు అవిశ్వాసం ఎవరిపై పెట్టారూ, అసలెవరెవరు విమర్శించుకొన్నారో రాష్ట్ర ప్రజానీకమంతా ఆ రోజు చూశారు.

(అంతరాయం)

అది అర్థం లేని అవిశ్వాస తీర్మానం అధ్యక్షా. ఇక్కడ అవిశ్వాస తీర్మానం పెట్టి ఈ సభలో ప్రజా సమస్యలపై చర్చించాల్సి ఉంటుంది. ప్రజలకు ఉన్న సమస్యలపై ఇక్కడ అర్థవంతంగా చర్చించుకోవాలి. కానీ,  ఆ రోజు అవిశ్వాసం ఎందుకు పెట్టారో వారికే అర్థం కాలేదు. వీరు అవిశ్వాసం ఎందుకు పెట్టినట్లు?  దేశంలో ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్‌కి చట్ట బద్ధత కల్పించిన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచినందుకు అవిశ్వాస తీర్మానం పెట్టారా?  లేక మహిళా సాధికారికత సాధించడానికి మహిళా సంఘాల సభ్యుల నుండి దళిత వర్గానికి చెందిన ఒక మహిళను ఎం.ఎల్.సి. గా ఎంపిక చేసినందుకు ఈ అవిశ్వాస తీర్మానం పెట్టారా' అని వారిని అడుగుతున్నాను.  అభివృద్ధి పథంలోకి మహిళలను తీసుకువెళ్లడానికి, పురుషాధిక్యత కల ప్రపంచంలో అసమానతలను తొలగించేందుకు మహిళలకు ఈ ప్రభుత్వం వడ్డీ లేని ఋణాలను ఇచ్చి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నందుకా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టిందని అడుగుతున్నాను.   రైతులకు వడ్డీ లేని ఋణాలను ఇస్తూ, అన్నదాతకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న రైతు పక్షపాత ప్రభుత్వంపైనా మీరు అవిశ్వాస తీర్మానం పెట్టింది.   ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల వారిని డాక్టర్స్, ఇంజనీర్స్‌గా చేస్తున్నందుకా  ఈ ప్రభుత్వం పై వారు ఆ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టిందని అడుగుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రాబోయే కాలంలో ప్రజల మధ్య అసమానతలు తొలగి పోయి ఆర్థికంగా, సామాజికంగా ఈ దేశంలో బలమైన శక్తిగా ఈ ప్రభుత్వం రోల్ మోడల్‌గా నిలుస్తుందని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన కొన్ని ప్రధానాంశాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనాడు బడ్జెట్ ప్రవేశ పెట్టాం. 2012-13వ సంవత్సరానికి గాను ముందస్తు అంచనాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థూల

జి.ఎస్.డి.పి. రూ.7,38,497 కోట్లు. ఇది గత సంవత్సరం జి.డి.పి. కంటే 12.7 శాతం ఎక్కువ. 2004-05 స్థిర ధరల ప్రకారం 2012-13 జి.ఎస్.డి.పి. రూ.4.26 కోట్లు. ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ. రాష్ట్రంలో 2012-13 సంవత్సరపు ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయం రూ.77,277 ఉంటే, గత సంవత్సరం రూ.68,970 ఉండేది. అంటే, ఆల్‌మోస్ట్ 12 శాతం పెరుగుదల ఉంది. 2004-05 సంవత్సరంలో రూ.25,321 పర్ క్యాపిటా ఇన్‌కం ఉంటే, ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో మూడు వంతులు పెరిగింది. ఈ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా చేయడానికి ప్రభుత్వం కృషి చేసిందనడానికి ఇదే నిదర్శనమని తెలియజేస్తున్నాను. ప్రపంచం ఒక సంసారం లాంటిది. జీవితంలో జరిగినట్లే ఎక్కడెక్కడో కొన్ని విషాద సంఘటనలు జరుగుతుంటాయి. అటువంటివే కొన్ని రాష్ట్రంలో జరిగాయి. గత సంవత్సరం కొన్ని ప్రాంతాల్లో 'నీలం తుఫాను' వల్ల నష్టం వాటిల్లిన మాట వాస్తవం. తెలంగాణాలోని వరంగల్, ఖమ్మం జిల్లాలు కూడా నష్టపోయాయి. మరి కొన్ని జిల్లాల్లో వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల కరవు పరిస్థితులను ఆయా జిల్లాలు ఎదుర్కొంటున్నాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వం కరవు మండాలలను గుర్తించి, నిధులను విడుదల చేయడం జరిగింది. 2012-13 కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.4486 కోట్లనూ, కేంద్ర ప్రభుత్వం రూ.2829 కోట్లను కేటాయించింది. అదనంగా, రూ.1656 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కరవు మండలాలకు కేటాయించింది. మా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టి రైతులను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుంటోంది. గత ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించనే లేదు. 'వ్యవసాయం దండగ' అని అన్న వారి నాయకుడు నేడు 'వ్యవసాయం పండుగ' అని తిరుగుతున్నాడు, పాదయాత్రలు చేస్తున్నాడు.

(అంతరాయం)

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల, తెగల వారికి ఆర్థిక భద్రతతోబాటు సామాజిక రుణాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. బిల్లుని శాసనసభలో ప్రవేశ పెట్టింది.

(అంతరాయం)

దళిత వర్గాలకు కేటాయించిన నిధులు దారి మళ్లకుండా వారికి కేటాయించిన ప్రతి రూపాయి, వారి సంక్షేమానికే కేటాయించేందుకు ఈ ప్రభుత్వం ఈ బిల్లుని తీసుకురావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ సమావేశాల్లో ఇచ్చిన హామీ మేరకు, ఉప ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఉప ప్రణాళికపై నివేదికను రూపొందించింది. భవిష్యత్తులో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎస్.సి. ఎస్.టి. వర్గాల అభ్యున్నతికి ఈ చట్టం ద్వారా భద్రతను కల్పించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ ద్వారా .....

(అంతరాయం)

శ్రీ మండవ వెంకటేశ్వరరావు (నిజామాబాద్(రూరల్): అధ్యక్షా, మొన్నీ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు బయట ఇచ్చిన స్టేట్‌మెంట్ పై మనందరం ఈ సభలో మాట్లాడడం జరిగింది. ఆ రోజున ఆయన మాట్లాడుతూ, 'గిట్టుబాటు కావడం లేదు, కనుక వేరే రంగానికి వెళ్లాలనే మాట నేను చెప్పాను అని ముఖ్యమంత్రి గారు అన్న సందర్భంలో' అంతకు ముందు కూడా ఇదే సభలో చంద్రబాబునాయుడు గారు ' వ్యవసాయం దండగ' అన్న పదాన్ని నేనెప్పుడన్నానో చూపించగలరా అని ఆయన ఛాలెంజ్ చేసి ఈ సభలో అడిగితే ఒక్క సభ్యుడు కూడా సమాధానం చెప్పుకోలేకపోయారు. అదో ఊత పదంలా ఎప్పుడూ

చంద్రబాబునాయుడు అన్నాడు, అన్నాడు అనే విధంగా సభ్యులు మాట్లాడడం భావ్యం కాదు. ఈ సభలోనే ఆయన ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి గారు కూడా....

(మైక్ కట్ చేయబడింది.)

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి (ముఖ్యమంత్రి): వెంకటేశ్వరరావు గారు, 'వ్యవసాయం ఒక్కటే చేసుకొంటే గిట్టుబాటు కావడం లేదు, దాని అనుబంధ రంగాలైన డైరీ, ప్రౌల్ట్రీ, ఫిషరీస్, హార్టీకల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇటువంటి వన్నింటిని కలుపుకొని చేయాలి' అని ఒక ఫుడ్ ప్రాసెసింగ్ మీటింగ్‌లో నేను చెప్పాను.

**మ. 1.00**

ఇప్పుడు నేను వాస్తవ పరిస్థితి గురించి చెప్పటం జరిగింది. నేను సరే.... ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మీరు ఎన్నో సార్లు చంద్ర బాబు నాయుడు గారు ఈ విధంగా మాట్లాడారని స్టేట్‌మెంట్లు ఇచ్చారు ఈ వైపు వున్నప్పుడు. ఇప్పుడు ఇట్లా మాట్లాడితే ఎలా?

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: ముఖ్య మంత్రి గారు చెప్పిందే మేమందరం చెబుతున్నాము. అంతకు ముందు రాజశేఖర రెడ్డి గారు కూడా చెప్పారు. ఆఖరికి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు కూడా చెప్పారు. అది మీకు ఇప్పుడు అర్థమవుతున్నది.

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం)

ఆగండి సార్, నేను చెబుతాను. అది రికార్డులలో కూడా వుంది చూపిస్తాను. పది పదిహేను సంవత్సరాల ముందే మన రాష్ట్రంలో ఐటి పరిశ్రమలను తీసుకొచ్చే సందర్భంలో గిట్టుబాటు ధరల గురించి మాట్లాడేటప్పుడు వ్యవసాయం ఒక్క దాన్నే నమ్ముకుంటే గిట్టుబాటు కాదని, వ్యవసాయంతో పాటు అనుబంధ వృత్తులు కాని, పరిశ్రమలు కాని ఏర్పాటు చేసుకుంటేనే వ్యవసాయదారుల పరిస్థితి మెరుగుపడుతుందని చంద్రబాబు నాయుడు గారు రైతుల మేలు కోసం చెప్పిన మాటలకు కొత్త పదాలు, అర్థాలు కల్పించి దానికి గోబెల్స్ ప్రచారం కల్పించి లబ్ది పొందిన మీకు ఈనాడు మాట్లాడే హక్కు లేదు.

(తెలుగు దేశం పక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, నేను చెప్పేది ఎవరినీ కించపరచడానికి కాదు. ఒక ప్రభుత్వానికి నాయకుడు ఎవరైనా ఒక మాట అంటే ఆమాటను పరిగణనలోకి తీసుకొని ఆ ప్రభుత్వం ఏ దిశ వైపు పయనిస్తుందని చెప్పటం కాదు ఇక్కడ. ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని బట్టి , దానికి ప్రభుత్వం అనుకూలంగా వుందా లేదా, ఆ పద్ధతిని ప్రోత్సహిస్తున్నదా లేదా అనేది అంచనా వేస్తాము. చంద్ర బాబు గారిని మేము పదే పదే ప్రతి చిన్న విషయానికి ప్రశ్నించేది ఎందుకంటే వారు చెప్పిన మాటలకు, అనుసరిస్తున్న విధానాలకు సరిపోయింది. ఉదాహరణకు 2000 సంవత్సరం నుంచి 2003 వరకు

వరుసగా మూడు సంవత్సరాలు రైతులు పంట నష్టపోతే మేమున్నాం, మా ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది అన్న భరోసా ఇచ్చి ఒక్క నయా పైసా కూడా ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతులకు చెల్లించలేదు. (అధికార పక్షం వైపు నుంచి షేమ్ షేమ్ అన్న వ్యాఖ్యలు వినిపించాయి. ) కాని కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి సంవత్సరం రూ.4500 ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చింది. రెండో సంవత్సరం దానిని రూ.6000 లకు పెంచారు. మూడో సంవత్సరంలో దానిని రూ.10000లకు పెంచటం జరిగింది. మరుసటి సంవత్సరంలో అదీ చాలదంటే లక్ష రూపాయల వరకు బ్యాంక్ లోన్ తీసుకోండి, దానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే కడుతుందని చెప్పాం. దీన్ని బట్టి ప్రభుత్వాలు ఏ దిశ వైపు పయనిస్తున్నాయో ఆ దిశను బట్టి, ఆ యా ప్రభుత్వాలు ఏ రంగం పట్ల ఆసక్తిని చూపించి అభివృద్ధి చేస్తాయో ఆయా ప్రభుత్వాల యాటిట్యూడ్‌ను అంచనా వేస్తాము. ఆ విధమైన యాటిట్యూడ్‌ను బట్టి చంద్ర బాబును వ్యవసాయ రంగానికి వ్యతిరేకి అని అంచనా వేశాము తప్ప ఆయన అన్న మాటను బట్టి కాదు. అట్లాగే కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట ఏమి చెప్పినా దానిని తీసుకోనక్కర్లేదు. ఆయన అనుసరించిన విధానాలను మీరు చూడండి. దేశంలో మొట్టమొదటిసారిగా రైతులు లక్ష రూపాయలు అప్పుగా తీసుకుంటే దానికయ్యే వడ్డీని మేమే కడతామన్న ప్రభుత్వం ఈ దేశంలో ఏదైనా వుందా అంటే అది ఆంధ్ర ప్రదేశ్‌లోని ఈ కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వమేనని మీ అందరికీ మనవి చేస్తున్నాను. కాబట్టి కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం అనుసరించిన విధానాలను బట్టి మేము చెబుతున్నాము. చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారని మేము ఆపాదించటం లేదు. ఆయన అనుసరించిన విధానాలను బట్టి ఆ విధంగా చెప్పవలసి వస్తున్నది. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం మాట ఏది చెప్పినప్పటికీ అనుసరించిన విధానాన్ని మీరు చూడండి. దేశంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల వరకు ఋణం తీసుకున్న రైతుకు సంబంధించిన వడ్డీలను ప్రభుత్వం కడుతుందని చెప్పినటువంటి ప్రభుత్వం మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఒక హెక్టారు ధాన్యానికి రూ.10,000 వరకు గిట్టుబాటుధరను కల్పించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేననే విషయాన్ని గ్రహించాలి.

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు బల్లలు చరిచారు.)

శ్రీ ఇ.అనిల్ కుమార్: అధ్యక్షా, రైతు సంక్షేమం గురించి మాట్లాడే అర్హత తెలుగుదేశం పార్టీకి లేదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా సమానావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో బడ్జెట్‌లో ఆయా వర్గాలకు కేటాయింపులు చేయడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో రూ. 4122.00 కోట్లు కేటాయించగా, అది ఈ రాష్ట్ర బడ్జెట్‌లో 16.21 శాతం. అలాగే ఎస్టీ సంక్షేమానికి గాను రూ. 2,126.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా ఆ శాతం రాష్ట్ర బడ్జెట్‌లో 6.72 శాతం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏ హామీ ప్రజలకు ఇచ్చినా అందుకు కట్టుబడి ఉందనడానికి, ఖచ్చితంగా ఆ హామీ అమలుచేసి తీరుతుందని చెప్పడానికి ఎస్సీలకు బడ్జెట్‌లో కేటాయించిన కేటాయింపులే చక్కటి ఉదాహరణగా మనం పరిగణనలో తీసుకోవచ్చు. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏ హామీ ఇచ్చినా, ఏ మాట చెప్పినా ఖచ్చితంగా అందుకు కట్టుబడి ఉండే లక్షణం ఉంది. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించగల్గిన రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అనే మాటను కూడా నేను స్పష్టం చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో పనిచేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు అనేక పథకాలను అమలు చేయటం ద్వారా చిత్తశుద్ధితో పనిచేస్తోంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

రాష్ట్ర బడ్జెట్ పైన చాలా మంది విమర్శలు చేశారు. బడ్జెట్ పైన మాట్లాడుతూ, అంకెల గారడీ అని ఎన్నో రకాలుగా, ఎన్నెన్నో రకాలుగా మాట్లాడుతున్నారు. కానీ, బడుగు, బలహీన వర్గాలకు, ముఖ్యంగా పేద వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడే బడ్జెట్ అనే విషయాన్ని విమర్శకులు మరిచారు. అణగారిన అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి, బడ్జెట్‌లో ఆయా వర్గాల సంక్షేమానికి కేటాయించిన కేటాయింపులే ఒక ఉదాహరణగా మనం భావించవచ్చు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ పయ్యావుల కేశవ్: మాట్లాడేందుకు ఒకసారి మాకు మైక్ ఇవ్వండి సార్.

(అంతరాయం)

శ్రీ ఇ. అనిల్ కుమార్: అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖకు గత సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ కంటే అదనంగా ప్రభుత్వం రూ.1,445.00 కోట్లు కేటాయించడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో విద్యనభ్యసించే నిరుపేద విద్యార్థులకు ప్రతినెల ఇచ్చే మెస్ చార్జీలను రూ.475/- లను రూ. 750/-లకు పెంచడం జరిగింది. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీ.సి. కులాలకు చెందిన హాస్టల్ విద్యార్థులకు ఎంతో వెసులుబాటు కల్గింది. అదే విధంగా ఇంటర్మీడియేట్, డిగ్రీ మరియు పి.జి. విద్యార్థులకు చెల్లించే మెస్ చార్జీలను రూ.520/- ల నుంచి రూ.1,050/- లకు పెంచడం జరిగింది. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 61,000 మందిని విద్యార్థులకు లాభం చేకూరుతోంది.

( తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: సార్, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ఇ.అనిల్ కుమార్: అలాగే, బీ.సి. సంక్షేమ శాఖకు బడ్జెట్‌లో కేటాయించిన కేటాయింపులను చూసినట్లైతే, 2011-12వ సంవత్సరంలో జరిగిన కేటాయింపులు రూ.305.00 కోట్లు ఉండగా, అంతకంటే 33% ఎక్కువగా బడ్జెట్‌లో కేటాయింపులు ప్రస్తుత సంవత్సరానికి గాను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అలాగే మైనారిటీ సంక్షేమం విషయంలో గానీ, గిరిజన సంక్షేమం విషయంలో గానీ అన్నింటిలో కూడా కేటాయింపులు అధికంగానే బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి రూ. 480.00 కోట్లు ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడుకుందాం. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రాష్ట్ర మైనారిటీలు చాలా వెనుకబడి ఉన్నారు. మైనారిటీల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేస్తున్నప్పటికీ, ఆ యా వర్గాల అభ్యున్నతికి ఇంకా చేయవల్సిన కార్యక్రమాలు చాలా మిగిలి ఉన్నాయి.

మ. 1.10

రాష్ట్రంలో పలు ప్రాంతాలలో మైనారిటీలు 12 శాతం మంది ఉన్నారు. వాళ్ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా పోయిన సంవత్సరం వాళ్ల కోసం రూ.480 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. వారికి నాలుగు శాతం రిజర్వేషన్స్ కేటాయించడం జరిగింది. దానివల్ల మైనారిటీలలో 30000 పై చిలుకు ఇంజనీర్లు, 900 మంది డాక్టర్లు తయారయ్యారు. చంద్రబాబునాయుడుగారు మైనారిటీలకు రూ.2500 కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని పాదయాత్రలో చెబుతున్నారు. వారు 1999లో మైనారిటీల కోసం రూ.10 కోట్లు, 2004లో మైనారిటీలకు రూ.27 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించి ఇప్పుడు రూ.2500 కోట్లు కేటాయిస్తాననడం ఎంత వరకు నమ్మవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 16 వ ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డిగారు అనూహ్య పరిణామాలలో ముఖ్యమంత్రి పదవి చేపట్టడం జరిగింది. వారు మహిళా సాధికారిత కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఐకెపి ద్వారా కోటి మంది పై చిలుకు సభ్యులు ఎస్‌హెచ్‌జిలో ఎన్‌రోల్ అయ్యారు. వాళ్ల అభ్యున్నతి కోసం, వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడాలని, పురుషులతో సమానంగా మహిళలు బ్రతకాలన్న ఉద్దేశ్యముతో మహిళా సంఘాలను బలోపేతం చేయడం జరిగింది. దేశ వ్యాప్తంగా మహిళా సంఘాలు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.22000 కోట్ల రుణాలు తీసుకుంటే, మన రాష్ట్రంలోనే రూ.10000 కోట్ల రుణాలు తీసుకున్నారు. దానిని చూస్తేనే ఎంత ప్రగతి సాధించామో అర్థమవుతుంది.

SRI RAVULA CHANDRASEKHARA REDDY(Vanaparthi): Mr. Deputy Speaker, Sir, under Rule 342 of the Rules of Procedure and Conduct of the Business of the House, I may please be permitted to raise a Point of Order.

MR. DEPUTY SPEAKER: O.K. What is your Point of Order?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: ఈ రోజు సభ ముందు ఉన్న సబ్జక్టు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ. ఆయన కొత్త సభ్యుడు. ఎవరూ ఆయనను సరిగా గైడ్ చేయలేదు. ఎందుకంటే ఆయన మొదట అవిశ్వాస తీర్మానంపై మాట్లాడారు తరువాత బడ్జెట్‌పై మాట్లాడాడు. ఇంతకీ ఆయన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతున్నారా లేక నిరసన తెలుపుతున్నారా? కాని ఆయన మాట్లాడే తీరు చూస్తుంటే చంద్రబాబుగారి టైమ్‌లో గవర్నర్‌గారి అడ్రస్ మీద ధన్యవాదాలు తెలుపుతున్నట్లుగా ఉంది. కొత్త సభ్యుడు నేర్చుకోమనండి. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ దుర్వినియోగం చేయడం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (వ్యవసాయ శాఖా మంత్రి): అధ్యక్షా, రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు చాలా సీనియర్ మెంబర్, ఆయన కొత్త సభ్యుడు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని, రూల్స్ అని కన్‌ఫ్యూజ్ చేయడం సబబు కాదు. ఆ విధంగా గందరగోళం చేసే పద్ధతి మంచిది కాదు. కొత్త సభ్యులను ఎంకరేజ్ చేయాలి. ప్రధాన

ప్రతిపక్షం వారికి డీటెయిల్డ్‌గా వైండింగ్ అప్ చేసే అవకాశం వస్తుంది. వాళ్లను అప్పుడు చెప్పమనండి. సభలో చర్చ జరిగే సమయమే తక్కువ. కొత్త సభ్యులు మాట్లాడేటప్పుడు వారిని ఎంకరేజ్ చేయాలి.

శ్రీ ఇ. అనిల్‌కుమార్ః చాలామంది మహిళలు మైక్రో ఫైనాన్సు ద్వారా లోన్సు తీసుకొని వడ్డీ కట్టలేక చాలా ఇబ్బంది పడ్డారు. వారి ఇబ్బందులను తెలుసుకొని మహిళలకు న్యాయం చేయాలని, మహిళల కోసం రూ.100 కోట్లతో స్త్రీ నిధి ఏర్పాటు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జీలు ఎలా పని చేస్తున్నాయి, వాటిని ఎలా బలోపేతం చేస్తున్నారనే అంశాలను పరిశీలించడానికి ప్రపంచ స్థాయి డెమోక్రటిక్ లీడర్ నోబెల్ బహుమతి గ్రహీత అయిన అంగ్‌శాన్‌సుకీ అనంతపురం జిల్లాను సందర్శించి అక్కడ వాటియొక్క పని తీరును తెలుసుకోవడం జరిగింది. అది ఈ రాష్ట్ర ప్రభుత్వం ఘనత కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం మహిళా సంఘాల నుండి ఒక దళిత వర్గానికి చెందిన మహిళను ఎమ్ఎల్‌సిగా ఎన్నుకోవడం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం కాదా? మహిళలకు స్థానికసంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్సు ఇచ్చాము.

విద్య అనేది ధనం, అక్షయం . విద్య ఒక దీపం అదే ప్రకాశం, వికాసం వాటికి తోడు విద్య వల్ల విద్యార్థికి వినయం, యోగ్యం, ధనం, సుఖం మొదలైనవన్నీ వస్తాయి. రాష్ట్రంలో జూలై 9వ తేది నుండి విద్యా పక్షోత్సవాలను ప్రభుత్వం నిర్వహించింది. దానిలో భాగంగా రూ.2000 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదులు, కస్తూరిబా గాంధీ విద్యా భవనాల ప్రారంభోత్సవము, కాంపౌండ్ వాల్స్ శంకుస్థాపన, 20000 పై చిలుకు మరుగుదొడ్ల మరమ్మత్తులు జరిగాయి. వాటిలో రూ.574 కోట్ల వ్యయంతో 9747 అదనపు తరగతి గదులు, 46 కెజిబివి పాఠశాల భవనాలు ప్రారంభించారు. రూ.750 కోట్లతో 13280 అదనపు తరగతి గదులు, 950 పాఠశాలల కాంపౌండ్ వాల్స్‌కు శంకుస్థాపన చేశారు. రూ.8.5 కోట్ల వ్యయంతో 25000 మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేశారు. మీ నియోజక వర్గాలలో ఉన్న మోడల్ స్కూల్సుకు ఎప్పుడైనా వెళ్లారా? మోడల్ స్కూల్సు అంటే వారికి తెలియదు. ప్రత్యేక అవసరాలు కలిగే పిల్లల కోసం 11602 సెట్స్ పరికరాల పంపిణీ, 108 ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ సెంటర్స్, అసెస్‌మెంట్ క్యాంప్స్, కెజిబివి పాఠశాలల పూర్తి నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

బాలికా దినోత్సవం నాడు 350 బాలికా హాస్టల్స్‌కు మోడల్ స్కూల్సు ఆవరణలో శంకుస్థాపనలు జరిగాయి. ఏడు లక్షల మంది బాలికలకు శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా 78,559 స్కూల్సులో మేనేజ్‌మెంట్ కమిటీలు ఈ కార్యక్రమాలను చేపట్టాయి. యూనివర్సల్ ఎన్‌రోల్‌మెంట్ సందర్భంగా ఐదేళ్ల మించి వయస్సు గల 9లక్షల మంది పిల్లలకు ఒకటవ తరగతిలో 94.97 శాతం చేర్చడం జరిగింది. అలాగే 9లక్షల పైచిలుకు పిల్లలను ఐదవ, ఆరవ తరగతిలో, 97 శాతం మంది పిల్లలను ఏడు, ఎనిమిదవ తరగతులలో చేర్చడం జరిగింది. ఇప్పటివరకు గుర్తించిన బడి బయట ఉన్న పిల్లలలో 68,000 మంది నమోదు చేయడం జరిగింది.

మ.1.20

దానిని వంద శాతం నమోదు చేసుకునే విధంగా కార్యక్రమం చేపట్టాం. యువశక్తి ఎక్కడైతే సద్వినియోగం అవుతుందో ఆ జాతి అభివృద్ధి చెందుతుందని మా అభిమాన నేత, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అన్నారు. యువశక్తి పదును తేలాలంటే, ఉన్నత విద్య ఒకటే మార్గమని నమ్మిన వ్యక్తి మా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు. ఇంజనీరింగ్, డాక్టర్, ఇతర కోర్సులను చదివించడానికి, రాష్ట్ర వ్యాప్తంగా, 25 లక్షల మంది పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది.

ఇక వైద్యం. "ఆరోగ్యమే మహా భాగ్యం" అంటారు అధ్యక్షా. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. రోగుల యోగక్షేమాల గురించి తెలుసుకోవడమంటే ప్రజారోగ్యం పట్ల ఆయనకు ఎంత నిబద్ధత ఉందో తెలుస్తుంది. ప్రజలకు సకాలంలో సరైన వైద్యం అందినప్పుడే వారికి న్యాయం చేసినవారమవుతామని నమ్మి, ప్రజారోగ్యం పై ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకం కింద ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. రాష్ట్రంలో ౮౮ శాతం ప్రజలకు "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకం ద్వారా వైద్యం అందింది. ఏడు కోట్ల మంది పేద ప్రజలకు సంబంధించి, 938 రకాల వ్యాధులకు "ఆరోగ్య శ్రీ " ద్వారా చికిత్స చేయడం జరిగింది. "ఆరోగ్య శ్రీ" పథకం సరిగ్గా అమలు కావడం లేదు, 2004-09 సంవత్సరం వరకూ మాత్రమే అమలయ్యిందని కొందరు అంటున్నారు. ఇటీవలి గణంకాలను తీసుకుంటే, 2010-11, 2011-12 సంవత్సరాలలో తొమ్మిది లక్షల మందికి చికిత్స చేయడం జరిగింది. ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎప్పుడైతే ప్రవేశపెట్టారో అప్పటి నుండి తొమ్మిది లక్షల మందికి చికిత్స చేస్తే, కేవలం ఆ రెండు సంవత్సరాలలో తొమ్మిది లక్షల మందికి సర్జరీలు చేయడం జరిగింది.

అధ్యక్షా, రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు, దళిత, గిరిజన వర్గాలకు ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా, రైతుల అభ్యున్నతి కోసం, ఈ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేస్తూ గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి కన్నబాబు గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (ఖమ్మం): అధ్యక్షా, ఆలస్యమైనా గవర్నర్ ప్రసంగానికి రాజ్యాంగ బద్ధంగా ధన్యవాదాలు తెలపవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో జరిగినటువంటి అనేక కార్యక్రమాలకు సంబంధించి, ఒక విధాన పత్రంగా ఉండవలసిన గవర్నర్ ప్రసంగం ఆదరాబాదరాగా, అస్పష్టంగా, అయోమయంగా ఉంది. ఆ పత్రం ఏవిధంగా ఉందో అంత ఆదరాబాదరాగా ఆయన చదివి బయటపడ్డారు. అటువంటి పత్రానికి దశా, దిశా, నిర్దేశం లేకుండా ........

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : గవర్నర్ గారి గురించి we should not talk in the House. I request you to withdraw your words.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉంటే చెప్పమనండి.

SRI N. KIRAN KUMAR REDDY: You are a senior Member. I request you to withdraw your words.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : నేను మాట్లాడిన దాంట్లో ఏదైనా అన్‌పార్లమెంటరీ పదం ఉంటే, విత్‌డ్రా చేసుకోడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఏదైనా అన్‌పార్లమెంటరీ పదం ఉందని మీరు డిసైడ్ చేయండి, నేను బేషరతుగా విత్‌డ్రా చేస్తాను. గవర్నర్ వ్యవస్థ పై, ప్రభుత్వం పైన, రాజ్యాంగబద్ధమైన సభపైన అపారమైన విశ్వాసం ఉంది. అన్‌పార్లమెంటరీగా నేనైతే మాట్లాడలేదు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు అంత ఆదరాబాదరాగా, అస్తవ్యస్థంగా, అయోమయంగా ఉన్నాయని చెప్పడానికి ప్రయత్నం చేశాం. గవర్నర్ గారి ప్రసంగంలో, రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి బురద మొత్తాన్ని రాయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఆయన గారికి ఏమి సంబంధం లేకపోయినా, రాజ్యాంగబద్ధంగా, గవర్నర్ ప్రసంగం చేయాలి కాబట్టి ప్రభుత్వ

కార్యక్రమాలను ఒక విధాన పత్రంగా రూపొందించి, పాలసీ డాక్యుమెంట్‌గా చేసి, ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఈ రకంగా మేలు చేయబోతున్నామనే భావన, భరోసా కల్పించాలి. ప్రసంగ మంతా అయోమయంగా ఉందని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ముఖ్యంగా ఉగ్రవాదం పై, ప్రభుత్వ కార్యక్రమాలను గురించి చెప్పడానికి ప్రయత్నం చేశారు. అవి ఈ రాష్ట్ర ప్రజలకు అంగీకారంగా లేవని చెబుతున్నాను. రాష్ట్రప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పనిచేయడం లేదని తెలియజేస్తున్నాను. ఆయా శాఖల పనితీరును గవర్నర్ ప్రసంగంలో ఉటంకించిన విధానం ఆక్షేపణీయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ సభ్యులను మాట్లాడమంటే, ప్రతిసారి మా తొమ్మిది సంవత్సరాలకు, ఈ తొమ్మిది సంవత్సరాలకు పొంతన, పోలిక చేసుకుంటూ మాట్లాడుతున్నారు. ఆ తొమ్మిది సంవత్సరాల పరిపాలన , ఈ తొమ్మిది సంవత్సరాల పరిపాలన చూసినట్లయితే, ఆనాటి ఆర్థిక పరిస్థితులు, ఖర్చులు, బడ్జెట్ కేటాయింపులు వేరు, ఈనాటి ఆర్థిక పరిస్థితులు, ఖర్చులు, బడ్జెట్ కేటాయింపులు వేరు. ఇప్పటి అవినీతి, అస్తవ్యస్థ పరిపాలన గురించి మేము ఎప్పుడైనా, ఎక్కడైనా , ఏ ప్లాట్‌ఫార్మ్ మీదైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. అందులోనూ ముఖ్యంగా విద్యుత్ రంగం. ఈ రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజలను, వ్యవసాయదారులను, విద్యార్థులను, పారిశ్రామిక వేత్తలనే కాకుండా, సామాన్యుడిని సైతం అష్టకష్టాల పాలుచేసి, విద్యుత్ రంగం విషయంలో అయోమయంగా, అవగాహవన లేకుండా చేశారు. దానిని సరిచేయాలని ఆలోచన లేకపోవడం, దాని మీద పట్టులేకపోవడం, దాని అవసరాలను గుర్తించలేకపోవడం, తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అవలక్షణాలు, అందులో జరిగిన అవినీతి, ఆలస్యం వెరసి ఈనాడు దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ బాధ పడేటువంటి రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన తరుణంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయడానికి అభ్యంతరం తెలుపుతున్నాను. ఈ ప్రభుత్వం విద్యుత్ రంగానికి సంబంధించి 2008-09 లో రూ. 8,000/- కోట్లు అప్పు చేసింది. 2009-10 లో రూ. 7,000/- కోట్లు, 2010-11 లో రూ. 7,000/- కోట్లు, 2011-12 లో రూ. 8,000/- కోట్లు వెరసి రూ. 30,000/- కోట్లు, వాళ్ల యొక్క పరిపాలనా లోపాల వల్ల, జనరేషన్ పై పెట్టని దృష్టి వల్ల అప్పు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. సర్‌ఛార్జ్ పేరుతో, ఇతర రూపంలో రూ. 31,000/- కోట్లు వసూలు చేయడానికి దఫదఫాలుగా ఈఆర్‌సి ద్వారా ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ప్రజల మీద భారం మోపడానికి ఈ ప్రభుత్వం పూనుకుంది. వారి నిర్లక్ష్యం వల్ల ఈ రాష్ట్రం ఈ విధంగా ఉంది. తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ అన్నారు. ఏడు గంటలు ఇస్తామని, అయిదు గంటలు వస్తుందని, మూడు గంటలని, గంటాగంటన్నర కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రం ఉంటే, రైతాంగ ప్రభుత్వమని, వ్యవసాయ ప్రభుత్వమని, రైతాంగానికి మేలు చేసే ప్రభుత్వమని చెప్పుకుంటే ఇంతకంటే అవమానం ఉండదని అర్థం చేసుకోవాలని తెలుపుతున్నాను.

మ.1.30

కొత్త ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరిగింది. అదే విధంగా గ్యాస్ కేటాయింపు పొందడంలో మీ ప్రభుత్వ వైఫల్యాలున్నాయి. సాంప్రదాయేతర వనరుల ద్వారా తయారుచేసే విద్యుత్‌లో మాత్రం పూర్తి నిర్లక్ష్యం ఉంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇప్పటివరకు రూ.31,000 కోట్లు ప్రజల మీద భారం మోపడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే రూ.14,000 కోట్లు వినియోగదారులపై భారం మోపారు, ఇంకొక రూ.14,000 కోట్లు మోపడానికి సిద్ధమవుతున్నారు. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ఈ రాష్ట్ర ప్రజానీకం భరించే స్థితిలో లేదు. మీరు ఇచ్చే కరెంట్‌కు ప్రజలు కట్టే డబ్బులకు చాలా తేడా ఉంది. ఆనాడు వందల రూపాయల్లో కరెంటు బిల్లు కడితే ఈ రోజు వేలల్లో కట్టాల్సిన పరిస్థితి. కరెంట్ ఇచ్చి అయినా అధిక బిల్లులు వసూలు చేస్తే దానిని కొంతవరకు సమంజసం అనవచ్చు గానీ కరెంట్ లేకుండా సర్‌ఛార్జీల పేరు మీద, ఎఫ్ఎస్ఏ పేరు మీద వేల కోట్ల రూపాయలు ప్రజలపైన భారం మోపే విధానాన్ని మరలా మీరొకసారి ఆలోచించాల్సిన అవసరముంది.

ఇక విద్యుత్ కోతల విషయానికొస్తే, గతంలో ఎపుడైనా ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ కోతలు మొదలయ్యేవి. లేదంటే మార్చి నెలలో కోతలు మొదలవుతాయి. వర్షాకాలంలోనే కోతలు మొదలుపెట్టింది ఈ ప్రభుత్వం. ఈనాడు క్రాప్ హాలిడే వచ్చింది, తరవాత పవర్ హాలిడే ప్రకటించడంతో పరిశ్రమలు మూతపడుతున్నాయి. తద్వారా లక్షలాది మంది కార్మికులు బజారున పడుతుంటే ప్రభుత్వం మాత్రం మేం ఉద్యోగాలు కల్పించామని చెప్పకుంటున్నది. మర్చంట్ పవర్ ప్లాంట్లకు ఈ ప్రభుత్వం నిజంగా ఊడిగం చేసున్నట్లుగా మనం అర్థం చేసుకోవచ్చు. జెన్‌కోను పూర్తిగా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఏ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా ప్రభుత్వాధీనంలో స్థాపించలేకపోయారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో జెన్‌కో ద్వారా ఉత్పత్తి లేకపోతేగా, ప్రైవేట్ కంపెనీల ద్వారా కొద్దిగా ఉత్పత్తి అయింది తప్ప ప్రభుత్వ సంస్థ అయిన జెన్‌కో ద్వారా ఏమాత్రం స్థాపించలేకపోయారు. దాని ఫలితమే ఈనాడు మనం అనుభవించాల్సి వస్తుంది. దీనికి అనేకమైన కారణాలున్నాయి. ఇపుడు పరిశ్రమలు స్థాపించాలనుకొనేవారు ఇతర రాష్ట్రాలకు పోతున్నారు. గ్యాస్ కేటాయింపులు, బొగ్గు కేటాయింపులు పొందడంలో గానీ, ప్రాజెక్టులలోని పిఎల్ఎఫ్‌ను పూర్తిగా వినియోగించుకొనే స్థితికి ఈ ప్రాజెక్టులు రాలేకపోతున్నాయి.

కాగ్ అనేకసార్లు అక్షింతలు వేసినా సరే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లుగా ఉంది. బొగ్గు కొనుగోలులో అపారమైన అవినీతి జరుగుతున్నది. దానిని ఈ ప్రభుత్వం సమీక్షించే స్థితిలో కూడా లేదు. మీ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే ఆ నాడు విద్యుచ్ఛక్తి విషయంలో కూడా ఏమి జరిగిందో ఈ కాలంలో ఏమి జరిగిందో చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఆ రోజు స్థాపితంలో గానీ, పారిశ్రామిక వినియోగంలో గానీ, తలసరి వినియోగంలో గానీ, విద్యుత్ పంపిణీలో నష్టాలు గానీ చూస్తే ఈ రోజు ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ఈ నాడు పంపిణీ నష్టాలు 15 శాతం ఉన్నాయి, మా పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు పంపిణీ నష్టాలు కేవలం 5 శాతం మాత్రమే. ఆ రకంగా బడ్జెట్‌లో విద్యుత్ రంగానికి కేటాయింపుల విషయం ఆనాడు, ఈనాడు చూస్తే మీరు బడ్జెట్‌లో ఏ రకంగా కేటాయింపులు చేశారో ఒకసారి పునఃపరిశీలన చేసుకోమని విజ్ఞప్తి చేస్తున్నను. ఆ రోజు చేసిన కేటాయింపులలో మేం కొత్త ప్రాజెక్టులు స్థాపించడం కోసం పెట్టాం. విటిపిఎస్ విస్తరణ గానీ, కెటిపిఎస్ విస్తరణ కానీ, ఆర్టీపిపి విస్తరణ గానీ, సింహాద్రి ప్రాజెక్టు గానీ కొత్తగా మేం ప్రైవేట్ ప్రాజెక్టులు తీసుకుంటూనే ప్రభుత్వపరంగా అనేక ప్రాజెక్టులలో విస్తరణ చేపట్టాం. ఆ విధంగా అపుడు 5000 మెగావాట్ల విద్యుత్ కొత్తగా తీసుకురాగలిగాం. అపుడు వ్యవసాయానికి నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేస్తూనే, పరిశ్రమలకు బ్రహ్మాండంగా అవసరానికి తగినంతగా కేటాయింపులు చేయడం మూలానే ఆనాడు పెరుగుదల రేటు పెరగడానికి కారణమైంది. ఈ నాడు మీ చేష్టల మూలాన, మీ కార్యక్రమాల మూలాన ఇపుడు మీరు సమర్థించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. సమర్థించుకొనేవారు అయితే మీ నియోజకవర్గంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా మీద ఈ ప్రభుత్వ విధానం మంచిగా ఉందని చెప్పి ఆ వేదిక మీద నుంచి మీరు ఇంటికి మంచిగా వస్తే చాలు. వారికి ఆ ధైర్యం ఉంటే ఆ సమావేశంలో మేం కూడా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాం. 232 కెవి లైన్లు గానీ, 132 కెవి లైన్లు గానీ ఏర్పాటుచేయడంలో కూడా ఈ ప్రభుత్వం సఫలం కాలేకపోయింది. ఇందుకు ముఖ్యమంత్రి గారే కారణమని నేను అడ్డంగా అనే ప్రయత్నం చేయడం లేదు. గత రెండు సంవత్సరాలలో ఈ నష్టమంతా జరిగిందని, అస్తవ్యస్తమయిందని నేను చెప్పడం లేదు. గత ప్రభుత్వ పాలన ఈ ప్రభుత్వం మీద పడింది. దానిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. మంచి పేరో, సానుభూతో వస్తే మా నాయకుడని చెబుతున్నారు. ఇటువంటివి ఏమైనా ఇబ్బందులెదురైతే మాకు సంబంధం లేదని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో జరిగిన విధానానికి.......

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిచే అంతరాయం)

మీరు అంత తొందరపడితే మీకు కూడా ఇబ్బందులు వస్తాయి. నీవు మాట్లాడితే మాట్లాడు. నేను ప్రభుత్వానికి చెప్పదలచుకున్నదేమంటే, తొమ్మిది సంవత్సరాల కాలంలో ఈ శాఖ పూర్తి నిర్లక్ష్యానికి గురికాబడింది. మీ ప్రభుత్వ విధానాల వల్ల, మీ చేతగానితనం వల్ల, మీ అలక్ష్యం వల్ల ఈ రాష్ట్రంలో ఉన్న అసమర్థ ప్రభుత్వం అధికారంలో ఉండడంవల్ల, సుస్థిరమైన నాయకత్వం లేకపోవడం మూలాన, నాయకత్వ లక్షణాలు లేకపోవడం మూలాన విద్యుత్ శాఖ ఈనాడు అధిక సంక్షోభానికి గురైంది. దానిని మీరు ఇంకొకసారి పునఃపరిశీలన చేసుకొని ఇప్పటికైనా సమర్థించాలనుకొంటే సమర్థించుకోండి. ఒక శాసనసభ్యుడిగా రాష్ట్రంలో మేలు జరిగితే మేలు జరిగిందని, మంచి జరిగితే మంచి జరిగిందని చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ శాఖలో మీ లోపభూయిష్టమైన విధానాల వల్ల, మీ అలక్ష్యం వల్ల, మీ నిర్లక్ష్యం వల్ల ఇంకా చెప్పాలంటే మీ అవినీతి కూడా ఇందులో చూపించవచ్చు. ఆనాడు మేం పిపిఏలను ఏర్పాటు చేస్తే అవన్నీ రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిన తరవాత రద్దు చేశారా అని అడుగుతున్నాను. ఒక్కటైనా రద్దు చేసే ధైర్యం మీకుందా అని అడుగుతున్నాను. వాటిని రద్దు చేయలేకపోగా వాటిని ఇంకా లోపభూయిష్టంగా తయారుచేశారు.

ఈనాడు మన రాష్ట్రంలో వెలికితీస్తున్న గ్యాస్ పక్క రాష్ట్రాలకు వెళుతుంటే, మన రాష్ట్రంలో వెలికితీస్తున్న బొగ్గు ఇతర రాష్ట్రాలకు వెళుతుంటే మీరు పట్టించుకోరు. కేంద్రంపై వత్తిడి చేయలేకపోతున్నారు. కేంద్రం వద్ద మిగులుగా ఉన్న కరెంట్‌ను తీసుకురాలేకపోతున్నారు. కానీ పక్కనున్న రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. పంజాబ్ నుంచి ఎన్ని మెగావాట్ల కరెంట్ కొంటే ఎన్ని మెగావాట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తుందో ఆలోచన చేయండి. కానీ విద్యుత్ కొనుగోలు కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారు తప్ప ఆ వేల కోట్ల రూపాయలు బూడిదలోపోసిన పన్నీరు తప్ప ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడడం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి తీసుకోవడానికి ట్రాన్స్‌మిషన్ లైన్స్ లేవు, కారిడార్లు లేవు, అయినా సరే విద్యుత్ కొంటున్నామని చెప్పడం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి, ఓదార్చడానికి, కొంటున్నామని లెక్కలు చూపించడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవంగా ప్రయోజనం లేదు. విద్యుత్ కొనుగోలులో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని ముఖ్యమంత్రి గారు మరలా పరిశీలించుకొని తగు చర్యలు తీసుకోవాలి. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసే బదులు నిన్న, మొన్న చెప్పినట్లుగా రైతాంగానికి సబ్సిడీ ఇవ్వండి. అవసరమైతే రైతులకు ఎక్కువ సబ్సిడీ ఇవ్వండి రైతులు బతుకుతారు. కానీ రైతులకు ఏ విధంగానూ కరెంట్ ఇవ్వకుండా మేం రైతులకు మేలు చేస్తామని చెప్పడం మీరు ఆత్మవంచన చేసుకోవడం తప్ప రైతాంగానికి ఈ ప్రభుత్వం మేలు చేయదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రకంగా విద్యుచ్ఛక్తి విషయంలో దుర్విధానాల వల్ల ఈ రైతాంగానికి నష్టం జరిగింది. కొంత మంది అధికార పక్ష సభ్యులు మాట్లాడుతూ మాది రైతు ప్రభుత్వమని చెబుతున్నారు. మేం దానిని కాదనడం లేదు. ఎందుకంటే ఆ నినాదం మాత్రమే మీది, కానీ రైతులకు ఏమి మేలు జరిగిందో మీరు ఆలోచించాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాలలో 22,000 మంది రైతులు చనిపోయారంటే మీది రైతు ప్రభుత్వమా? రైతు ప్రభుత్వంలో రైతులు చనిపోవడానికి అవకాశముందా అధ్యక్షా? మీ కేటాయింపులను మేం అనుమానించడం లేదు. కానీ ఆ శాఖలకు కేటాయించే నిధులు, మీరు పెట్టే ఖర్చులు, ఆఖరుకు వాటి ఇన్‌పుట్ ఇంపాక్ట్ గురించి ఆలోచించాలని కోరుతున్నాను. మీరు అంకెలు చూపిస్తున్నారు.

బడ్జెట్ లక్ష కోట్ల రూపాయల నుంచి, రూ.1.25 లక్షల కోట్లకు, ఆ తరవాత రూ.1.40 లక్షల కోట్లకు, ఆ తరవాత రూ.1.60 లక్షల కోట్లకు పెరిగింది. ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. మేం అధికారంలో ఉండగా ఎక్సైజ్ ఆదాయం రూ.3000 కోట్లు ఉంటే ప్రస్తుతం రూ.30,000 కోట్లకు పెరిగింది. దానిని కూడా ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఆ ఆదాయాన్ని మీరు ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్నారు. ఆ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేని కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందాక ఒక సభ్యుడు మాట్లాడుతూ వ్యవసాయంలో ఇన్‌పుట్

సబ్సిడీ గురించి చెబుతున్నారు. ఆ రోజు ఎరువు మందు బస్తా ఖరీదు ఎంత? ఆ రోజు వ్యవసాయ ఖర్చులు ఎంతో తెలుసా? ఆ రోజు ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆనాడు మేం ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే, మీరు ఇపుడు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీకి ఒక మందు బస్తా కూడా రాదు.

మ.1.40

అనిల్ గారు వ్యవసాయం గురించి మాట్లాడారు. కన్నబాబు గారు కూడా వ్యవసాయం గురించి మాట్లాడారు. మాట్లాడటంలో తప్పు లేదు. కానీ ఇన్‌పుట్ సబ్సిడీ ఈరోజు రూ.20,000 ఇచ్చినా కూడా రైతు నిలబడే పరిస్థితి లేదు. రైతు ప్రభుత్వాలకు సంబంధించిన కష్టాలు చెప్పాలంటే ఇవేళ ప్రతీ చోటా రైతాంగం బాధలు పడుతున్నారు. వాళ్లకు గిట్టుబాటు ధరలు లేక మిర్చి గానీ, పత్తి గానీ రూ.3,000 కు అమ్ముకుంటే ఈరోజు దళారులు రూ.6,000/-, రూ.7,000/- లకు అమ్ముతున్నారు. పత్తి విషయం గానీ, మిర్చి విషయం గానీ, ధాన్యం విషయంలో గానీ మేము ఎంఎస్‌పీ పెంచామని చెబుతున్నారు. మేము ఎంఎస్‌పీ కోసం దెబ్బలాడాం, పోట్లాడాం. ప్రభుత్వం కూడా దాన్ని పెంచడానికి ప్రయత్నం చేసింది. కానీ రూ.1250/-, రూ.1350/- ఉన్నా రైతు కల్లంలో రూ.700/-లకు, రూ.800/-లకు తెగనమ్ముకుంటున్నారు. తరువాత ఈరోజు.....

శ్రీ డి.శ్రీధర్ బాబు: సార్, ఈరోజు కనీస మద్దతు ధర విషయంలో నాకు ఇంకా గుర్తుంది, నేను మొదటి సారి శాసన సభ్యునిగా 1999వ సంవత్సరంలో ఎన్నికైనప్పుడు చంద్రబాబు నాయుడు గారు మా జిల్లాకు వచ్చారు. కనీస మద్దతు ధర గురించి మా సహచర శాసన సభ్యులతో కలిసి వారి దగ్గరకి వెళ్లి అడిగాం. మీరు వెళ్లి రైస్ మిల్లర్లను అడగండని వారు చెప్పారు. అప్పుడు నేను కూడా ఉన్నాను. పేపర్‌లో కూడా వచ్చింది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా,

శ్రీ డి.శ్రీధర్ బాబు: సార్, ఆ విషయం ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. మా జిల్లా పేపర్‌లో కూడా వచ్చింది. పెద్దలు నర్సింహులు గారు కూడా అప్పుడు మా పార్టీలో ఉన్నారు. నేను మీకున్న అనుభవాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని మీరిచ్చే మంచి సూచనలు కూడా దృష్టిలో పెట్టుకుని రైతులకు సంబంధించిన సంక్షేమం విషయంలో రూ.1250/-, రూ.1280/-లకు కామన్ వెరైటీ గానీ, గ్రేడ్ 'ఎ' వెరైటీకి సంబంధించిన వరి కొనుగోలు విషయంలో మొత్తం దేశ వ్యాప్తంగా ఆదర్శనీయంగా చేస్తున్నాం. మహిళా గ్రూపుల తరఫున ఈరోజు ఏ రైతుకు కూడా ఇబ్బంది రాకుండా కనీస మద్దతు ధర ఇచ్చే కార్యక్రమం, ప్రయత్నం పూర్తి స్థాయిలో చేస్తున్న నేపథ్యంలో పెద్దలు చూస్తూ కూడా ఆ విధంగా మాట్లాడటం బాధాకరమనిపిస్తున్నది. నేను వారిని ఏమనడం లేదు. ఈరోజు ఖమ్మం జిల్లాకు సంబంధించి కూడా ఎక్కడైనా మహిళా గ్రూపుకు సంబంధించి కొనుగోలు కేంద్రం కావాలి, కొనుగోలు కేంద్రం ద్వారా కనీస మద్దతు ధర ఇచ్చే కార్యక్రమం చేయాలని ఎవరైనా చెబితే తప్పకుండా చేస్తాం. ఎక్కడైనా కొనుగోలు కేంద్రం లేకుండా ఉంటే దాన్ని సవరణ చేసుకుని రబీ క్రాప్ నాటికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈరోజు స్వశక్తి మహిళా గ్రూపుల ద్వారా, కోఆపరేటివ్ సహకార సంఘాల ద్వారా ఆదర్శనీయంగా కొనుగోలు చేస్తున్నాం. డిసిఎమ్ఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్నాం. కొనుగోలు ప్రక్రియ ఎందుకు మొదలు పెట్టామంటే కనీస మద్దతు ధరకే రైతుకు సంబంధించిన వరిని కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ సందర్భంలో ఎక్కడన్నా లోపాలుంటే సవరణ చేసుకోమని చెప్పండి. రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చే

కార్యక్రమంలో వెనుకాడకుండా ముందుకు పోతున్నాము. కేవలం రూ.700/- వస్తున్నాయని చెబితే ఎట్లా సార్? రూ.1250/- ఇస్తుంటే రూ.700/- ఇస్తున్నామని చెప్పడం కరెక్ట్ కాదు. మేము చేస్తున్న పాలసీ నిర్ణయాల్లో ఎక్కడన్నా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా మేలు చేసే కార్యక్రమం చేస్తాం.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, మంత్రి గారికి అంత ఆవేదన, ఆందోళన అక్కర లేదు. నేనేమంటున్నానంటే ఎంఎస్పీ పెంచిన మాట వాస్తవం. కానీ ఇంతకు మాదిరిగా కూలీలతో కోతలు కోసి, మోపులు కట్టి, కుప్పలు వేసి ఉగాది రోజున నూర్చుకునే పరిస్థితులు లేవు. ఈనాడు కూలీలు కోయడం లేదు. ఆరోజుకారోజు ఉదయం కోస్తే సాయంత్రానికి అమ్మాల్సిన పరిస్థితి ఉంది. అమ్మే టైముకు మార్కెట్లో ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదు. రోడ్ల మీద పోసుకోవడానికో, పొలంలో పోసుకోవడానికో తడి వడ్లు ఒక్క రోజు కూడా కుప్ప పోస్తే నిలువవు. మక్కిపోతాయి, మంటలు వస్తాయి. నేను కూడా ధాన్యం పండిస్తాను. ఆరోజుకారోజు రోడ్డు మీద పోసి అమ్ముకుంటే తప్ప ఆ రైతు ధాన్యం ఇంటికి తీసుకు వెళ్లే పరిస్థితి లేదు. ఇంతకు ముందు కొట్లల్లోనో, ధాన్యాగారాల్లోనో ధాన్యాన్ని నిలవ ఉంచుకుని ఎప్పుడో ఒకప్పుడు అవసరం వచ్చినప్పుడు అమ్ముకునే పరిస్థితి ఉండేది. ఈనాడు వరి పండించే రైతులు ఆ సాయంత్రానికే అమ్ముకునే పరిస్థితి.

నీలం తుఫాను, జల్ తుఫాను, మీనా తుఫాను, ఐనా తుఫాను వచ్చాయి. అప్పుడు రైతుల విషయంలో ఏమి జరిగింది. ఆ తుఫానులలో మీరు నష్ట పరిహారంగా ఎంత లెక్కేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు? వాళ్లు ఎప్పుడిచ్చారు? ఇంత వరకు నీలం తుఫానుకు సంబంధించి ఏ రైతుకన్నా డబ్బులిచ్చినట్లుగా ప్రభుత్వం దగ్గర దాఖలాలున్నాయా? మీది రైతు ప్రభుత్వం, మీరు మాటలు చెబుతుంటే మేము వినాలి. నేను జరిగేటు వంటి కష్టాలు, నష్టాలు మీముందుంచుతున్నాను. మీరు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి దానికి సవరణలు చేయమని చెబుతున్నాను. గవర్నర్ ప్రసంగంలో ఇటువంటి ముఖ్యమైన విషయాలు, మౌలికమైన విషయాలు, ప్రధాన విషయాలు చర్చించకుండా ఆ విధానపత్రంలో జొప్పించకుండా వేరే విషయాలను జొప్పించారు కాబట్టి ఈ రాష్ట్రానికి కావలసిన ప్రధాన అంశాలను మీ ముందుంచుతున్నాను. అందుకనే విద్యుచ్ఛక్తి విషయం గానీ, రైతాంగం విషయం గానీ మీరు మరలా ఒకసారి పునః పరిశీలించుకుని మీ కార్యక్రమాలను సరిదిద్దుకుని....

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఒక్క నిమిషం తుమ్మల నాగేశ్వరరావు గారూ. మంత్రి గారు మీరు అడిగిన విషయానికి స్పందిస్తున్నారు. కన్నా లక్ష్మీ నారాయణ గారూ మాట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రభుత్వ విధానం పట్ల కాకుండా ఎక్కడో ఒక చోట జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే తప్పు లేదు. కానీ ఇది రైతు ప్రభుత్వం, నీలం తుఫాన్కు ఇంత వరకూ ఒక్క రూపాయి ఇవ్వలేదు అని చెప్పి మేము వినాలి అంటే ఖచ్చితంగా మాది రైతు ప్రభుత్వం. ఇందాక గౌరవ మిత్రులు ధర్మాన ప్రసాదరావు గారు చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఆరు సంవత్సరాలు కరువు వచ్చినా రూ.1500/-ల నుంచి ఇన్పుట్ సబ్సిడీ పెంచని పరిస్థితి అప్పటిది. కానీ ఇవేళ 2005వ సంవత్సరంలో, 2007 లో, 2009 లో, 2011 లో, 2012వ సంవత్సరంలో కూడా పెంచాం. ఎప్పుడైనా సరే రైతు కష్టానికి, నష్టానికి, అవసరానికి రైతుతో పాటున్నాం. ఖచ్చితంగా మాది రైతు ప్రభుత్వం. రైతు కోసమే ప్రొక్యూర్మెంటు విధానాలను మార్చాం. ముఖ్యమంత్రి గారు కేబినెట్ సబ్ కమిటీ వేసినప్పుడు గౌరవ సభ్యులు శ్రీధర్బాబు గారి నాయకత్వంలో మేము చంఢీగడ్ గానీ

పంజాబ్ గానీ తిరిగి వచ్చి మొత్తం ప్రొక్యూర్‌మెంటు విధానాన్ని మార్చాం. మీకెప్పుడైనా ఆ ఆలోచన వచ్చిందా అని నేనడుగుతున్నాను. కానీ ఈరోజున మేము రైతు అవసరానికి, కష్టానికి రెండింటికీ రైతు వెంట ఉన్నాం. మాది ఖచ్చితంగా రైతు ప్రభుత్వమని చెప్పుకోవడానికి మాకు హక్కుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, ఎంఎస్‌పీ పెంచారని నేనే చెప్పాను. కానీ ఆనాటి వ్యవసాయ ఖర్చులు, ఈనాటి వ్యవసాయ ఖర్చులను ఒక్కసారి మననం చేసుకోండని చెబుతున్నాను. మీరు హెక్టార్‌కు ఇచ్చిన రూ.10,000 రైతుకు ఆనాడున్న రూ.300/-లకి డిఏపి, లేదా రూ.180/-లకి యూరియా ఈరోజు మీరివ్వగలుగుతారా? మీరు నాలుగు సార్లు ఎంఎస్‌పీ పెంచితే 12 సార్లు ఎరువుల ధరలు పెరిగాయి. ఈరోజు రూ.1200/-, రూ.1500/- పెట్టి లాఠీ దెబ్బలు తిని రక్తం చిందిస్తే తప్ప మందు కట్టలు దొరకని పరిస్థితి మేము చూసాం. అన్ని జిల్లాల్లో, అన్ని నియోజక వర్గాల్లో తలకాయలు పగల కొట్టి మందు కట్టలు తీసుకు వెళుతుంటే... రూ.1200/-లో, రూ.1300/-లో, రూ.1500/-లో బ్లాకులో కొనుక్కునే పరిస్థితి ఉంది. ఎంఎస్‌పీ పెంచామని చెబుతున్నారు. రైతుల బాధలు ఏరకంగా ఉన్నాయో ఒకసారి అర్థం చేసుకోమని లక్ష్మీ నారాయణ గారికి చెబితే మాది రైతు ప్రభుత్వం అంటున్నారు. రైతు ప్రభుత్వం కాబట్టే ఇంత మంది చనిపోయారని లెక్కలు చెబుతున్నాం. జిఎస్‌డీపీ గ్రోత్ రేటు చూడండి. వ్యవసాయం ఎందుకు పడిపోయింది? మీ ఫలితాలు మంచిగా ఉంటే, మీ పరిపాలన ఇంత సౌలభ్యంగా ఉంటే, మీరు రైతు పక్షమైతే అన్ని వేల మంది రైతులు చనిపోవడానికి కారణమేమిటి, దిగుబడులు తగ్గటానికి కారణమేమిటి, రైతులు బజారున పడటానికి కారణమేమిటి? మందు కట్టలు కావాలంటే బజారున పడాలి, వడ్లు అమ్ముకోవాలంటే రైతులు బజారున పడాలి. పత్తి అమ్ముకోవాలంటే బజారున పడాలి, మిర్చి అమ్ముకోవాలంటే బజారున పడాలి. ఎప్పుడైనా ఈ ప్రభుత్వం సరైన సమయంలో, సక్రమమైన మద్దతు ధర ఇచ్చిందా అని ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను. అధ్యక్షా, అందుకనే ఈ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక ప్రభుత్వం. రైతాంగం పేరు చెప్పుకుని, గోముఖవ్యాఘ్రం లెక్క మేకవన్నె పులి లెక్క రైతులను భక్షిస్తున్నారు తప్ప రైతులను రక్షించే ప్రభుత్వం కాదని చెప్పడానికి నేను వెనుకడుగు వేయడం లేదు. వెనుకడుగు వేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని కూడా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.50

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు కూడా గతంలో ఇరిగేషన్ శాఖా మంత్రిగా పని చేశారు. రైతు మందు కట్టకోసం షాపు దగ్గరకు రాకుండానో, సొసైటీకి పోకుండానో మందుకట్ట ఇంటికే వచ్చిన సందర్భం ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా వుందా అధ్యక్షా? కానీ, ఒక్క విషయం అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో 2003-2004 వరకు 40 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఆ రోజున ఇస్తే, ఈ రోజున అంటే 2012-2013 సంవత్సరానికి 80 లక్షల మెట్రిక్ టన్నులు ఇచ్చాము. నూరు శాతం పెంచాము. ఆ రోజున 2003-2004 సంవత్సరంలో ఫెర్టిలైజర్ సబ్సిడీ రూ.1956 కోట్లు వుంది. ఇవాళ 2012-2013 సంవత్సరానికి రూ.9,200 కోట్లు ఫెర్టిలైజర్ సబ్సిడీ సంవత్సరానికి ఇస్తున్నాము. అదే విధంగా ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఫెర్టిలైజర్ సబ్సిడీ 2003-2004 లో రూ.1956 వుంటే, ఇవాళ రూ.9,200 ఫెర్టిలైజర్ సబ్సిడీ ఇస్తున్నాము. నూటికి నూరు శాతం ఫెర్టిలైజర్ల క్వాంటిటీ పెంచాము, సబ్సిడీ పెంచాము. ఆ రోజున సొసైటీలకు ఇచ్చేవారు కాదు. ప్రైవేటు డీలర్ల ద్వారా అమ్మించేవారు. మేము ఈ రోజున రైతులకు సొసైటీల ద్వారా ఎరువులు అమ్మిస్తున్నాము. అవసరమైన చోట 70, 80 శాతం కూడా సొసైటీలకిచ్చి వారి ద్వారా అమ్మిస్తున్నాము. ఖచ్చితంగా మాది రైతు ప్రభుత్వమే. రైతుల ఆత్మహత్యలు, కిడ్నీలు అమ్ముకోవడం మీ దగ్గర నుండే మొదలయ్యింది. మీరు రైతు ప్రాణానికి విలువ కట్టారు. 1996 లో రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ.10,000

నుండి రూ.1,00,000 కి పెంచామన్నారు. కానీ, 1997కి వచ్చేటప్పటికే మా లక్ష రూపాయల గురించే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆపారు. 2004లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1997 జూలై నుండి మేం బకాయిలు చెల్లించాము. విలేజ్ అసిస్టెంట్ వచ్చి ఇది రైతు ఆత్మహత్య అని ధృవీకరిస్తే, రూ.1,50,000 పరిహారం ఇచ్చాము. ఖచ్చితంగా రైతు శ్రేయస్సుకోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రతి కార్యక్రమం తీసుకున్నాం. కష్టానికి, నష్టానికి, అవసరానికి రైతుతోబాటు మేం వున్నామని చెబుతున్నాము. ఖచ్చితంగా మాది రైతు ప్రభుత్వమేనని చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: తమ్మల నాగేశ్వరరావు గారు సీనియర్ మెంబర్. వారికి సబ్జెక్టు తెలుసు, వారు చెబుతారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: జరిగిన సంఘటనల్ని చెప్పకుండా మనం మభ్యపెట్టాలనుకున్నా....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: మీరు చెబితే నేనూ చెప్పవలసి వస్తుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: చెప్పండయ్యా... చెప్పండయ్యా... మేం అడిగే హక్కుంది. నువ్వు చెప్పే హక్కుంది. చెప్పుకోండి...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఒక్క నిమిషం... నేను గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు గారూ... అన్నాను.

MR.DEPUTY SPEAKER: Please leave it at that.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, నేను తుమ్మల నాగేశ్వరరావు గారూ.. అని సంభోదించాను. కానీ, వారు నన్ను నువ్వు అంటున్నారు. మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే ఈ సభలో గౌరవప్రదంగా మాట్లాడుకోవడం మంచిది. ఆ విధంగా మీరు చెప్పండి, మాట్లాడండి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. మీరు కూడా సీనియర్ శాసన సభ్యులు. ఆ విషయాన్ని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడటం అలవాటు చేసుకుంటే బాగుంటుంది అధ్యక్షా.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: లక్ష్మీ నారాయణ గారూ... మాకు అడిగే హక్కుంది, మీకు చెప్పే హక్కుంది అన్నాను. మీకు అన్నాను. మీకు అంటే ప్రభుత్వానికి అని. అది వినడంలో పొరపాటు వుంటే సవరించుకోండి. రైతులకు సంబంధించి గాని, విత్తనాలకు సంబంధించి గాని, ఎరువులకు సంబంధించి గాని రాష్ట్రంలో జరిగిన సంఘటనలన్నీ తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. పంపించండి అధ్యక్షా. ఇవి దాస్తే దాగేవి కావు. ప్రతిరోజూ రోడ్డు మీద జరిగే సంఘటనలు. ప్రతి నిత్యం కళ్లారా చూసే సంఘటనలు. అందరం కూడా దెబ్బలు తిని, పోలీసు కేసులున్నటువంటి సంఘటనలు. ఇందులో ఒక్కటి కూడా తీసేయాల్సింది లేదు, చెప్పాల్సింది లేదు. దాన్ని సవరించుకోండని చెబుతున్నాను.

మీరు క్వాంటిటీ ఇంత పెంచినా కూడా మందు కట్టలు దొరకని పరిస్థితి ఎందుకు వస్తుంది? అదే విధంగా పోలీసులు లాఠీ దెబ్బలు తినాల్సిన పరిస్థితి ఎందుకు వస్తున్నది? ఇంత గొప్ప రైతు ప్రభుత్వం అనుకున్నప్పుడు, రైతులకు ఇబ్బందులు ఎందుకు వస్తున్నాయి? ఇంతమంది రైతులు ఎందుకు

చనిపోతున్నారనేది మళ్లొక్కసారి పునః పరిశీలించుకోమని చెబుతున్నానే తప్ప, ఇందులో దాయగలిగింది గాని, దాచాల్సిన అవసరం గాని ఎవ్వరికీ లేదు. వాళ్లకీ లేదు, మాకూ లేదు. ఇంత అరిష్టం జరుగుతోంది. రైతు ప్రభుత్వం అని మీరు చెప్పుకుంటున్నారు కాబట్టి, రైతాంగానికి ఇంత నష్టం జరుగుతోంది, ఇన్ని కష్టాలున్నాయని చెప్పి ప్రభుత్వం ముందుంచదలుచుకున్నాను.

దీంట్లో రైతాంగానికి సంబంధించి ప్రధానమైనవి వ్యవసాయానికిచ్చే విద్యుచ్ఛక్తి, అలాగే జలయజ్ఞం కూడా. దాని గురించి ఈ సభలో ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఎందుకంటే ఈ సభలో అనేక సందర్భాల్లో ప్రస్తావించాము, అనాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు సమీక్షిస్తామన్నారు, మధ్యలో ముఖ్యమంత్రిగా వచ్చిన శ్రీ కె. రోశయ్య గారు సమీక్షిస్తామన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా సమీక్ష చేసి, తప్పనిసరిగా ప్రయారిటీస్ పెట్టుకుని ఒక జల విధానాన్ని పెట్టుకుని, గతంలో జరిగిన లోటుపాట్లు గానీ, అక్రమాలు గానీ, అన్యాయం గానీ ఈ రైతాంగానికి ఈ రాష్ట్రానికి జరగకూడదు, దీన్ని సవరించుకుందామని చెప్పారు. కానీ, ఆయన గారికి వేరే రకమైన అంశాల్లో దృష్టి సారించాల్సి వున్నందున దీన్ని సమీక్షించేందుకు సమయం దొరకలేదు. మళ్లీ ఒక్కసారి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంత త్వరగా మీరు దీని మీద నిర్ణయాలు తీసుకుంటే ఈ రాష్ట్రానికి అంత మేలు చేసిన వాళ్లవుతారు. లేకపోతే విద్యుచ్ఛక్తి మాదిరిగా ఇది కూడా ఈ రాష్ట్ర ప్రజలకు మీరు వేసే మరొక గుదిబండ తప్ప వేరొకటి కాదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మేం మొట్టమొదటి రోజు నుండి చెబుతున్నాము. 2004-2005 లో ఈ జలయజ్ఞం మీద ఏదైతే మా అభిప్రాయం చెప్పామో, దాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రాధాన్యతనివ్వలేదు, ప్రణాళిక లేదు. అస్తవ్యస్థంగా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో లక్షల కోట్లు ఖర్చుపెట్టినా కూడా ఈ రాష్ట్రం బయటపడదు అని చెబితే బుల్‌డోజ్ చేసుకున్నారు. ప్రణాళిక లేకుండా చేసుకున్నారు. నిబద్ధత లేకుండా చేసుకున్నారు. నిజాయితీ లేకుండా చేసుకున్నారు. ఈ రోజు సభలో అన్ని జిల్లాల శాసన సభ్యులున్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఈ జిల్లాలో, ఈ పథకాన్ని సంపూర్ణంగా పూర్తి చేయగలిగాము అని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పే పరిస్థితి లేదు. అందుకోసమే ఇది బాధతో చెప్పేటటువంటి విషయం.

ఈ రోజు ఇందిరాసాగర్ విషయం చూస్తే... మీక్కూడా తెలుసు. నేను ఇప్పటికే మూడు, నాలుగు సార్లు మంత్రి గారితో, అధికారులతో సంప్రదించాను. కానీ, హెడ్‌వర్క్స్ ఎక్కడ పెట్టాలనేది ఈ 9 సంవత్సరాలు గడిచిన తరువాత ఆలోచన చేయాలని చెబుతున్నారు. రూ.1200 కోట్లు ఖర్చుపెట్టారు. నదిలో నుండి మోటార్లు ఎక్కడ పెట్టి, ఎక్కడ నుండి లిఫ్ట్ చేయాలో ఈనాడు ప్రభుత్వానికి ఆలోచన లేదు, అధికారులకు ఆలోచన లేదు. మేము అడుగుతోంటే బుల్‌డోజ్ చేసుకుంటూ వెళుతున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము. మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము. అధ్యక్షా, మీరు కూడా అనేక సమావేశాల్లో పాల్గొన్నారు. కానీ, ఇప్పటివరకు వాటికి రెమిడీ గాని, నిర్ణయం గానీ రాలేదు. వందల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగమౌతోంది. రోశయ్య గారున్నప్పుడు, కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చినప్పుడు - దుమ్ముగూడెం, టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నిరర్థకమైనటువంటిది, రాజ్యాంగ విరుద్ధమైనటువంటిది, సాంకేతిక పరంగా ఉపయోగం లేనటువంటిది, ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతాంగాన్ని ముంచేటటువంటి ప్రాజెక్టు అని, దీన్ని పునఃపరిశీలించమని మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశాం. కానీ, ఆ ప్రాజెక్టు మీద రూ.750 కోట్లు కాంట్రాక్టరుకు దారాదత్తం చేశారంటే, ఇది జలయజ్ఞం పూర్తి చేసే విధానమా, లేకపోతే కాంట్రాక్టర్లను మేపే విధానమా ఒక్కసారి ఈ ప్రభుత్వాన్ని ఆలోచన చేసుకోమని అడుగుతున్నాను.

3.35 చొప్పున ఇవ్వాల్సిన సర్వే చార్జెస్‌ని మీరు 3.5 చొప్పున లెక్కగట్టి, వందల కోట్ల రూపాయలు టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయకుండా, కాంట్రాక్టరు ఆ జిల్లాకి కూడా రాకుండా,

రూ.750 కోట్లు డ్రా చేయగలిగారంటే ఈ ప్రభుత్వం పని చేస్తోందా, లేకపోతే నిద్రపోతుంటే వాళ్లు దోచుకుపోతున్నారా అన్నది ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఈ రకంగా అన్ని జిల్లాల్లో వున్న ప్రాజెక్టులు వున్నాయి. ఈనాడు గ్రావిటీ ద్వారా నీరొచ్చే ప్రాజెక్టులన్నీ పూర్తి చేయగలిగాము.

ఇక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయానికి వస్తే, మీరు ఎస్ఎల్‌బిసి పూర్తి చేసిన తరువాతనే గోదావరి నదీ జలాలను ఎత్తిపోతల పథకాల ద్వారా వాడుకోవాలని కొన్ని కన్సీల్ చేశాము. మేం ఏం చెబుతున్నామంటే సైమల్టేనియస్‌గా వాటికి కూడా విద్యుచ్ఛక్తిని ఇచ్చే విధంగా మీరు ఆలోచన చేయండని చెబుతున్నాము. ఇప్పటికే 5000 మెగావాట్ల డెఫిసిట్‌లో వుంటే, రేపు 10000 మెగావాట్లు ఈ పవర్ ప్రాజెక్టులకు ఇవ్వాలి అంటే నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎల్లంపల్లి, కాంతానపల్లి, దుమ్ముగూడెం, గుత్ప, అలీసాగర్, తాటిపూడి, పుష్కరం వంటివి కరెంటు లేకుండా ఒక్క ప్రాజెక్టు కూడా నడిచే పరిస్థితి లేదు. ఆ కరెంటు గురించి అడిగితే మీరు మాట్లాడరు. ఆ కరెంటు ఏ రకంగా ఇవ్వగలుగుతారంటే మాట్లాడరు. దానికి ఎన్ని వేల కోట్లు కావాలంటే మాట్లాడరు. ఇప్పటి ప్రాజెక్టులకే రూ.2 లక్షల కోట్లు. ఈ రోజున్న ధరల ప్రకారం రెండు లక్షల కోట్లు అయితే, వీళ్లు మొదలు పెట్టినటువంటి ప్రాజెక్టులు పూర్తి చేసే అవకాశం వస్తుంది. అయినాసరే, పూర్తి చేయమని అడుగుతున్నాము. ఇప్పటికైనా ప్రణాళికాబద్ధంగా చేయమని అడుగుతున్నాము.

మ.2.00

ఇరిగేషన్ ప్రాజెక్టులకు తెలుగుదేశం వ్యతిరేకం కాదు. ఒక్క ప్రాణహిత-చేవెళ్ల మేం కన్సీల్ చేయలేదు. దానికి మేము ఇచ్చంపల్లి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకోమని చెప్పాం. ముఖ్యమంత్రి గారికి కూడా ఒక అపోహ వుంది. పోలవరం కడితే అన్ని సమస్యలు పరిష్కారమౌతాయని అనుకుంటున్నారు. పోలవరం కట్టాల్సిందే. కానీ, పైన రిజర్వాయర్లు లేకుండా, భూపాలపట్నం రిజర్వాయర్ లేకుండా, ఇచ్చంపల్లి రిజర్వాయర్ లేకుండా పోలవరం ప్రాజెక్టులో మీకు అనుకున్న ఫలితాలు వచ్చే అవకాశం లేదు. అయితే, మూడు వేల నుండి నాలుగు వేల టిఎంసిలు సముద్రంలో కలిసే గోదావరి జలాన్ని ఈ రాష్ట్రం వాడుకోవాలి. కానీ, ఎత్తిపోతల పథకాల ద్వారానే వాడుకోవాలి. ఒకే ఒక్క గ్రావిటీ ప్రాజెక్టు పోలవరం. అందులో మీరు నిల్వ చేయగలిగేది, ట్రాన్స్‌ఫర్ చేయగలిగేది 80 టిఎంసీలు మాత్రమే. ఆ 80 టిఎంసీలు వర్షాకాలం వచ్చినప్పుడు ఎక్కడ పెడతారు అధ్యక్షా? జూలై, ఆగస్టులో కృష్ణా బ్యారేజీ కూడా పొర్లుతూనే వుంటుంది. అందులో పట్టేది మూడు టిఎంసీలు మాత్రమే. మీ పోలవరం కెపాసిటీ 80 టిఎంసీలు. అది నిండిన తరువాత రాజమండ్రి తరువాత సముద్రంలో కలవాల్సిన నీళ్లు, విజయవాడ తరువాత సముద్రంలో కలుస్తాయే తప్ప, దానికి వేరే మార్గం లేదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ 80 టిఎంసీల ద్వారా 7 లక్షల ఎకరాల పోలవరం ఆయకట్టు గాని, 14 లక్షల ఎకరాల కృష్ణా డెల్టా స్టెబిలైజేషన్ గాని, విశాఖపట్నం ఇండస్ట్రియల్ వాటర్ గాని, ప్రకాశం జిల్లాకు తరలించే 80 టిఎంసిల నీరు గాని, ఆ ఫలితాలు మీరు సాధించలేరని మేము ఘంటాపథంగా చెప్పగలుగుతున్నాం. అయినాసరే పోలవరంప్రాజెక్ట్ నిర్మాణం చెయ్యాలని చెప్పి తెలుగుదేశం పార్టీ ఆశిస్తోంది. కానీ, అందులో మీరు వ్యవహరించిన తీరు, పద్ధతులు ఆమోదయోగ్యంగా లేవని విజ్ఞప్తి చేశాం. కానీ, అవే తప్పులు పదేపదే జరుగుతున్నాయి. అది ముఖ్యమంత్రి గారు సొంతంగా చేశారని మేం భావించడం లేదు. ఎక్కడి నుంచైనా గాని ఒత్తిడులు వస్తే, దానికి ఈల్డ్ అవుతారని కూడా మేము అనుకోం. ఎందుకంటే నేను మొండి మనిషిని, ఎవరికీ భయపడును అని వారు చెబుతున్నారు. మాకు సంతోషం. మా ముఖ్యమంత్రి ఎవ్వరికీ భయపడకూడదు. ఎవ్వరికీ తలొంచకూడదు. కానీ, పోలవరంలో ఎక్కడో ఒక చోట తలొంచారేమోనని అనుమానం వస్తోంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే అధ్యక్షా.... ఒక్క నిమిషం.. ఒక్క నిమిషం..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎస్... ముఖ్యమంత్రి గారూ...

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, తల వంచిందల్లా రాష్ట్రానికి మేలు జరుగుతుంది కాబట్టి, 14 శాతం కంటే తక్కువ రేటు వచ్చింది కాబట్టి, రాష్ట్రానికి మేలు జరుగుతుంది కాబట్టే నేను దానికి ఒప్పుకున్నాను తప్ప, ఎవ్వరికీ తలొంచి కాదు. అది లీస్ట్ టెండరు. దగ్గరదగ్గరగా 600 పైచిలుకు... రేపు కరెక్టుగా మీకు సమాధానం చెప్పేటప్పుడు చెబుతాను. మీరు చెప్పిన అంశంలో ఎక్కడైనా గానీ నేను కాంప్రమైజ్ కాను. ఎస్పెషల్లీ ఫైనాన్షియల్ ఇష్యూస్‌లో రాష్ట్రానికి ప్రత్యేకంగా మేలు జరిగేటప్పుడు తప్ప, పోలవరంలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాలేదని స్పష్టంగా తెలియజేయడం జరుగుతోంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు సార్. మేం కూడా అట్లాగే వుండాలని కోరుకుంటున్నాము. మా ముఖ్యమంత్రి గారు ఆ రకంగానే వుండాలని కోరుకుంటున్నాము. కానీ, కాంతానపల్లి ప్రాజెక్టు ఎస్టిమేట్స్ రెడీ అయ్యి నాలుగేళ్లు అవుతోంది. టెండర్లు పిలుస్తామని 2009 నుండి చెబుతున్నారు. అది మొదలుపెడితే హైదరాబాదుకి నీళ్లు ఇచ్చేందుకు గాని, లేదంటే శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్ స్టెబిలైజేషన్‌కు గాని, గోదావరి ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ప్రాజెక్టు ఈ కాంతాలపల్లి. దానికి టెండర్లు పిలిచేందుకు నాలుగు సంవత్సరాలు పట్టింది. గతంలోనే ఇపిసి పద్ధతిలో పోలవరం టెండర్లు పిలిచారు. కానీ, ఇపిసిలో పిలిచిన టెండర్లు ఏ ప్రాజెక్టులో క్యాన్సిల్ కాలేదు. ఒక్క పోలవరం ప్రాజెక్టులో మాత్రం క్యాన్సిల్ అయ్యాయి. ఇన్ని ప్రాజెక్టులు ఆగిపోయినా కూడా ఏ ప్రాజెక్టులో వున్న కాంట్రాక్టరుని మీరు టెర్మినేట్ చేయలేదు, విత్‌డ్రా చేయలేదు. కేవలం పోలవరంలోనే విత్‌డ్రా చేశారు. దానికి సంబంధించిన ఎస్టిమేట్స్ ప్రకారం ఆ రోజున టెండర్లు పిలిచినప్పుడు ఎంత వున్నాయో, మీరు నిన్న టెండర్లు పిలిచినప్పుడు ఎంతున్నాయో అర్థం చేసుకుంటే, మీకొచ్చినటువంటి 14 పర్సంట్ లెస్‌ని రాష్ట్ర ప్రజలు అభినందిస్తారు. కానీ, అంతకుముందు మీరు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాతనే టెండర్లు పిలిచారు. ఎల్-1, ఎల్-2 లు బిడ్డింగ్‌కి వచ్చాయి. ఎల్-1 డిస్‌క్వాలిఫై అయినప్పుడు, అర్హత లేనప్పుడు, మీరు ఎల్-2కి టెండర్లు ఇవ్వాల్సి వుంది. కానీ మీరివ్వలేదు. రెండేళ్లు కాలయాపన చేసి మళ్లీ ఇచ్చారు. ఇచ్చిన దాంట్లో కూడా వాళ్ల సర్టిఫికెట్లు బూటకమని, వాళ్లకి క్వాలిఫికేషన్ లేదని, వాళ్ల పత్రాలన్నీ కూడా బోగస్ పత్రాలని చెప్పినప్పటికీ కూడా డిస్‌క్వాలిఫై అయినటువంటి, అర్హత లేని కాంట్రాక్టర్లతో మీరు టెండర్లు ఓపెన్ చేశారు. ఓపెన్ చేసిన తరువాత, ఉన్నటువంటి వాటిల్లో అర్హత లేకపోయినా కూడా లెస్ రేటు కాబట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం మీరిచ్చారు. కానీ, ఇందులో ఆశ్చర్యం గొలిపే విషయమేమంటే – హైకోర్టు వారు పోలవరం టెండర్లు మాకు చెప్పకుండా ఫైనలైజ్ చేయొద్దని మీకు చెప్పారు. అయినాసరే అర్థరాత్రి మీరు నోటిఫై చేశారు. తెల్లారి పొద్దు పొడవక ముందే ట్రాన్స్టాయ్ కంపెనీ రాజమండ్రిలో పనులు ప్రారంభించిందంటే ఇంత స్పీడైన ప్రభుత్వం, ఇంత త్వరితగతిన పనులు చేసే ప్రభుత్వం, ఇంత త్వరగా నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వం ప్రపంచంలోనే లేదు. అది ఆంధ్ర రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం తప్ప వేరొకటి కాదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అర్థరాత్రి నోటిఫికేషన్‌కు స్పందించి ట్రాన్స్టాయ్ కంపెనీ వాళ్లు రాజమండ్రి పోలవరం బ్యారేజీ దగ్గరే కూర్చుని కొబ్బరికాయ కొట్టడానికి రెడీగా వున్నారంటే ఎంత మతలబు జరిగిందో, ఎంత మేళ్లు జరిగాయో, వాళ్లు ఎంత త్వరితగతిన చేయగలిగారో, ఆ రకంగా చేయడానికి కారణాలేంటో తెలియాలి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: హైకోర్టులో వున్న అంశం హైకోర్టులో చూసుకుంటారు, ఇక్కడ మాట్లాడాల్సిన అవసరం లేదు. సబ్ జ్యుడిస్ అది. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయాలో చేస్తుంది. ఒక్క విషయం.

త్వరగా ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ఆలోచన వుంది. వారికి వర్క్స్ అలొకేట్ అయిన తరువాత, కాంట్రాక్టు ఇచ్చిన తరువాత ఎప్పుడైనా వాళ్లు పనులు మొదలుపెట్టుకోవచ్చు. దానికి మనం ముహూర్తం పెడతామా? వాళ్లు మంచి రోజు చూసుకుని పని ప్రారంభించుకుంటారు. ఆ రోజున ఆ ప్రాంతంలో వుండే రైతులు అక్కడికి పోయి కొబ్బరి కాయ కొట్టారు. ఎవరో వేరే వాళ్లు పోయి కొబ్బరి కాయ కొట్టలేదు. మీకు పూర్తిగా సమాధానం ఇచ్చేటప్పుడు, ఆ విషయమై నేను సమాధానం ఇస్తాను. కానీ మీరు రాష్ట్ర ప్రభుత్వం ఏదో పొరపాటు చేసిందని, రాష్ట్ర ప్రజలకు ఒక మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి పొరపాటు చేయలేదు. నేను సమాధానమిచ్చేటప్పుడు ప్రతి అంశాన్నీ కూడా మీకు స్పష్టంగా చెప్పడం జరుగుతుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అట్లా అనుకుంటూనే ముఖ్యమంత్రి గారు మూడు సార్లు లేచారు. నేను చెప్పేటప్పుడు ఆయన గారు సావధానంగా వినాలనే విషయాలు చెబుతున్నాను. ఆయన గారికి చెడ్డ పేరు రాకూడదు. ఆయన గారు తలవంచని ముఖ్యమంత్రి. ఎక్కడా కూడా మాట పడకూడదనే భావన తప్ప, విమర్శించాలనే ధోరణి కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. మాకు విమర్శించాలనే ధోరణి గాని, ముఖ్యమంత్రిని అనుమానించాలనే ధోరణి గాని లేదు. కేవలం ప్రజల్లో వున్న అభిప్రాయాన్ని మాత్రమే చెబుతున్నాను. పోలవరం ప్రాజెక్టు అంటే ఒక చెక్ డ్యాం కాదు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాదు. లేకపోతే ఐదు వేలకో, పది వేలకో పూర్తి చేసేటటువంటి మట్టి కట్ట కాదు. పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టర్లను రాత్రి 12 గంటలకు మీరు నోటిఫై చేస్తే, సూర్యుడు పొద్దుపొడవక ముందే ట్రాన్స్‌ట్రాయ్ వాళ్లు కొబ్బరి కాయ కొట్టారంటే ఇంత త్వరితగతిన పనులు మొదలుపెట్టడానికి కారణాలేంటనేది మీరు క్లారిఫై చేయాల్సిన అవసరముంది. అది కూడా భూమి పూజ మీరే చేస్తారని చెప్పారు. అయినా సరే, రైతులతో చేయించారు. చేయించాలి. ఎందుకంటే ఆ భూమి పూజ ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు చేశారు కాబట్టి, మళ్లీ మీరు చేయడం కూడా అంత భావ్యంగా వుండదు. అయినాసరే, రైతులతో చేయించారు. అది అభినందనీయం. అందులో జరిగిన దానికి ముఖ్యమంత్రి గారిని అనుమానించడం లేదని పదే పదే చెబుతున్నాను. కానీ, అంత బలమైనటువంటి కారణాలు ఇంకేమన్నా వుంటే దానికి మీరు బలి కావొద్దు, మీ మీద ప్రజలకు అనుమానాలు రావద్దు. అది ఢిల్లీనా, లేకపోతే మధ్యలో తిరిగే మనుషులా, ఎవరు మీ మీద బలవంతం చేశారు? ఏ రకంగా జరిగిందనేది ప్రజలు అనుమానిస్తున్నారనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాం.

అనుమానాలు లేకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, దాని మీద ఆధారపడ్డ ప్రాజెక్టులు మా జిల్లాకు అనుసంధానించారు. అసలు ఆ అవసరమే లేదు. ఆ విషయంలో కూడా అధికారులు మీకు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారు. ఇందిరాసాగర్ పోలవరం మీద పెట్టాల్సిన అవసరం లేదు. మేం దుమ్ముగూడెంలోనే కన్‌సీల్ చేశాం. కానీ, తెలంగాణా ప్రజల్ని మభ్యపెట్టడం కోసం, పోలవరం వల్ల తెలంగాణాకు లాభం జరుగుతుందని చూపించడం కోసం ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంని ప్రతిపాదించారు. ఆ ఇందిరాసాగర్ ప్రతిపాదించి ఇప్పటికే రూ.1600 కోట్లు ఖర్చుపెట్టి, ఈ రోజు గోదావరి నదిలో హెడ్‌వర్క్స్‌లో భాగంగా పంపులు ఎక్కడ పెట్టాలో అని ప్రభుత్వం ఆలోచిస్తుందంటే ఇంతటి తలతిక్క ప్రభుత్వం గానీ, చేత కాని ప్రభుత్వం గాని, పనికిరాని ప్రభుత్వం గాని ఇంకొకటి వుండదని, దాన్ని అర్థం చేసుకోమని నేను కోరుతున్నాను. ఇందిరాసాగర్‌ని మీరు పోలవరంలో పెట్టాల్సిన అవసరం లేదని మేము మొట్టమొదటి నుండి దెబ్బలాడుతున్నాం. కానీ, స్వప్రయోజనాల కోసం, స్వార్థం కోసం ఆనాడు దాన్ని ప్రారంభించారు. అయినాసరే మేం మంత్రి గారితో చెప్పాం. ఇప్పటికి అయిపోయిందేదో అయిపోయింది. ఇప్పుడైనా సరే దాన్ని ఉపయోగంలోకి వచ్చేటట్లు చేయండని చెప్పి వారం రోజుల క్రితం మంత్రి గారికి మీటింగ్‌లో చెబితే అధికారులు అందుకు అంగీకరించని పరిస్థితి వచ్చింది. అందుకే నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళుతున్నాను. మీరు ప్రతిపాదించిన తీరు లోపభూయిష్టంగా వుంది. సాంకేతికపరంగా నష్టం వచ్చే పరిస్థితి వుంది. కాబట్టి, ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారి స్థాయిలో దాన్ని పరిశీలించి, పరిష్కారం చేయమని ప్రార్థిస్తున్నామే తప్ప, ఇందులో వేరే అంశం లేదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.2.10

మీరు మొట్టమొదట పోలవరం టెండర్లను పిలిచారు. పోలవరం ఆయకట్టును ఒక్కసారి వెరిఫై చేసుకోండి. ఇరవై నాలుగు లక్షల ఎకరాలను చూపించారు. అందులో ఖమ్మం జిల్లా నాగార్జున సాగర్ క్రింద ఉన్న ఏడు లక్షల ఎకరాలను చూపించారు. మీ పర్మిషన్స్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని, సిడబ్లుసిని మోసం చేసి అర్థ రాత్రి పర్మిషన్లు తెచ్చుకోవడం కోసం ఆ విధంగా చూపించారు. అయినా మేము బాధ పడటం లేదు. ఎందుకంటే ఎన్ని అబద్ధాలు ఆడైనా ఒక పెళ్లి చేయమన్నారు. కానీ పెళ్లి కంటే.. పాతిపెట్టే పరిస్థితికి వచ్చింది. పెళ్లి జరగడం లేదు. పెళ్లి జరుగకపోగా కర్మ చేసే పరిస్థితికి వచ్చారు. అందుకని బాధతో ఈ విషయాన్ని చెబుతున్నాను. గోదావరి ప్రాజెక్ట్లన్నింటినీ మీరొకసారి సమీక్షించండి. వాస్తవంగా మనకు వచ్చే నీళ్లని ప్రక్క రాష్ట్రాల వాళ్లు దోచుకుంటున్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు మీరు సక్రమంగా వాదించలేదు.

గోదావరి మీద పద్నాలుగు ప్రాజెక్ట్లను అక్రమంగా నిర్మిస్తున్నారని తొమ్మిది సంవత్సరాల నుండి గోల చేస్తుంటే వాళ్లను నిరోధించలేకపోయాము. వంశధార మీద ఉన్న ఒరిస్సా అక్రమ ప్రాజెక్ట్లను ఒక్కసారి పరిశీలన చేయండి. అక్కడ కూడా ట్రిబ్యునల్ వచ్చింది. అక్కడ కూడా పట్టించుకోకపోవడం వలన వంశధారకు కూడా ప్రమాదం వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ రకంగా కృష్ణాలో వచ్చే గ్రావిటీ నీళ్లను కోల్పోతున్నాం. పోలవరం ద్వారా మనకు 80 టిఎంసీల నీళ్లు వస్తున్నాయని 35 టిఎంసీలను అప్పుడే ప్రక్క రాష్ట్రాల వాళ్లు పంచుకునే పరిస్థితికి వచ్చారు. ఈ రకంగా ఈ రాష్ట్రానికి జరుగుతున్న శాశ్వతమైన నష్టాలను ముఖ్యమంత్రి గారు పరిశీలన చేయాలి. అదే విధంగా ఈ ప్రాజెక్ట్లకు ఇప్పటికైనా సరే ప్రాధాన్యతను నిర్ణయించుకోండి. ఈ సంవత్సరంలో మీకు ఇంకా మూడు నెలల టైం ఉంది. జూన్, జులై వస్తే ఇరిగేషన్ సంచిని సంకలో పెట్టుకోవాల్సిందే. అయిదు సంవత్సరాల టైం అయిపోతుంది. వర్షాకాలం అయిపోయిన వెంటనే ఎన్నికలు వస్తాయి. ఏ ప్రాజెక్ట్ని పూర్తి చేసే అవకాశం రాదు. ఇప్పటికైనా మీరు తీసుకునే నిర్ణయం, కనీసం భవిష్యత్లో వచ్చే వారికైనా ఉపయోగపడే విధంగా చేయమని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం.

విద్యుత్ శక్తిని, వ్యవసాయాన్ని, జలయజ్ఞం పేరుతో ఇరిగేషన్ ప్రాజెక్ట్లను ఈ రాష్ట్రంలో సుడిగుండంలోకి నెట్టాయి. రాజకీయ పరంగా, ప్రక్క రాష్ట్రాలతోటి, కేంద్ర ప్రభుత్వంతోటి ఆ రెండు ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పిస్తామని ఎన్ని సంవత్సరాల నుండి చెబుతున్నారు? మనం చెప్పిన తర్వాత ఎన్ని రాష్ట్రాల్లో జాతీయ ప్రాజెక్ట్లు వచ్చాయి? ఉత్తరప్రదేశ్లో వచ్చాయి, రాజస్థాన్లో వచ్చాయి. మన రాష్ట్రంలో అతి ముఖ్యమైన ప్రాజెక్ట్ ప్రాణహిత చేవెళ్ల మరియు పోలవరం ప్రాజెక్ట్లు. ఈ రెండు ప్రాజెక్ట్లకు అతీగతీ లేదు. దానిని ఒక్కసారి పునఃపరిశీలించుకోకుండా మనం ఎన్ని మాటలు చెప్పుకున్నా ఒట్టి మాటలే అవుతాయి తప్ప, గట్టి మాటలు కావు. రాష్ట్రంలో ఈ మూడు రంగాలను పనికిరాకుండా, భవిష్యత్లో తేరుకోకుండా చేసిన చర్యలను ఇప్పటికైనా సరిదిద్దుకునే అవకాశం, సరిదిద్దే అవసరం, సరిదిద్దాల్సిన బాధ్యత, సరిదిద్దుకునే శక్తిని ముఖ్యమంత్రిగారికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

అదే విధంగా త్రాగునీటి విషయంలో, గ్రామాల్లో పన్నెండు గంటలపాటు విద్యుత్ కోతలను విధించడం వలన రక్షత మంచి నీటి పథకాలకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. గతంలో మాదిరిగా బావుల్లో నీళ్లు లేవు. వాగుల్లో నీళ్లు లేవు. పంపుల ద్వారా నీళ్లు తోడుకోవడానికి గ్రౌండ్ వాటర్ కూడా లేదు. భూగర్భ జలాలు ఎక్కడికో వెళ్లిపోయాయి. మనం చెరువుల మీద, చెక్ డ్యామ్ల మీద, నీటి నిల్వల మీద దృష్టి పెట్టలేదు. అందువల్ల ఈ

రోజు మంచి నీటి సమస్య ఉత్పన్నమైయ్యింది. అన్ని గ్రామాల్లో మంచి నీటి సమస్య ఉంది. వెంటనే దానిని పరిష్కరించే స్థితిలో ఈ గవర్నర్ గారి ప్రసంగంలో లేదనే బాధతో విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇక మానవ వనరులకు సంబంధించి విద్యా వైద్య రంగాలని చెబుతున్నారు. మీ కేటాయింపులు బహు ఘనం – కానీ వాటి అమలు చాలా అవమానకరం. విద్యా పరంగా ఈ రోజు ఏటా రెండు మూడు లక్షల మంది ఇంజనీర్లు ఉత్తీర్ణులై వస్తుంటే, వాళ్లు ఏ ఉద్యోగానికి ధరఖాస్తు చేయాలో.. విఆర్‌ఓ ఖాళీల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ వచ్చినా లక్షల మంది ఇంజనీర్లు ధరఖాస్తు చేస్తున్నారు. ఆఫీస్ సబార్డినేట్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వేసినా, లక్షల మంది ఇంజనీర్లు ధరఖాస్తు చేస్తున్నారు. ఆ యొక్క ఇంజనీరింగ్ విద్య చాలా లోపభూయిష్టంగా ఉంటుంది. మేము ఆరోజు పరిమితమైన ఇంజనీరింగ్ కళాశాలల ద్వారా ఈ రాష్ట్రంలో ఆ విద్యను ప్రోత్సహిస్తే, అపరిమితమైన కళాశాలలు వచ్చి ఆ విద్యకు విలువ లేకుండా, ఆ విద్యకు పట్టులేకుండా, ఆంధ్రప్రదేశ్ నుండి ఇంజనీరు అంటే.. ఈరోజున ఎవరూ ఆమోదించే పరిస్థితి లేకుండా, ఆ విద్య కొనసాగుతోంది. దానికి కారణం ఫీజు రియంబర్స్‌మెంటా.. మరొకటా అని మేము చెప్పదల్చుకోలేదు. కానీ, ఎన్ని ఇంజనీరింగ్ కళాశాలలు ఫీజు రియంబర్స్‌మెంటు మీద బ్రతుకుతున్నాయో ఒక్కసారి మీరు పునఃపరిశీలన చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వైద్య, ఆరోగ్యం, ఆరోగ్య శ్రీ. మేము కాదనడం లేదు. కానీ మీరు లక్షల మందికి వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పి – కోట్ల మంది ప్రజానీకాన్ని బజారున పడేశారు. ఒక్క పీహెచ్‌సీలో కూడా డాక్టర్లు లేరు, మందులు లేవు. ఆనాడు మేము ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేశాం. ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగులన్నీ ఈ రోజున నిరుపయోగంగా పడి ఉన్నాయి. వైద్య పరంగా ఇన్ని వేల కోట్లను రాష్ట్రంలో కేటాయించినా ఎన్ని వేల మంది విషజ్వరాల బారినపడ్డారు? డయేరియా, డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయి. ఇన్ని కొత్త పేర్లను మేమెప్పుడూ వినలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించాయి. అపరిశుభ్రత వలన ఇన్ని రకాల జబ్బులు వచ్చి వేలాది మంది ప్రజలు ఆసుపత్రికి వచ్చే అవకాశం లేకుండా చనిపోతున్నారు. మీరు ఆరోగ్యశ్రీ గురించి, ఆపరేషన్ల గురించి లెక్కలు చెప్పుకొని కోట్లాది మంది పేద ప్రజానీకానికి, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల కోసం ఉద్దేశించిన మీ వైద్య సేవలు ప్రయోజనం లేకుండా ఉన్నాయి. కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్య శాఖను పటిష్టం చేయాలి. లేకపోతే మీరు కేటాయిస్తున్న వందల వేల కోట్ల రూపాయల నిధులు నిరర్ధకం అవుతాయి. ప్రజలకు ఉపయోగపడవని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

ఇక శాంతిభద్రతల గురించి చూస్తే, వాటి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఆ రోజున కేంద్రం అప్రమత్తంగా ఉండండి ఫలానా సంఘటన జరుగుతుందని మూడు రోజులుగా చెప్పినా.. ఫలానా చోట జరుగుతుందని ఎవరూ చెప్పలేరు, భగవంతుడు కూడా చెప్పలేడు. కానీ మేము అప్రమత్తంగా ఉన్నాం, మీరంతా అప్రమత్తంగా ఉండండి అని ప్రభుత్వ పరంగా హోమ్ మినిస్టర్ గానీ, డిజిపి గానీ ఎవరో ఒకరు చెప్పాల్సిన పరిస్థితి ఉంది. అది మర్చిపోయి, నడి బజార్లో పసి పిల్లలు, అమాయకులు బలైపోయే పరిస్థితి ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఏర్పడింది. దానికి పోలీస్ శాఖ వారి స్పందన కూడా.. అది మామూలు విషయం, దానిని మేము పెద్దగా పట్టించుకోలేదనే విధంగా నిర్లక్ష్యంగా చెప్పిన సమాధానం రాష్ట్ర ప్రజలను బాధించిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

వెంటనే 15 నిమిషాల్లో ముఖ్యమంత్రి గారు అక్కడికి వెళ్లారు, సంతోషం కానీ చనిపోయిన తర్వాత అక్కడ ఏమి ఉంటుంది. చనిపోయిన వారి కోసం తక్షణ చర్యలను చేపట్టారు. వారికి సహాయం చేశారు. ఎక్స్‌గ్రేషియా కూడా ఎక్కువగానే ఇచ్చారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందించే స్థితిలో ఈ ప్రభుత్వం

లేదు. ప్రైవేటు ఆసుపత్రులకు పంపించారు. ఎంత ఖర్చయినా భరించారు. దానికి సంతోషం. కానీ ఈ సంఘటన జరిగినప్పుడు పోలీసు శాఖ నిర్వహించిన తీరుకు, ప్రభుత్వం ముందుగా స్పందించాల్సిన స్పందన కరువైంది. దానిని ముఖ్యమంత్రి గారు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. భవిష్యత్‌లో మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడటం, బాధిత కుటుంబాలను శాశ్వతంగా కాపాడుకునే విధానం, ఆ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రతి కుటుంబానికి ఉద్యోగాన్ని కూడా ఇస్తామని చెప్పారు. దానిని కూడా ఆలోచన చేయమని అడుగుతున్నాం.

అదే విధంగా ముఖ్యమంత్రి గారు అత్యంత ఆసక్తితో ప్రవేశపెట్టిన కార్యక్రమం రాజీవ్ యువకిరణాలు. అత్యంత కోరికతో ప్రవేశపెట్టిన కార్యక్రమం అది. కానీ ఆయన గారు ఇచ్చిన పదిహేను లక్షల ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు లేక ఇవ్వొచ్చేమో. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఇరవై అయిదు లక్షల మంది ఉద్యోగులు కరెంట్ పేరు మీద, పరిశ్రమలు మూత పడే పేరు మీద నిరాశ్రయులై పోతున్నారు. ముందు ఉద్యోగాలను చేసుకొంటున్న వారిని కాపాడండి. గతంలో వారు జీవించే జీవనాన్ని కొనసాగించండి. అంతే తప్ప కొత్త పేర్లను పెట్టి అందరినీ బజారుపాలు చేసే పరిస్థితి వద్దు. మీరు చెప్పిన లెక్కలను కూడా ట్రైనింగ్ ఇవ్వడానికి ఉపయోగించారు. ఆ ట్రైనింగ్ వల్ల ఏ ఫ్యాక్టరీలోకి వెళ్లాలి? ఎవరు ఏ ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లినా మీకు తెలుసు ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ, విద్యుత్ శక్తి మీద ఆధారపడే పరిశ్రమలు ఈరోజున అల్లకల్లోలంగా ఉన్నాయి. రేపటి నుంచి పారిశ్రామిక వేత్తలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. రైతుల్ని ఏ విధంగా ముంచేశారో పారిశ్రామిక వేత్తల్ని కూడా అదే విధంగా ముంచడానికి ఈ ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన రాబోయే రోజుల్లో వందలాది మంది పారిశ్రామిక వేత్తల ఆధీనంలో పని చేస్తున్న వారు కూడా వీధులపాలవడంతో పాటు ఆ పరిశ్రమలు తేరుకోకుండా చేసిన ప్రభుత్వ నిర్వాహకానికి వారు కూడా బలయ్యే పరిస్థితి ఉంది.

మ.2.20

పెంచిన వ్యాట్‌ను తగ్గించాలని వస్త్ర వ్యాపారులు బట్టలు విప్పుకొని రోడ్ల మీద తిరుగుతున్న సంగతి మనందరం చూస్తూనే ఉన్నాం. పెంచిన వ్యాట్ కూడా ప్రజలు భరించేదే కాబట్టి మీరు వేరే వాటి పైన పెంచుకోండి. ఏ రకంగానైనా సరే దాంట్లో అనేక సమస్యలున్నాయని వస్త్ర వ్యాపారులు చెబుతున్నారు. చిన్న, సన్నకారు వ్యాపారులకు వచ్చే ఇబ్బందులను వాళ్లు ఏకరువు పెడుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా వితంతు పెన్షన్లు అడిగేవారు ఎక్కువయ్యారు. యుక్తవయసులోని యువకులు అతిగా మద్యానికి బానిసై అనారోగ్యానికి గురై చనిపోతున్నారు. దానికి మూల కారణం ఏమిటో ఈ ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరమున్నది. వివిధ గ్రామాలలో వేలాది మంది చనిపోతుంటే దానికి ఈ ప్రభుత్వం కూడా ఆవేదన వ్యక్తం చేసింది. కానీ ఈ ప్రభుత్వానికి ఇంకా రూ.30,000 కోట్లు రావాలంటే ఇంకా ఎంత మంది చనిపోవాలి? వితంతువులకు వితంతు పెన్షన్ కింద ఈ ప్రభుత్వం నెలకు రూ.500/- ఇవ్వొచ్చు కానీ భర్తను మాత్రం ఇవ్వలేదు కాబట్టి ఆ పాలసీని కూడా మరొక్కసారి పునఃపరిశీలన చేసుకోవాల్సిన అవసరమున్నది. ఆరోజు మా ప్రభుత్వం రూ.3,000 కోట్ల ఆదాయం ఎక్సైజ్ ద్వారా వస్తుందని అంటే ఊరూరా బెల్టుషాపులు పెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని వ్యాఖ్యానించిన మీరు రూ.35,000 కోట్ల ఆదాయానికి ఎన్ని బెల్టు షాపులు నడుస్తున్నాయో, ఎంత మంది ప్రాణాలు పోతున్నాయో, ఎంత మంది మంగళ సూత్రాలు తెగిపోతున్నాయో ఆలోచించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికున్నదని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ రకమైన పరిస్థితులనైనా ఈ ప్రభుత్వం కంట్రోల్ చేసే స్థితిలో ఉన్నది కాబట్టి దానిని మీరు ఏ రకంగా నిరోధించగల్గుతారు, నిర్వర్తించగల్గుతారు. సమర్థవంతమైన వ్యక్తులుగా మీరు విధులు నిర్వర్తించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందులో కిరణ్ కుమార్ రెడ్డి గారికి మూడు రకాల కేబినేట్ మంత్రులున్నారు. ఒకరు జైల్లో ఉంటారు. ఒకరు జైలు గోడలకు దగ్గర్లో ఉంటారు. ఇంకొకరు జైలుకు పోవడానికి సిద్ధంగా ఉంటారు. ముఖ్యమంత్రి గారికి చెయ్యాలని కోరిక ఉన్నా, ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆలోచనా ఉన్నా ఆయన చేతిలో కొన్ని అధికారాలు లేవు. ఆ అధికారాలు అప్రస్తుతం. ఆయన వాటిని సరిదిద్దుకోలేకపోవడం మూలంగా ఆ అపప్రథ, ఆ అవలక్షణాలు, ఆ అవినీతి లక్షణాలు ఈ ప్రభుత్వాన్ని వెంటాడి అందులో నుంచి తప్పుకోవాలని ఎంత ప్రయత్నం చేసినా వాటికి మీరు పరిష్కారం చూపించకుండా జైల్లో ఉన్నటువంటి కారణాలు, జైలుకు పోవడానికి సిద్ధంగా ఉన్న మంత్రుల కారణాలు, రేపు జైలుకు పోవడానికి సిద్ధంగా ఉన్న మంత్రుల కారణాలు మీరు పరిష్కారం చేయకుండా, మీరు ప్రజలకు సమాధానం చెప్పకుండా మా ప్రభుత్వం నీతివంతమైనది, నేను నిప్పుని అంటే ఈ రాష్ట్రం భగ్గున కాలిపోతుందనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అటువంటి వారిని తీసివేసే అధికారం మీకు లేకపోవచ్చు, అమ్మ గారి ఆజ్ఞ కావలసి ఉండొచ్చు. ఆ ఆజ్ఞను కూడా త్వరగా తెప్పించుకొని మీరు స్పష్టమైన విధానాలతో ముందుకు వెళ్లకపోతే ఆ మట్టి, బురద మీ ద్వారా గవర్నర్ గారికి, గవర్నర్ గారి ప్రసంగానికి అంటించినటువంటి బురదను కడిగేటటువంటి స్థోమత, శక్తి, మనసు మాకు రావడం లేదు కాబట్టి దీనికి ధన్యవాదాలు చెప్పడానికి నా మనసు అంగీకరించడం లేదు కనుక వీటన్నింటికి పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

HON'BLE DY.SPEAKER: The House is adjourned to meet again at 9 a.m., on Friday, the 22-03-2013.

(The House then adjourned at 2.24 pm to meet again at 9 a.m., on Friday, the 22nd March, 2013)